REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

24-1-64 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 4

పవిత్రకేశం దొంగలు

పవిత్రకేశం దొంగతనాన్నిగూర్చిన పూర్తి వివరాలు అధికారవర్గాలింతవరకు వెల్లడిచేయకపోయినా, ఒకవారంరోజుల్లోగానే ప్రకటింపబడవచ్చు. శ్రీనగర్ వార్త ననుసరించి—హజరత్ బల్ మసీదులో భక్తులకు పవిత్ర కేశాన్ని చూపే శ్రీ రహింషా బాంటే అనే పూజారి అరెస్టు చేయబడ్డట్లు తెలుస్తున్నది. ఆయన ఇంతకుపూర్వం పాకిస్థాన్ గూఢచారిగనులు చేసినందుకుగాను ఒకటి రెండుసార్లు జైలుశిక్షను కూడా పొందివున్నారు. ఇంకను రహింబాంటేకు సన్నిహితంగావుండే ఒకరిద్దరు సేవకులుకూడా ఈ దొంగతనంలో ప్రముఖపాత్ర వహించినట్లు తెలుస్తున్నది. విచారణ ప్రారంభమైతేగాని పాకిస్థాన్‌కుట్ర బయటబడదు.

హైదరాబాదు లేఖ

* కామరాజుకు సంజీవరెడ్డిగారు జరిపించిన రాజమర్యాదలు
* పి. సి. సి. సి. కి ఏకగ్రీవ ఎన్నికలు
* సంజీవరెడ్డిగారి ఢిల్లీ మంత్రిత్వం
* రాష్ట్రమంత్రివర్గ ఖాళీలు భర్తీచేస్తారా?

శ్రీ కామరాజ్ కాంగ్రెసుఅధ్యక్షుడుగా ఎన్నికజరగడంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ప్రత్యర్థివర్గమంటూ లేకుండా పోయిందనడంలో అతిశయోక్తిలేదు.

నీలం సంజీవరెడ్డిగారికి కామరాజ్ గారితోగల పరిచయం, సఖ్యత అందరికీ తెలిసిందే. అది ఈనాటిదికాదుకూడా. ఒక దశాబ్దానికిముందినకాలంనుంచి సంజీవరెడ్డి గారు ఈ మద్రాసునాయకునితో సన్నిహితంగా వుండడమేగాకుండా, అదేపాదపద్దపా తనకు స్వరాష్ట్రంలో రాజకీయమైనవి లేక వ్యక్తిగతమైన చిక్కులు ఏర్పడినప్పుడు, ఆయన సలహా సంప్రదింపులు తీసుకుంటూ వచ్చారు. నిజానికి మద్రాసులో కామరాజ్ వలె, ఆంధ్రలో తను ఏకైక కాంగ్రెసు నాయకుడుగా రూపొందవలెనన్న అభిలాష, ఆకాంక్ష సంజీవరెడ్డిగారిలో ప్రగాఢంగావుంది.

కామరాజ్‌గారు భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభాధ్యక్షతవహించేటందుకు ప్రత్యేక రైలులో ప్రయాణంచేస్తూన్నప్పుడు, దారి వెంట ఘనమైన సన్మానాలు, సభలు, విందులు యేర్పాటుచేయించారు సంజీవరెడ్డి గారు. ఇందుకై కొందరు మంత్రులనే బాధ్యులుగాచేశారాయన. బ్రహ్మానందరెడ్డి గారిమాటల్లోచెప్పాలంటే, ఈ సన్మానాలను, రాజమర్యాదలను వారు చాలాకాలం వరకు విస్మరించరు.

వీటన్నింటి ఫలితంగా, సంజీవయ్యగారి కాంగ్రెసు అధ్యక్షపదవీ కాలం పరిసమాప్తి చెందేవరకు రెండేళ్ళక్రితం జరగవలసిన ఆంధ్రకాంగ్రెసు ఎన్నికలు వాయిదా వచ్చాయి. సంజీవయ్యగారు నియమించిన ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసరు వైతొలగి, సంజీవరెడ్డిగారికి అనుకూలుడైన ఎం. వి. కృష్ణప్ప ఆ స్థానంలో వచ్చారు.

కృష్ణప్పగారు రావడం తడవుగానే ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఒక గంటలో ముఖ్యమంత్రి నివాసమైన "గ్రీన్‌ల్యాండ్" లో సమావేశమై ఎన్నికల కార్యక్రమాన్ని ఆమోదించింది. జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పట్టిక తయారైపోయింది. ఇక ఎన్నికలు కూడా "ఏకగ్రీవంగా" జరిగేటందుకు ప్రయత్నం జరుగుతున్నది. జిల్లా నాయకులందరినీ పిలచి, ఏకగ్రీవమైన పట్టికలు ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వంకోసం తయారు చేస్తారు. మానసికంగా నైతికంగా చచ్చివున్న ప్రత్యర్థివర్గం ఈ తంతుకంతా సమ్మతించక తప్పదు. ఎక్కడో కొన్ని నియోజకవర్గాలలో తప్ప 310 పి. సి. సి. స్థానాలకు ఏకగ్రీవమైన ఎన్నికలు, కాసన సభ బడ్జెటు సమావేశమారంభం కాక ముందే జరిగిపోతాయి.

ఇది ఇలావుంటగా, వచ్చే రెండు సంవత్సరాలవరకు తాను రాష్ట్ర రాజకీయాల నుంచి వైతొలగనని సంజీవరెడ్డిగారు ప్రకటించారు. పైగా పట్టాభిరామరాజుగారు స్వర్గీయులవడంతో మంత్రివర్గంలో ఏర్పడినఖాళీని భర్తీచేసే ఉద్దేశ్యంకూడా తమకున్నట్లు వారు ప్రకటించారు.

సంజీవరెడ్డిగారు ఇంతగట్టిగా చెప్పినా, స్థానిక అభిజ్ఞవర్గాలలోనైతేనేమి, ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తున్న వార్తలనుబట్టి చూసి, సంజీవరెడ్డిగారు త్వరలో కేంద్రమంత్రి వర్గంలో చేరకతప్పదని తెలుస్తున్నది. ఈ విషయంలో ఆయనకుకామరాజ్‌గారిపూర్తి మద్దతువుంటుంది. సంజీవరెడ్డిగారు మళ్లీఒక సారి భారతరాజధానికి నిష్క్రమించదమే తటస్థిస్తే, బ్రహ్మానందరెడ్డిగారు ఆయనకు ఆంధ్రప్రదేశ్‌లో వారసులుకావచ్చు. కాని ఇది అంత తేలికగా కనపడడంలేదు. పి. సి సుబ్బారెడ్డిగారికికూడా కొన్ని అవకాశాలు కనపడుతున్నాయి. ఇది గమనించే, బ్రహ్మానందరెడ్డిగారు, రామచంద్రారెడ్డి ప్రభృతులతో సన్నిహితసంబంధం పెంపొందించుకుంటున్నారని తెలుస్తోంది. పి. వి. నరసింహారావుగారినుంచి సమాచారశాఖను తొలగించి, ఆయన్ని అలా బహిరంగంగా అవమానించడంవల్ల రామచంద్రారెడ్డివర్గానికి వీరిపట్ల అసంతృప్తి ప్రబలివమాటకూడా నిజం.

సంజీవరెడ్డిగారు మంత్రివర్గంలో స్థానాన్ని భర్తీచేస్తారని యిక్కడ చాలా మంది విశ్వసించడంలేదు. సంజీవయ్య వర్గంలో మరింత నిరుత్సాహం, అనైక్యత కలిగించడమే ఈ ప్రకటనోద్దేశ్యమని ఒక అభిప్రాయంవుంది. కాని ఆయన ఎవరినో నియమించవచ్చునని, నియమించేటట్లయితే, తూర్పుగోదావరిజిల్లాకుచెందిన వడ్డె ముత్యాలరావుకో, శ్రీకాకుళానికి చెందిన లుకలాపు లక్ష్మణదాసుకో అవకాశం లభించవచ్చునని అధికారపక్షానికిచెందిన వారినుండి అందుతున్న భోగట్టా.

—



కేంద్రమంత్రిగా శ్రీ సంజీవయ్య

స్వాతంత్ర్యానంతరం క్యాబినెట్ హోదాలో కేంద్ర మంత్రిత్వాన్ని పొందిన తెలుగువారిలో మూడవవారు శ్రీ సంజీవయ్య. ప్రస్తుత కేంద్రమంత్రివర్గంలో అందరికంటే చిన్నవాడు శ్రీ సంజీవయ్య. (రేపు ఫిబ్రవరికి శ్రీ సంజీవయ్య వయస్సు 43) పదిహేనేళ్ళ స్వల్పరాజకీయజీవితంలో

—తరువాత 7-వ పేజీలో

హైదరాబాదు వినియోగదార్ల సంఘాలు

సహకారమంత్రి శ్రద్ధవహించకుంటే విఫలత తప్పదు

కేవలం వినియోగదార్ల సహకార సంఘాలద్వారా మాత్రమే, దినదినం హెచ్చుతున్న ధరలబారినుండి ప్రజలను, ముఖ్యంగా నెలజీతాలపై ఆధారపడేజనాన్ని పరిరక్షించడం సాధ్యమని సహకార, ఆర్థికశాఖల మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారికి గట్టివిశ్వాసం.

నాన్‌గజిటెడ్ ఉద్యోగులు వేతనాల హెచ్చింపును కోరుతున్న గత ఐదారు సంవత్సరాలనుంచి మంత్రిగారు ఈ అభి

మా విలేఖరి

ప్రాయాన్నే వెలిబుచ్చుతున్నారు. చివరికి కనీసవేతనాలుకల ప్రభుత్వోద్యోగుల కోసం అన్నిజిల్లాల్లో సహకార విక్రయ సంఘాలు ఏర్పాటుచేశారు. కేంద్ర ప్రభుత్వంకూడా, ప్రధాన నగరాలలో ధరలను అదుపులో పెట్టేటందుకు వినియోగదార్ల అందరికోసం సహకార విక్రయసంఘాలు యేర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనచేస్తూ, అందుకు కొంత ద్రవ్య సహాయంకూడా చేశాయి. దీనిఫలితంగా, గ్రేటర్ హైదరాబాదు వినియోగదార్ల సహకార సంఘంపేర ఒక సంస్థను స్థాపించింది. ఈ సంస్థ ప్రోత్సాహకరమైన ఫలితాలను చూపినట్లయితే, విజయవాడ, వరంగలులాంటి మరి ఆరు ముఖ్య నగరాలలో ఇలాంటి సంఘాలు యేర్పాటు చేసే సంకల్పంకూడా ప్రభుత్వానికివున్నది.

కాని గత రెండేళ్లలో ఈ సంస్థలు పని చేస్తున్న విధానం చూస్తుంటే, ఆ సంస్థల సభ్యులకుకాని, ప్రజలకుకాని ప్రయోజనం అనుకున్నంతగా కలుగుతున్నదని భావించలేము.

ప్రభుత్వోద్యోగుల సహకార సంఘాలనే తీసుకుందాము. మొదటి విషయం వీటి నిర్వహణ. ఇందుకై ప్రభుత్వం సహకార శాఖ ఉద్యోగులను, మేనేజర్లుగా, అకౌంటెంట్లుగా, గుమాస్తాలుగా నియమించింది.

—తరువాత 7-వ పేజీలో

దున్నపోతులు అమ్మకం

మడకలకు - బండ్లకు పనికివచ్చే రకవారి దున్నలను విడిగాను - మొత్తముగాను సరసమైన ధరలకు విక్రయించబడును. కావలసినవారు యీ క్రింది అడ్రసుకు రాకోరుతాను.

నెల్లూరు వెంకటరెడ్డి.

మద్దూరుపల్లె.

రాపూరు తాలూకా — నెల్లూరుజిల్లా.

రెండవకారు

పెట్టుచున్నారా?

అయితే, భూమిసత్తువకు, అధికపంటకు మా ఎరువులను తప్పక వాడండి.

భూసారమును నిల్వవుంచి - ఉత్పత్తిని పెంచే

ఎముకల పొడి–ఎముకల జివ

నాగలి మార్కు ప్యాడీ మిక్చర్లు

ప్యారీ కంపెనీవారి శ్రేష్ఠమైన

సూపర్ ఫాస్ఫేటు – అమ్మోనియం ఫాస్ఫేటు, ఫామోఫాస్ - బోన్‌సూపర్ ఫాస్ఫేటు.

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సువారి

ఎండ్రిన్ - గమాక్సిన్ వగైరా మందులు.

స్ప్రేయర్లు - డస్టర్లు మా వద్ద దొరకును.

ఆంధ్ర బోన్‌మిల్లు కంపెనీ,

ఆఫీసు : నెల్లూరు ఫ్యాక్టరీ : కొడవలూరు

67 : ఫోన్ : 3

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

In the Court of the Subordinate Judge of Chittoor

E.P. 42 of 62. O.S. 1 of 49.

Poojari Krishnavenamma —Decree-Holder

Poojari Munuswami & others —Judgement-Debtors.

NOTICE TO 4th J. D.

To
Poojari Mangamma,
W/o. Manickyam,
Netham Khandriga,
Near Nagari.

Please take notice that the above E. P. 42/62 is posted to 8-2-64 for your notice. If you fail to appear on that date at 11 a.m. in the court in person or by an advocate will be decided exparte

—P. S. RAMACHANDRAN
Advocate for D. H.

కందుకూరు డి. ము. కోర్టులో

Ongole Sub Court S.C. 77/60
E. P. No. 41/63

మండువ గోవిందమ్మ —వాది.
జనాబ్ సయ్యద్ అమీర్‌జాన్ వగైరా — ప్రతివాదులు.

యీ క్రింద వివరింపబడిన స్థిరాస్తిని పై కోర్టువారి ఎదుట 16-3-64 తేదిన యాలము వేయబడును.

కందుకూరు తాలూకా, కందుకూరు స. డి.లో చేరిన కరేడు గ్రామములో 1-వ ప్రతివాది తాలూకు మంతమామిడి తోపు పట్టా నెం. 709 రు, సర్వే నెం. 139 రు, య. 9-40 సెంట్లలో సముష్టిన య 2-35 సెంట్లు. సర్కారుపాట రు. 1200/- లు.

—బి. వెంకటేశ్వర్లు, వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి. ము. కోర్టులో

Sos. 527 of 1963.

పొలవ కోదండరామరెడ్డి —వాది.
మస్తాం యూసాపు —ప్రతివాది.

యీ నెంబరున వాది దావాచేసి నోటిసులు పంపగా మీరు తీసుకోనందున నోటీసు పేపరులో వేయమని 18-2-64 తేదికి వాయిదా వేసినారు. అదినం పగలు 11 గం.కు మీరు హాజరై అన్సరు చెప్పుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

—కె. రాజగోపాల్ రెడ్డి, వాది వకీలు.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

I.A 1089 of 63. S.C. 232 of 63.

శ్రీ వెంకటసత్యనారాయణ చిట్ ఫండు కంపెని మేనేజింగు పార్టనరు - తన్నీరు సత్యనారాయణ —పిటిషనరు-(వాది.)
(3) మాపూరి మారమ్మ వగైరాలు —రెస్పాండెంట్లు.

ఈ నెంబరులో చనిపోయిన 1-వ ప్రతివాది మాపూరి మల్లికార్జునరావుకు కార్యతలున మిమ్ములను వారసులుగానున్నా, దావాలో 3-వ ప్రతివాదిగానున్నా చేర్పించమని దాఖలుచేసిన పిటిషనులో మీకు ఆక్షేపణలు వున్నయెడల యీ కోర్టులో 11-2-1964 తేది పగలు 11 గంటలకు స్వయముగాని, వకీలుద్వారాగాని హాజరై తెలియపరచుకోవలెను.

—పి. యస్. ఆర్. శాస్త్రి, గిరమూర్తి, అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ శోభకృత్ మాఘ శుద్ధ దశమి
శుక్రవారం 24-1-1964

సత్యాగ్రహమా!

ఇటు రైతులు, అటు వ్యవసాయకూలీలు- ఇరువురిమీదా ఒక్కసారి ప్రేమాభిమానాలు, సానుభూతి పుట్టుకొచ్చాయి కమ్యూనిస్టులకు! అధికశిస్తులు, బంజరు భూముల పంపకానికి సంబంధించి ప్రభుత్వంనుండి సముచితమైన సమాధానం రాకుంటే సత్యాగ్రహం ప్రారంభించుటకు 'అఖిలపక్ష కార్యాచరణసంఘం' ఫిబ్రవరి 3 తేది ముహూర్తంగూడా నిర్ణయించుకున్నది.

పేరుకు అఖిలపక్ష సంఘమేగాని, ఒక్క శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని మినహాయిస్తే, ఇది పూర్తిగా కమ్యూనిస్టు సంఘమే. శ్రీ తెన్నేటి అందులో ఎందుకు చేరారుఅంటే, ప్రతిపక్ష నాయకులు కాబట్టి; కమ్యూనిస్టులంటే విరోధంలేదు కాబట్టి; శాసనసభలో ఈ విషయంలో వారితో ఏకీభవించారు కాబట్టి; బయట గూడా చేతులు గలుపుతున్నారు. అయితే శిస్తు హెచ్చింపుకు ప్రబల విరోధియైన స్వతంత్రపార్టీమాత్రం ఈ కమ్యూనిస్టు సంఘంలో చేరకుండడం గమనార్హమైన విశేషం. బహుశా, కమ్యూనిస్టులరాజకీయమైన కృత్రిమరైతుప్రేమతో తాముభాగం పంచుకో లేకపోవడమే దీనికి కారణం కావచ్చు. ఏమైతేనేమి గౌరవపాత్రుడైన శ్రీ తెన్నేటిని ముందు పెట్టుకొని కమ్యూనిస్టులు రాష్ట్రమంతా సంచరించారు; సత్యాగ్రహసన్నాహాలు చేశారు; ప్రభుత్వంతో ఢీకొనుటకు సంసిద్ధులవుతున్నారు.

శిస్తు హెచ్చింపు రైతుకు భారం కాదని చెప్పే అవివేకివుండడు. ఈ విషయంలో రైతులలో అసంతృప్తి, ఆందోళన ఎంతగా ఉండేదిగూడా గమనించగివారుండరు. కాని ఒకవైపు అభివృద్ధి కార్యాలను అధికంగా కోరుతూ, మరొకవంక అధికపన్నులను అడుగడుగున వ్యతిరేకించడం ఎంత సమంజసంగా వుంటుందో ఆలోచించండి. కమ్యూనిస్టులు అభివృద్ధికార్యాలు అమలుజరపమని ప్రభుత్వంమీద ఒత్తిడి తెస్తారు; ప్రక్కనే పన్నులు విధించవద్దని వుద్యమాలు లేవదీస్తారు! రెంటికి సమన్వయం ఎట్లా సాధ్యమో వూహించండి. ప్రజాక్షేమము, దేశ శ్రేయస్సు తమ ధ్యేయాలని, కార్యక్రమానికి మూలమైతే, ఇలాంటి పరస్పర విరుద్ధవైఖరులకు అవకాశముండదు. కాని కమ్యూనిస్టులు ఏ ఆందోళనను, ఏ వుద్యమాన్ని తలపెట్టినా వాటి నిజోద్దేశ్యం రాజకీయ స్వార్థంగా వుంటుందిగాని, నిర్మాణాత్మకంగా వుండదు. ఇప్పటి ఈ సత్యాగ్రహ తలంపుగూడా, కమ్యూనిస్టుల రాజకీయ కార్యక్రమాలలో ఒకటి అంటే సత్యదూరం కాబోదు.

రైతులందరిమీద వీరికెంతమాత్రం ప్రేమాభిమానాలుండేది వీటివల్ల తెలిసికోవచ్చు. రైతుల ధాన్యానికి లాభదాయకమైన ధర ముట్టనీయకుండా వీరు 'ఆకలియాత్రలు' సాగిస్తారు. వ్యవసాయ ఖర్చులు రైతు భరింపలేనంతగా పెరుగుటకు, రైతుకు నష్టపరచుటకు, రైతు-కూలిమధ్య సామరస్యాన్ని చెడగొట్టుటకు వీరు వ్యవసాయకూలీ సమ్మెలను చేయిస్తారు. ఇవన్నీ కప్పిపుచ్చుకొనుటకు ఇలాంటి సత్యాగ్రహాలను తలపెడతారు! ఈ యదార్థ విషయాలను ప్రజలు, ముఖ్యముగా రైతులు, గుర్తించడం అవసరం.

ప్రణాళికాగతమైన అభివృద్ధిని కోరేటప్పుడు, అధికభారాన్నిగూడా భరించుటకు సిద్ధంకాకతప్పదు. ప్రభుత్వం పెంచిన శిస్తులు రైతుకు భారమే. కాని వాటిని వ్యతిరేకించేబదులు; దానికి పదిరెట్లు లాభమొచ్చేవిధంగా ప్రభుత్వంచేత రైతాంగం పనులు చేయించుకోవడం అభిలషణీయం. దానికి కృషి, ఆందోళన అవసరం. రైతాంగంలో ఐకమత్యం. శిస్తులు, పన్నులకు వ్యతిరేకంగా వుద్యమాలు లేవదీసే రాజకీయ సంఘాలకంటే; సిటిపన్తి మొదలు ధాన్యం మార్కెట్ వరకు రైతుకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వంనుండి సాధించి సమకూర్చుటకు కృషిచేసే రైతుసంఘాలు రైతుకు మేలుచేకూర్చుతాయి. అవే రైతుకు, దేశానికి హితకారులుగూడా.

దేశం అన్ని విధాల క్లిష్టస్థితిలో వున్నది. సరిహద్దు ప్రమాదాలు, మతకల్లోలాలకు తోడు, ప్రధాని అనారోగ్యం ఆందోళన కలిగిస్తున్నది. ఈ విషమసమయంలోనా సత్యాగ్రహాలు, సహాయ నిరాకరణాలు! పైనా దుర్మార్గమతితో దేశభక్తి రహితులుగా ప్రజల అపవాదానికి గురియైన కమ్యూనిస్టులు, రైతు శ్రేయోభిలాషులుగా ప్రజల అభిమానాన్ని చూరగొనుటకు ఈ సత్యాగ్రహ మార్గాన్ని అనుసరిస్తున్నారు. రైతాంగం ఈ సత్యాన్ని గ్రహించగలదని ఆశిస్తాము. కమ్యూనిస్టులు ఈ సత్యాగ్రహ తలంపును విరమించుకుంటే ప్రజలకు, దేశానికి ఎంతో మేలుచేసిన వారవుతారు.

ఈ వారం విశేషాలు

శ్రీ నెహ్రూగారు బాగా ఆరోగ్యంకోలుకుంటున్నారు. ప్రఖ్యాత ప్రిటిష్‌డాక్టరు జె. సి. ఎస్. కామెరాన్ ఎడింబరో నెహ్రూగారిని పరీక్షించి, ఆయన ఆరోగ్యాభివృద్ధివల్ల సంతృప్తిని వెల్లడించారు.

మామూలుగా మళ్ళీ పరిపాలనా కార్యకలాపాలలో పాల్గొనాలని నెహ్రూగారు ఆదుర్దాపడుతున్నారట. పైళ్ళను చూసి తిరిగి పంపకపోయినప్పటికీ, కొన్ని అధికారపత్రాలను ఆయన చూస్తూనేవున్నారు. రేపు జరిగే రిపబ్లిక్ వుత్సవాలలో తప్పక పాల్గొనాలని ఆయన కుతూహలపడుతున్నారు.

* * *

లోహియాగారుమాత్రం నెహ్రూగారు వెంటనే రిటైరుకావాలంటున్నారు. అనారోగ్యంగావుంటున్నవ్యక్తి అంతటి బాధ్యతాయుతమైన పదవిలో వుండడం తగదని, ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకర సాంప్రదాయాలు నెలకొల్పాలని వుపన్యాసాలు దంచేస్తున్నారు.

* * *

ఈ పరిస్థితుల్లో - ఉపప్రధానిపదవి, మంత్రివర్గవిస్తరణ మొదలగు విషయాలపై నెహ్రూగారి భవనంలో దీర్ఘ మంతనాలు జరుగుతున్నాయి. కామరాజుగారు ఢిల్లీకి వచ్చి నెహ్రూగారితో ఆవిషయాలు చర్చించారు. నెహ్రూగారితో సంప్రదించకుండా మంతనాలుజరిపారు. తాను ప్రధానియైనతర్వాత తన మంత్రివర్గాన్నిగూర్చి శ్రీ నెహ్రూ కాంగ్రెస్‌అధ్యక్షునితో సంప్రతించడం ఇదే ప్రథమం. కామరాజ అదృష్టం అది. వీటి పర్యవసానంగా కేంద్రమంత్రివర్గంలోకి మళ్ళీ క్రొత్తగా శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ డి. సంజీవయ్య ప్రవేశించారు. ఇందులో శ్రీశాస్త్రికి శాఖఏమీలేదు. శ్రీ సంజీవయ్యకు మాత్రం కార్మిక, ఉద్యోగశాఖలివ్వబడినవి

* * *

గతవారం ఢాకా (తూ. పాకిస్థాన్) అల్లర్లలో వెయ్యిమందికిపైగానే మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. అధికారవర్గాలేమీ నోరుమెదపకపోయినా, అమెరికన్ శాంతిపథకంలో పనిచేస్తున్న నర్సు చెప్పినదానినిబట్టి ఒక్క ఢాకా మెడికల్ కాలేజి హాస్పిటల్‌లోనే 600 దాక శవాలున్నట్లు తెలుస్తున్నది. గుమ్మలలో తెల్చి వదిలిన గాయపడ్డవ్యక్తులతో హాస్పిటల్ అంతా క్రిక్కిరిసిపోయినట్లు తెలుస్తున్నది.

* * *

కలకత్తా అల్లర్లపై అయూబ్ ఖాన్‌గారు అతిశయోక్తులతో, అభాండాలతో, గుండెలు బాదుకుంటూ, ఏదో లేని చిత్తశుద్ధి వొలకబోస్తూ, రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒక లేఖ పంపారు. చిత్తశుద్ధిలేని ఈ శివపూజ లేమిటని అందరూ ఆశ్చర్యపడ్డారు. రాష్ట్రపతిగారు దానికి తగినవిధంగానే సమాధానమిచ్చారు. పాకిస్థాన్‌ప్రభుత్వం, పత్రికలు, రేడియోకలిసి గగ్గోలుగా భారత్‌పై కొనసాగించిన వ్యతిరేక ప్రచారాన్ని, విద్వేషప్రచారాన్ని ఎత్తిచూపారు. పాక్-భారత అధ్యక్షులిరువురు సమైక్య, సమష్టి విజ్ఞాపనచేయడం అవసరమని సూచించారు. ఉభయదేశాల దేశీయాంగమంత్రుల సమావేశంగురించిగూడా అందులో ప్రస్తావించారు. కాని అయూబ్ రాష్ట్రపతిచేసిన సంయుక్త విజ్ఞప్తి ప్రతిపాదనను నిరాకరించారు. కాశ్మీరుగొడవను భద్రతామండలిలో లేవనెత్తి, తమ ఈ మత మారణ

—కొరవ 12-వ పేజీలో



కీ. శే. శాంతి రామమూర్తి

ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖ

సమితుల పునర్నిర్మాణం

సి. వి. హెచ్. రావు

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతి సమితుల పునర్నిర్మాణ వ్యవహారాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటైన ఒక అధికార సంఘానికి అప్పగించబడ్డాయి. పంచాయతీ సమితులు సమర్థవంతంగా పాదుపరితనంతో పరిపాలించబడుటకు అనువయిన సూచనలతో సమితుల కార్యక్రమ పరిధుల్ని పునర్నిర్మిస్తూ నిర్ణయించడం ఈ అధికారసంఘం బాధ్యతలోని విషయం. తగు ఫలితాలు సాధించేట్లుగా రెవిన్యూ పంచాయతి సమితుల సిబ్బందులమధ్య ఇతోధిక సహకారానికై పద్ధతులను యీ అధికారసంఘం సూచిస్తుంది కూడ.

ఇప్పుడు రాష్ట్రమంతటా 448 పంచాయతి సమితులు ఉన్నాయి. ఈ సంఖ్య మరీ ఎక్కువగా భావించబడుతున్నది. సమితుల సంఖ్య ఎక్కువగా ఉన్నదంటే, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు, విస్తరణాధికారులు, కార్యాలయ మేనేజర్లు మున్నగు సమితి సిబ్బంది గణంకూడా ఆసంఖ్యకు తగ్గట్లు అధికంగా ఏర్పాటుకావలసి వుంటుంది. దానితో పరిపాలనావ్యయం కూడా పెరిగిపోతుంది.

గ్రామప్రజలకు, రైతాంగానికి అందచేయబడే విస్తరణ సౌకర్యాలు ఇతర సేవలు బాధిస్తాయి తగ్గించకుండా సమితుల సంఖ్యను తగ్గించేవీలుంటే గ్రామాభివృద్ధి కార్యక్రమాలు ఉత్తమంగా, సమర్థవంతంగా నిర్వహించే అవకాశాలు ఉంటే ఎవ్వరూ వివాదం అభ్యంతరం ప్రస్తావించడానికి అస్కారంలేదు.

సమితుల పరిమితి

ఈ అంశాలన్ని దృష్టిలో వుంచుకొని సమితుల అధీనంలోని ప్రాతిపదిక అధికారుల కార్యక్షేత్ర వైశాల్యాన్ని తగ్గించే సమితుల పరిధుల్ని విస్తరింపజేస్తే తగు ఫలితాలు సాధించవచ్చు. ఇప్పుడు సమితిక్రింద వుండే ప్రదేశం రెవిన్యూ, తాలూకా ప్రాంతం కన్న తక్కువ. ప్రతిసమితిలోనూ నిర్ణీత సంఖ్యలో విస్తరణాధికారులు ఉన్నారు. వారు సమితి అధీనప్రాంతంలో తమ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతిబ్లాకుకు ఒక బి. డి. ఓ ఉంటారు. సమితిలో ప్రధాన వ్యక్తి విలేజ్ లెవల్ వర్కర్. అతని క్రింద తొమ్మిది, పది గ్రామాలు ఉంటాయి. అతడు గ్రామస్తుల్ని కలిసి వ్యక్తిగతంగా రైతుల సమస్యల్ని పరిశీలించి సేద్య విధానాలు, అధునాతన పరికరాల వినియోగం, సేద్యాభివృద్ధి పద్ధతులు మున్నగు వ్యవహారాలమీద సలహాలిస్తారు.

వి. ఎల్. డబ్ల్యుల పని

విలేజ్ లెవెల్ వర్కరుపని చేయవలసిన ప్రదేశపరిధిని ఆరేడుగ్రామాలకు పరిమితం చేసేటట్లయితే సమితులవల్ల ఉద్దేశిస్తున్న ప్రయోజనాలు, సమాజాభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువమందికి లాభించడానికి వీలుగా వి. ఎల్. డబ్ల్యుల సంఖ్య పెంచాలి. అప్పుడు విలేజ్ లెవల్ వర్కర్లు రైతుల వ్యక్తిగత సమస్యలపట్లకూడా అధికశ్రద్ధ చూపగలుగుతారు. పంచాయతీరాజ్ పథకంలో ఇదే ప్రధాన ప్రాతిపదిక కాబట్టి విలేజ్ లెవల్ వర్కర్ల కార్యక్రమ ప్రదేశ విస్తీర్ణాన్ని తగ్గించి వారిసంఖ్య హెచ్చించాలనే సూచనను అందరూ బలపరుస్తారు.

దీనితోబాటుగా సమితి అధీనప్రాంత విస్తీర్ణాన్ని దాదాపు రెవిన్యూ తాలూకాతో సమానంగా పెంచవచ్చు. ఇందువల్ల సమితుల సంఖ్యను 448 నుండి 300 వరకూ తగ్గించే వీలుంటుంది. తదనుగుణంగా బి. డి. ఓ.లు, విస్తరణాధికారులు సంఖ్య కూడా తగ్గించవచ్చు. ఈ తగ్గింపు విధానం వల్ల సామర్థ్యం లోపించేదేమీ వుండదు. ఎందుకంటే బి. డి. ఓ. లు ముఖ్యంగా పరిపాలనావ్యవహారాలకుకోఆర్డినేటరు అధికారులు మాత్రమే. ఇక విస్తరణ అధికారులు వున్నారంటే విలేజ్ లెవల్ వర్కర్లమీద పర్యవేక్షణాధికారులు. కాగా విస్తరణ కార్యక్రమ కృషి దెబ్బతినకుండా పరిపాలనా పర్యవేక్షణాధిపత్యంకూడా దెబ్బతినకుండా యీ పథకం అమలు జరుపవచ్చు.

సహకారము

పైగా సమితుల కార్యక్రమ ప్రదేశాన్ని

—కొరవ 12-వ పేజీలో

ఇదీ లోకవృత్తం

★ క్రుశ్చేవ్ ప్రతిపాదనకు అగ్నిపరీక్ష
★ ఇజ్రాయిల్-అరబ్బీ ప్రాంత అశాంతి
★ పెనామాలో అకస్మికంగా 'మంట'
★ జాంజిబార్ విప్లవ ప్రభావం

పనామా ఎక్కడ? జాంజిబార్ ఎక్కడ? ఐతేనేమి? రెంటిలోనూ కొంత ప్రేరణకు కారణమైన అదృశ్యహస్తం ఒకటేనని అంటున్నారు. కాని, ఆ హస్త లాఘవాన్ని ప్రదర్శింపచేసిన 'విప్లవనేత' స్వస్థానంనుండి అకస్మికంగా తప్పుకుని, నెక్రూని (రాజకీయంగా) ధైన 'సంరక్షకుని' స్థావరం చేరివుండెనన్నారు.

మొదట రెంటికీ సంబంధం వుంద వచ్చును. మూడవ సంఘటనకు ముడిపెట్ట వలసింది మరొక సంఘటన. అవల మరొక సీమకు 'సంరక్షకుడు' వెళ్ళి రహస్యగోష్ఠి జరిపివచ్చినాకే, దానికీ దీనికీ లంకె వున్నది.

ఈ విషయాలన్నీ తర్వాత పర్శింతాం. పడుగుసీని, మధ్యప్రాచ్య కేంద్రస్థానరానికి మనం పోవలెను. అక్కడవుండే రెండు జాతులమధ్య పచ్చిగడ్డివేస్తే భగ్గుమం టుంది. ఇప్పుడిక ఎండుగడ్డే దొరకింది.

పుణ్యపురుషుల ఎదుట 'అగ్నిజలంబగు' నన్నారు. కాని ద్వేషమే పర్యాయపదంగా వుండే నామధేయంగలవారి ఎదుట జలం అగ్నియగుసుగదా! ఇజ్రాయిల్ - అరబ్బీ రాజ్యాల కలహం అంతగాక మరేమిటిది?

ఇందులో ఒకరిది తెగబడే మొండి తనం, రెండవవారిది కేవలం మూర్ఖం. పిరంతటివీరు తమ తగాదాను ఏ విధానా పరిష్కరించుకోలేరు. ప్రపంచం ఇందులో జొరబడి, పరిస్థితిని విషమింపచేయకుండా చేయవలెను. స్థానికమైన తకరార్ల పరిష్కారంకోసం కలిసికట్టుగా యత్నం కావలెనన్న క్రుశ్చేవ్ ప్రతిపాదనకు ఈ పరిస్థితి ఒక అగ్నిపరీక్షను వెంటనే తెచ్చి పెట్టింది.

ఆ ప్రతిపాదనలో ప్రథమం నుంచీ శీతలయుద్ధంలో వివాదాంశాలుగా వస్తూ వున్న విషయాలు కొన్ని ఉటంకించబడి వున్నవి. వాటినట్లావుంచి, ఆ ప్రతిపాదన సారాంశాన్ని ఎదటివారు అంగీకరించి, తాత్కాలికంగా దానితో సంతృప్తిచెంది, ఎదటివారితోకలిసి ప్రతిపాదకులు యిటువంటి గడ్డువసమస్యల పరిష్కారంలో హృదయపూర్వకంగా తోడ్పడితే, తమలో తమకుగల వివాదాంశాలు పరిష్కారం కావడానికైనా అనుకూలమైన చల్లటి వాతావరణం ఏర్పడుతుంది.

ఇజ్రాయిల్‌మీద అమెరికాకు అభిమానం. బ్రిటిషువారికి ఆదరం. ఫ్రెంచి వారికి సరేసరి. టోటాపోటీలు పడి ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని ఒకేసమయంలో రష్యన్లు-అమెరికన్లు గుర్తించారు — ఇజ్రాయిల్ రాజ్యనిర్మాణం జరిగీ అనగానే.

రాజకీయ కారణాలవలన, ఈ రాజ్యాల వారంతా అరబ్బులను అదరిస్తున్నారు. ఈ రాజ్యాలలో పూర్వం పాశ్చాత్య సామ్రాజ్య వాదం వుండెను గనకనూ, దానిస్థానే అమెరికా వలుకుబడి ఈ సీమలో అధికమయ్యే అవకాశం వున్నది గనకనూ, దానికి విరుద్ధంగా రష్యన్లు అరబ్బులను సామ్రాజ్య విరోధమార్గాన ప్రోత్సహిస్తూ, ఈజిప్టువంటి 'తిరుగుబాటు' సీమలను మరింత ఆదరిస్తూ వున్నారు. ఈజిప్టు తర్వాత ఇరాక్ ఆదరింపబడినది. రష్యన్లు ఎంత ఆదరించినా, ఈ సీమలో ఎక్కడి వారినిమాత్రం అణచివేయడం మానలేదు. అందువలననే, మళ్లీ, అనేక గ్రంథ రగోళాలు అంతరంగికంగా జరిగినవి.

మొత్తాన, అరబ్బీ సీమలలో అంత రంగికమైన శాంతి గగన కుసుమమైనది. కాగా, పీటన్నిటికీ కలసి ఇజ్రాయిల్‌తో వైషమ్యమున, ఇంకొక కల్లోలానికి మళ్లీ త్రంగా ఆ మానాణం తయారైనది. ఇటు వంటప్పుడు, పెద్దలైనవారు బుద్ధిమంతులై, ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి పాయపడకపోతే, ఇది రావణాసురుని కాష్టంగా మిగిలిపోతుంది.

జోర్డాన్ నదీజలాల పంపకంలో తగాదా ఎట్లా పెరిగింది పాఠకు లెరుగుదురు. ఇప్పుడు అరబ్బీరాజ్య ధురంధరు లంతా కలిసి ఏమనుకున్నారంటే జోర్డాన్ నదిలోకి వెళ్ళికలిసే ఉపనదుల జలాన్ని ఈవలనే లెబనాన్, సిరియా, జోర్డాన్లు లాగివేసి, కట్టలుకట్టి, వినియోగించుకుంటే అవలకు వెళ్ళేజలం తక్కువవుతుందిగనక ఇజ్రాయిల్‌కొక్క నెరవేరకుండా చేయవచ్చును. ఐతే, ఇందులో ఒకపేచీవచ్చింది. ఒక ఉపనది జలాన్ని కొద్దిగా జోర్డాన్ త్రవ్వుకున్నది. మిగిలినవాటిని లెబనాన్, సిరియాలు త్రవ్వుకుంటే, జోర్డాన్‌వాయముల పాడువలకే దెబ్బ తగులుతుంది. దానిని ఇప్పుడు ఎట్లా సవరించుకుంటారో తెలియదు.

ఏది ఏమైనప్పటికీ, తాత్కాలికంగా ఈజిప్టు జోర్డాన్లు బద్ధవైరం మానుకొని



గతవారంలో ఆంధ్రలో సందర్శించిన మద్రాసులోని అమెరికా కాన్సల్ జనరల్
డాక్టర్ ఆల్బర్ట్ బి ఫ్రాంక్లిన్
(వార్తలు 7 వ పేజీలో)

ఏకమైనవి. మిగిలిన అరబ్బీ రాజ్యాల వారంతా దీనిని హర్షించింది, ఇజ్రాయిల్ దానిని తీకొనడానికి నిర్మాణం కాబోయే అరబ్ అరేబియా సేనకు చరవాయిగా ఈజిప్టు దండనాయకుడ్డే వుండమన్నారు. 1956 లో ఒకసారి ఇజ్రాయిల్ చేత ఈజిప్టు దళాలుగట్టిదెబ్బతిన్నవి. ఇప్పుడు-ఈజిప్టును పాలించే నాజరే ఆ దళాలకు అధిపతిగా వుండెను. ఆ అవమానానికి పగతీర్చుకోనిది ఆయనకు నిద్రపట్టదు; అందుకనే అనాటినుండి నేటివరకూ తరుణంకోసం

—8-వ పేజీలో

వారం... వారం...

దేశద్రిమ్మరి

భువనేశ్వర్ సోషలిజం: వ్యాఖ్యలు

నెహ్రూ సారథ్యం లేకుండా ఎదుర్కొబడిన ఒక ప్రళయం

భువనేశ్వర్ సోషలిజంమీద ఎవరికి తోచినట్లువారు వ్యాఖ్యానించారు. ఇందులో ముఖ్యమైనవి మూడు.

ఆ మూటిలో ఎన్నదగినది (!) స్వతంత్ర స్థాపనాచార్యులైన రాజాజీ విమర్శ. మిగిలిన రెండూ ప్రజాసోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ విమర్శలు.

స్వరాజా అనే వ్యక్తి దేశానికంతా చెంద వలసిన మహాసంస్థగా రూపొందవలసిన దానిని, దారితప్పి, ఒక పార్టీకి నాయకుడై, తనమూ ఆ పార్టీని నిర్మించడానికి దాని అగచాట్లు పడుతూవుండడంవల్ల కలిగిన దుష్పరిణామమే భు. సోషలిజమని రాజాజీ వాదం. ఈ వయో-జ్ఞాన వృద్ధుని దర్శనంలో వ్యక్తియు మువ్వార విందాన్ని తిలకించి, అట్లు వక్కాణించవచ్చునా?

ఐతే, ఆ వ్యాఖ్యలోని ఒక సుగుణమే మనగా, సోషలిజం అనే తత్వంమీద విసురు విశేషంగాలేదు. తత్వంమీదనుండి, వ్యక్తిమీదకు బాణం దూసుకుపోయింది. అట్లయినా, అది నమస్కారబాణమే అయినది కాని, అన్యమైన దూషణ అందులో ఏమీలేదు.

ఇక పోతే, అశోకమెహాతాను వేటాడిన అనవాయ తూరుపు, ప్రజాసోషలిస్టు పార్టీ నూతన అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషీ వ్యాఖ్య వినదగినది. సాదోబా పాటిల్‌వంటి మితవాదీ (కాపిటలిస్టు బాపతు), మలవీయవంటి అతివాది (గరమ్ గరమ్ సోషలిజం బాపతు) సహజీవనంచేసే సంస్థ నిజమైన సోషలిజాన్ని తెస్తుందా? అదిగాక, కాపిటలిస్టు ఆధారం మీద నిల్చివున్న కాంగ్రెస్ ప్రభుత్వమూ సోషలిజం అవలంబించేది? అంతా బూటకం, ఇదంతా గొప్ప నాటకం, పోపోండయ్యా, దీనిని ప్రజాసోషలిస్టుపార్టీ అంగీకరిస్తుందా? పైగా, వర్గపోరాటమేది? అది లేకుండానే సోషలిజమా?-ఇదీవరస.

భు. సోషలిజం ఇంకా వక్కాణింకి రావలసియున్నది. నిజమే అమాట. కాని, కొందరు వ్యక్తులముట్టి, సంస్థ చరిత్రను వర్ణించడం న్యాయంకాదు. భీమా జాతియమైనది. ప్రయివేటువారిమీద సర్కారు కంట్రోల్ గట్టిగావున్నది. పబ్లిక్ సెక్టర్ వృద్ధిఅవుతున్నది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యగల పెత్తందార్లనేతలు తొలగిపోయినారు. రాజప్రముఖులు క్షణంలో మాయమైనారు. ఇంకా ఎన్నోపనులు సోషలిజం దిశలో నడుస్తున్నవి. అటువంటప్పుడు కాపిటలిజం ఆధారంగా భు. సోషలిజం నడువబోతున్నదనటంలో అర్థమేమి? పైన కలి సోషలిజం దిశను భు. తీర్మానం అధికం చేయజాలున్నదిగాని, తగ్గింప చూడదంలేదు. ప్రభుత్వ వ్యాపారంలో అడుగు ధైర్యంగా ముందుకు పడలేదనికూడా జోషీ అన్నాడు. ధైర్యంలేకకాదు, జాగ్రత్తగా పోదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

కాంగ్రెస్ సంస్థద్వారా భు. సోషలిజాన్ని ఆచరింపవలెనంటే, అందులో (ఆ సంస్థలో) కొన్ని ముఖ్యమైనమార్పులు కావలసిన మాటను మేమంగీకరిస్తాము. సాదోబాపాటిల్‌వంటి మహోన్నత పదవిన వ్యక్తులు స్వతంత్రపార్టీకి భాషణమూర్తి వెలయుటుగాని సోషలిస్టు సంస్థకు కంటక ప్రాయులే కాగలరన్న వ్యాఖ్యను మేము సంపూర్ణంగా ఆమోదిస్తాము.

ఇప్పుడిక మనం కమ్యూనిస్టుపార్టీ వైఖరిని పరిశీలింతాం. ఈ పంక్తులు వ్రాసే టప్పటికి వచ్చిన వృత్తాంతాన్నిబట్టి, ఇండోనిషియా క. పార్టీ నాయకుడైన అదిన్యుడు ఎక్కడైనా వైత్యపేరేపణవలన భారత దేశపు పార్టీలోని అతివాదులను వీరి దిమ్మతి యిచ్చిన పిలుపును భారత క. పార్టీ సెక్రెటేరియట్ (కార్యవర్గంకంటె పెద్దది, జనరల్ కాన్సిల్‌కంటె చిన్నది) ఖండించింది. కాని, తనలోని 'చైనీయులు' లేకుండా వుండవలెనంటే, భు. సోషలిజాన్ని అవహేళనం చేయకతప్పదు. ప్రథమంలో వ్రాసి దర్శించిన దిత్తీర్మానం ప్రస్తుతం తర్జనభర్జనల లోనవుతున్నది. అదెగనక నెగ్గినా, మద్రాసులో రామమూర్తి ధ్వన్యంతంగా అవలంబించిన దర్శనం అఖిలభారత స్థాయిలో చైనీయులందరికీ శిరోధార్యమవుతుంది. స్వయంగా వెళ్ళకపోతే నెట్టివేయబడతారు. ఈపార్టీలో ఉండెకవని. అవలింగా, ఎంతవాళ్లయినా, 'దాంతివిపక్షులు' అనుమానింపబడితే, అవలకు నెట్టివేస్తారు. ఆ దిడితిడియొక్క లక్షణమే అంతే.

భు. సోషలిజంమీద విపరీత వ్యాఖ్యానాలు జరుగుతూవుంటే, జనం హర్షధ్వానాలుచేస్తారేమికారణం? ఆ తత్వమంటే గిట్టకనా? కాదు. ఆ తత్వాన్నిచూపి,


—10-వ పేజీలో

ఆలోచించండి

ఈ ఉపద్రవాన్ని గురించి బాగా ఆలోచించండి.
మన స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య జీవిత విధానానికే ముప్పు వాటిల్లినది.
ఐక్యతను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోండి

DA 63/F 20

BIECCO
*
బిక్కో
మోటార్లు
—: రిజిస్టర్డు డీలర్లు :—



ది ఉమా ఎలక్ట్రికల్ వర్క్సు,
బృందావనం—నెల్లూరు.
మావద్ద మోటారుసెట్లు కొన్నవారికి ఫిటింగ్ ఉచితముగ చేసియివ్వబడును.

పంపుసెట్లు - పైపు ఫిట్టింగులు - స్టార్టర్ - మొదలగు అన్ని సామానులూ లభించును.

ఉత్తరప్రదేశ్ ఉత్తమశ్రేణి నాయకులకేగాదు

బందిపోట్లకూ ప్రసిద్ధే!

ప్రజాజీవితాన్ని స్తంభింపజేస్తున్న దాకూలు—వారిరాణి సియాసుందరి

ఉత్తర ప్రదేశము ఉన్నతశ్రేణి దేశ భక్తులకు ఎంత పేరుపడ్డదో గజదొంగలకు, దారిదోపిడిగాండ్రకుసూడా అంత ప్రసిద్ధి. దండకారణ్యములలో పర్వతచెరియలమాటున లోతైన లోయలలో తలదాచుకుంటూ, చేసిన నేరాలకు మోపిన మరణదండనలను దాకదక్షముతో తప్పించుకుంటూ, పాత కాలలభాంత, సకర్మాతి విలాసప్రాంగణ ములచెంత పొందియుండి బాలురను యువతులను కార్లలో బలవంతముగ ఎక్కించు కొనిపోయి గుహలలో దాచియుంచి విడుదల ధనాన్ని వేలకొలదిగా, లక్షలాదిగా వసూలుచేసుకొను వెలగల దుస్తుల దారి దోపిడి దొంగల అక్ర్మత్యాలు, తరుచుగా ఆ రాచకంలో అడుగుపెట్టుచూవున్న ఉత్తర ప్రదేశంలో పరిపాటి అయినాయి. మా ఉత్తరప్రదేశ్ పు పర్యటనందప్పు యాత్ర ఈనెల 5-వ తేదీతోనే ప్రారంభమైనదో లేదో ఆ రోజున్నే ఐస్ముందు మూడింటిని తుపాకి దూపుతోటిని విలువద్రోవ్యములను పూర్తిచేసుకొని దొంగలు పారిపోయినారు. అక్షువర్తి బందూకును చూడగానే మర్యాద ననుసరించి నిలిపివేయవలసిన ఒకావేళ తైవరు ఐన్సును వేగముగ నడిపించి [illegible]

పెట్టువచ్చారు. ఐక్కడికి సరిహద్దులలోవున్న మధ్యప్రదేశపు మొరీనాకొండలలోని దోపిడి గాండ్రు బిల్‌గాజా గ్రామస్థులను 7 గురిని పట్టుకొనిపోయినట్లు వార్తలు ప్రకటించబడినాయి. 5-వ తేదిన పిస్తోలు దోపిడులకు పుట్టినిండ్లయిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశాల ఉన్నత పోలీసు ఉద్యోగస్థులు గ్వాలియరులో సమావేశమై కఠినతరమైన శిక్షలను విధించకుంటే ఈ

> **ఉత్తరప్రదేశ్—4**
>
> శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

నేరాలు నిలిచిపోవని తీర్మానించారు. పాపము ఈపాటి నగ్నసత్యం గడచిన 16 సంవత్సరాలనుండి వీరికి తోచలేదు కాబోలు. వినోబా నాలుగు సంవత్సరాల క్రితము గజదొంగల సమావేశాన్ని ఈ ప్రాంతంలోనే జరిపి, వారిని పట్టుకొన కూడదని ప్రభుత్వాన్ని ఒప్పించి, అక్రమ సంపాద్యాన్ని వదలుకొనవలెనని అర్థించి నవ్వటకి అనేక నాయకులు పట్టుబడక దిల్లరదొంగలను కొందరిని మాత్రమే హాజరు పెట్టినారు. వీరుకూడ చాలకాలం జైల్లో పడిగి సన్నమొన్నటే విడుదలై వినోబా దిటకా కామరాజునాడార్ కొనడము వరకే పెద్దమానమేనని దాని దండం సాగి నందున ఆ పద్ధతికూడ విఫలమైనది. మొగ తనములేని ప్రభుత్వాలు, మారద్వష్టిలేని

నాయకులు, దేశకళ్లేనిపార్టీల-నట్టులు, క్రమశిక్షణలేని కాపేదారులు, ఈ పాపాల్యయులకు ఉత్తరువులచేయు విద్యార్థులు, భక్తులకు ఎదురుపార్టీలలోచేరి పనిచేయు కార్యాలు, దురాశాపరులగు మధ్యవర్తులకు లొంగిపోవు ప్రభుత్వాలు వున్నంతవరకు ఆరాచకదేవత ఆహుతులను అడుగుతూనే వుంటుందని భారతసర్కారు ఎంతత్వరగా గ్రహించగల్గితే అంత శ్రేయస్కరము. వినోబా పద్ధతి నిరుపయోగమైనదని అన లేదు. వ్యాధి బహుళ మందుకు నిండి నడిగా వుండవచ్చు. శేకపోతే వైద్యులు [illegible] ఈ దురాగత దోషాలవల్ల శూన్యమయి వచ్చునుండి బయటపడి యుండే వారేమో!

అంతమాత్రాన పోలీసులు ఊరకున్నారని చెప్ప వీలులేదు. పోలీసులతోగాని, గ్రామస్తులతోగాని జరీవల జరిగిన తుపాకి యుద్ధాలలో మధ్యప్రదేశములో 85 మంది, రాజస్థానంలో ఒకరు, ఉత్తరప్రదేశములో 12 మంది, దొంగలు, గత 3 నెల్లోనే ప్రాణాలు కోల్పోయినారు.

మేము ప్రస్తుతము సందర్శించిన ప్రాంతాన్ని బుందేల్‌ఖండు అంటారు. గ్వాలియరు, ఝాన్సీ, బాందామొదినా లను డాకూ (బందిపోటు) రాజ్యంగా భావించవచ్చు. గత ఐదు సంవత్సరాలలో 70 రాజకీయహత్యలు జరిగినవని, వీనిలో సగం కాంగ్రెసువారిని హెచ్చుగోదించి కఠినిన భోటీదార్లే చేయించుకున్నారని, ఈ విభంగా తండ్రిని గత సంవత్సరమే పోగొట్టుకొన్న ఒక కుమారుడన్నాడు. బోటు కాంగ్రెసుకూడ మహోన్నత కరవలి సలహాను త్రోసిపుచ్చి అందరివలెనే గజ్జ కట్టుకొని రచ్చమీదికి ఎక్కిన తరువాత గెలుపే ప్రథానము అవుతుంది. మార్గాల న్యాయాన్యాయాలు మట్టిలో కలిసిపోతాయి.

మధ్య, ఉత్తర ప్రదేశాలలో నిబందిపోటు దార్లు మూర్తు ఇండియా కంపెనీ కాలపు తగ్గల సంతానమనుటలో ఎంత మాత్రము సందేహముకేదు. అప్పటి బుందేలుఖండు దొంగలకు రాజకీయాలతో సంబంధంలేనప్పటికీ, తుపాకులు ఉండనప్పటికీ క్రూరత్వం లోను, మెడలకు ముల్లవేసిన తువాలాలను బిగించి యమపురికి సునాయసముగా పంపించే శక్తిలోను 50 సంవత్సరాల క్రిందటివారికి మున్నచక్క, స్లేమ్లు కిరస నాయిలు గుట్టులుతట్టి ముట్టించి చావిని నగలను దైబిలోగల బందిపోట్లు దార్లకు ఎంతమాత్రము తీసిపోలేదు.

బందిపోట్లు పశ్చిమ ఉ. ప్ర. లో కరు డుగా జరుగుచుండినట్లు గతవారమంతా నేను చదివినపత్రికలే రుజువుచేశాయి. ఈ ఆరాచకాలన్ని ఆగ్రాకు 30, లేక 40 మైళ్ల దూరములోనే జరిగినవంటే మనం సిగ్గులో పోతున్నామా అనిపిస్తుంది. 14 ఏండ్ల బదిపిల్లవాడు రూపాకింగును అపహరించినందుకు అరెస్టుకాబడి విచారణ పూర్తి అయిన 18 మంది దొంగలను జనవరినెల మొదటి వారంలోనే నిర్దోషులు అని విడుదలచేశారు. దొంగలను తప్పించుకొని పోయి పినాహాట్ పోలీసువారికి అదూకి యిచ్చినది పిల్లవాడు రూపకింగే. రక్షా పనులు చేయించే పి. డబ్ల్యు. డి ఇజానీ ర్లకులు అపహరింగా జబీవల ఆయకొని పున్న మధ్యప్రదేశంలో ఎత్తుకపోసారు. పనులు తనిఖీచేయవచ్చిన కంట్రాక్టర్లకు కూడ ఇదేగతి పట్టింది. ప్రభుత్వము ఈపాటి రక్షణసైనా ఇయ్యకోలకుంటే తమపనులు చేయలేమని ఉద్యోగులు, కంట్రాక్టుదారులు, బాలీలు అందరు తిరుగబడ్డారు. దొంగలగుంపుల రాపుడువల్ల రవ్వాలవని నిలిచిపోయినవని మధ్యప్రదేశ రవాణామంత్రి వవేలు ప్రకటన. ఉత్తర ప్రదేశ్‌లోని బారాబంకీలో ముగ్గురు అన్నదమ్ములు జనవరి 6 వ తేది రాత్రి వారిశర్ల

బెత్తలు చేలో రాత్రిళ్ల కాపలా కాయగా కొంతుండగా గుడుదరజాపాసింగును ఐది పోటుదార్లు వారిపైబడి, అందరిని చంపి చెరుకును ఎత్తుకొని పోయినారు. పత్రికలో ప్రతిరోజూ ఇటువంటివార్తలే కనుపడు తుంటాయి. అవును, సరిగా మూడు కాల్లపైన నడుస్తున్నది!

పంచాయతీరాజ్యం వల్ల ఇంతవరకు కనుపడిన ఎన్నడెరగని పడల ఈరూర పర స్పర విరోధ దావాగ్నుల కకావికలులు పెల్లివిరియుచున్నాయి. ఒక ఉ. ప్ర. ఉన్నతోద్యోగిని నాతో అన్నమాట. ప్రతినిధిని లజ్జాధికార్లు, పెద్దభూస్వాములు, కంట్రాక్టు దారులు గుత్తకు తీసుకున్నారు. వేలాది వేలు లజ్జాధికారులగాను, లజ్జాధికారులు కోటీశ్వరులుగాను మారిపోతున్నారు. వీరా రించే నాయకులుగాని, రెవిన్యూ సాధించే మెగవాడుగాని కనుపడరంలేదు. నోరు మెదిపినవారికి మా దుమ్ము దులుపుతారు! మనం తీసివేసిన పాత జమీందార్లకన్న క్రొత్తగావచ్చినవారి సామాజ్యశక్తిమెండు కొన్ని నరమంత్రుల పెత్తనపోవిల జమీందార్లే ఎక్కువ విషాన్ని గ్రక్కుతున్నారని ఒక మిత్రుడు ఎత్తి పొడిచాడు. ఇందుకనే కాబోలు జైపూర్లో మహారాజా పార్టీ కాంగ్రెసు బోపీలను చిత్తుగా మొన్న ఓడించింది! మునిదేశంలో కూడ జమీందార్ల కొన్ని మలు కాంగ్రెసు “ముండదాన్ని” పొందుతున్నారు. అవును, ఎక్కడచెల్లుబాటు వుంటే అక్కడ దీపము!

డాకూలరాణి సియాసుందరి వయసు 28 ఎల్లగా నన్నగా పొడుగ్గా శలాకవలె నడుస్తుంది. రూర్కెల్లాలో రాజ్యం ఏలుతున్న దేవిసింగు గైవారిగాంగు నాయకురాలు సియాసుందరి. 8 ఏండ్లనాడు, వివాహ వృత్తిధర్మంలో రాత్రిపూట పడకటింటిలోకి రానిచ్చిన దేవిసింగు తెల్లవారేలోపలనే ఆమెను తమ కోటగోడల్లోనికి తీసుకొనిపోయినాడు. సంవత్సరాల క్రితము పట్టుబడ్డ సుందరి గర్భవతిగావుండి జైలులోనే మొగబిడ్డను కన్నది. శిక్ష అనంతరము మరల తన స్థానాన్ని చేరుకుంటుంది! ఇది ఇప్పటి దొంగల రాజ్యంలోని దరిద్రపు చెలువము! (సశేషం)

:::: ఒంగోలు ::::

- ★ కోర్టుఫీజుస్టాంపులు బ్లాక్‌మార్కెటు
- ★ రైల్వేస్టేషన్ విశేషాలు

:::::: మా విలేకరి ::::::

ఒంగోలులో చాలకాలంనుండి కోర్టు ఫీజులిళ్లలు, నాన్ జ్యూడిషియల్ స్టాంపులు కొరతగానే వుంటున్నవి. ఇక్కడ కోర్టుఫీజులిళ్లలు దొరక్క కావలి, కందుకూరు, బాపట్ల, గుంటూరుకు ఇక్కడి ప్రాంతపువెండర్లపోయి స్టాంపులుతెచ్చి బ్లాక్‌మార్కెట్టులో అమ్ముతున్నారు. ప్రభుత్వం ప్రతి స్టాంపువెండరుకు నెలకు రూ. 150 కమీషను మించకుండా స్టాంపులు యిస్తున్నందువల్లనే నష్టము తగ్గిపోయినది.

ఇప్పటి షుమారు 20 కి పైగా కోర్ట్ స్టాంపులున్నవి. సంవత్సరానికి రూ. 10 వేలదాక కోర్టుకు, పొగాకుబ్యారన్ల దరఖాస్తులకు కోర్టుఫీజులిళ్లలు కావలసివుంటుంది. గుంటూరుజిల్లాలో వ్యవహారాలు యెక్కువగావున్నప్రాంతం ఒంగోలు. సబ్ కోర్టులు, మున్సిఫ్ కోర్టులు, ఇతరకోర్టులు అనేకం వున్నవి. ఎక్కవనో దరఖాస్తుచేసిన స్టాంపువెండర్లకప్పు క్రొత్తవారిని వేయలేదు. క్రొత్తగా 4, 5 గురు స్టాంపువెండర్లను నియమించనిదే పరిస్థితి మెరుగయ్యే టట్టులేదు. ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకోవటం అవసరం.

ఒంగోలు రైల్వేస్టేషనులో పబ్లిక్ టెలిఫోను ఏర్పాటుచేసి నెలరోజులైంది. కాని ప్రజలకు తెల్పినట్లులేదు.

తీరా రైలువచ్చిందాకా ఒంగోలులో తొక్కిసలాటలేమాలనున్నవి. అందువల్ల రైలువచ్చేటప్పటికి విపరీతమైనరద్దీ, గోల ఎక్కువగా వుంటున్నది. బోర్డుమాత్రం 2 గంటలముందే ఇవ్వవలసివుంది. కాని ఇవ్వరు. ఈ విషయంలో ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలి.

—

తపాలు బిళ్ళలను జాగ్రత్తతో అతికించండి

ఉపాను త్వరిత పరచుటకు



తపాలు తంతి శాఖ

నెల్లూరు మునిసిపాలిటీ

ప్రాథమికవిద్యా లోటుపాట్లు

ఎరువుగా మార్చబడుతున్న పాలపొడి: ఏడు గడుస్తున్నా నిలబసురాని స్థితి

ప్రతివ్యక్తి జీవనవిధానము వారైనా, ఏవృత్తిలో పనిచేసినవారైనా తనబిడ్డలు తన కన్న అభివృద్ధిలోనికి రావాలని, సుఖ శాంతులతో జీవించాలని కోరుతారు. తన జీవితవిధానాలపై విసుగెత్తి వేరే వృత్తి చేపట్టటకు ఆశపడుతుంటారు.

ఇది సహజము. అందుకు వుదాహరణము, ఒక సమాజస్థానాని, కార్మికుడుగాని, తనబిడ్డలు తనమాదిరికాకుండా, డాక్టరుగానో, ఇంజనీరుగానో, లేక లాయరుగానైనా కావాలని కలలుకంటాడు, ప్రయత్నిస్తాడు. కారణం తనవృత్తిలో తానునుభవించిన కష్టాలమాత్రమే.

స్వతంత్రము వచ్చినతరువాత మన దేశంలో ఒకఏకతరగతినుండి ఎనిమిదవ తరగతివరకు పిల్లలకు వుచితవిద్యాబోధన చేయాలని ప్రకటించారు. కాని అందులో ఒకటవతరగతికి పిల్లలను ఆరు సంవత్సరములు నిండినతరువాతనే స్కూలులో చేర్చుకొనవలసిందని కానిపెట్టారు. ఈ శాసననిర్మాతలు 4, 5, 6 సంవత్సరముల వయస్సుగలపిల్లలను యేంచేయవలెనో నిర్ణయించక వదలినారు. బహుశా బీదపిల్లలు శిశుపాలనమా, పెద్దలవద్ద గ్రామాంతర ములలో వుండటమో జరిగియుండవచ్చు నేమోయని అనిపిస్తుంది.

మనదేశంనుండి ఇంగ్లీషు ప్రభుత్వం వెడలిపోయినందుకు గుర్తుగా మనం 17 మార్చి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకున్నా, సాధారణంగా తలితండ్రులు

> శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి

తమబిడ్డలనేత తాము “డాక్టి” “మమ్మీ” అగా పిలిపించుకోవాలనే మోజు పోగొట్టుకోకున్నారు. అందుకనుగుణంగా ఈ చిన్న పిల్లలకొరకు కొన్ని నర్సరీస్కూళ్ళు ప్రయివేటుగా మాడుమూలల నడఅబడుతున్నవి. వాటిని ప్రభుత్వం గుర్తించడం, గ్రాంటుఇవ్వడం జరగనందున, కేవలం పిల్లల జీతాలమీదనే ఆధారపడియున్నవి. అవి అందరికి అందుబాటులోలేక, కేవలం ధనవంతుల పిల్లలకుమాత్రం వుపయోగపడుతున్నందున, పేద, మధ్యతరగతి ప్రజానీకము తమబిడ్డలను అప్పటికి పంపుటకు వసతిలేక నిరుత్సాహపడుతున్నారు. సర్వసాధారణంగా ప్రభుత్వమంత్రీనుండి

—కొరవ 12 వ పేజీలో

పల్లెలు

★ పంటపాళెం పంచాయతీ అభివృద్ధి కృషి: జంటనాయకుల ప్రశంస
★ కలిచేడులో భద్రతావారోత్సవం
★ 'ఇండ్ల నివేశనాలు ఇప్పించండి'– కావలి తపాలా ఉద్యోగుల విజ్ఞప్తి
★ ఉలవపాడు వైజ్ఞానిక సమితి ఉత్సవం

పంటపాళెం వుత్సవం

జిల్లాపరిషత్తు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు 13వతేది పంటపాళెం విచ్చేశారు. వీరి రాకతో గ్రామం రమ్యాలంకృతమై, పండుగ ఒకరోజు ముందే వచ్చిందా అనిపించింది. రమ్యమైన ఆర్చీలు, రంగుల తోరణాలు, బాణసంచా పేలుళ్లు – పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. వి. శేషారెడ్డిగారితో పాటు నాయకులకు స్వాగతమిచ్చినవి.

శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు గ్రామ వీధి రోడ్లకు శంకుస్థాపన, పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవము జరిపారు. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి పంచాయతీ పార్కును ఓపెన్ జేసి, రేడియో రూముకు పునాదిరాయివేశారు. వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథ రామరెడ్డి 'గ్రామజ్యోతి'ని ప్రారంభించగా; జేసీజ్ల అధ్యక్షుడు శ్రీ యరబాక కృష్ణారెడ్డి గ్రామ విషయసూచిన బోర్డును ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాల పిమ్మట సభ జరిగింది. అనధికారులతోపాటు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ స్వామిదాస్‌గూడా వేదిక నలంకరించారు. తోటపల్లిగూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి స్వాగతంచెప్తూ, రేడియోకూడాలేని హీనస్థితిలో వుండిన పంటపాళెమును, అధునిక వస్తుసీమగా అభివృద్ధిజేసిన పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శేషారెడ్డి అనన్య కృషిని ప్రశంసించారు. శ్రీ చంద్రశేఖర రెడ్డిగారు తన పరిషత్తు పాలనానివేదికను ప్రాగ్రూపంలోయిస్తూ, తాను శ్రీ పి. సి. సుబ్బారెడ్డికి అనుకూలంగా వున్నందున తన కోట సమితిలో అనేక గ్రామాలకు విద్యుత్తు లభ్యమైనదని; గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ పి. సి. తో మాట్లాడడమే అవమానమని భావించినందున తన సమితిలో ఒక్క గ్రామానికిగూడా ఎలక్ట్రిసిటీ సంపాదించుకోలేకపోయాడని నుడివారు. పంటపాళెం పంచాయతీ రేడియోరూముకు పరిషత్తుచే సహాయం చేయించగలనని, ఆయుర్వేద ఆస్పత్రి విషయంలోగూడా ప్రయత్నించగలనని హామీ యిచ్చారు. శ్రీ సంజీవరెడ్డిగారు సంభాషిస్తూ పంచాయతీ నిర్వహించిన ప్రతికార్యం నిర్మాణయుతంగా, ప్రతి నిర్మాణం రమ్యంగా వున్నవని, పంచాయతీ అధ్యక్షుని కృషి అమోఘమని శ్లాఘించారు. 24 వతేదీ ఆత్మకూరుకువస్తే శ్రీ పి. సి. తో మాట్లాడి పంటరాళ్ల విషయం సహాయం చేయగలనని గ్రామస్తులకు హామీయిచ్చారు.

పంచాయతీ వినతి పత్రమును శ్రీ రోశయ్య చదివారు. శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారుగూడా వుపన్యసించారు. పంచాయతీ అధ్యక్షుని వందనసమర్పణంతో, తేనీటి విందుతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం ఇంత రమ్యంగా జరుగుటకు గ్రామ సేవకులు శ్రీ డి. ఎల్. మోహనరావు, శ్రీ ఎమ్. కోటీశ్వరరావు పూర్తిగా సహకరించారు.

—ఓ. వి.

కలిచేడు ఉత్సవం

అఖిలభారత గనుల భద్రతావారోత్సవాల యాజమాన్యాన, వరంగల్లు ప్రాంతీయ గనుల ఇన్‌స్పెక్టరు శ్రీ వి. ఎన్. మెహతా పర్యవేక్షణ క్రింద, మైకా గనుల ప్రాంతంలో ఇటీవల భద్రతావారోత్సవం కడువైభవంగా జరుపబడింది. మైన్సు డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. జె. జద్వార్, శ్రీ మెహతా, గనులరక్షణ నేషనల్ కౌన్సిలు డైరెక్టరు (ధన్‌బాద్) శ్రీ ఎం. పి. రాయ్, నెల్లూరుగనుల ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శ్రీకంఠంగారలు అన్ని గనులను పరిశీలించారు.

చివరిరోజు కలిచేడులోని శ్రీ సీతారామ మైకామైన్ ప్రాంగణంలో వారాంతపు వుత్సవం కన్నులపండువుగా జరిగింది. మద్రాసు మైకా అసోసియేషన్ అధ్యక్షుడు, గూడూరు మునిసిపల్ చేర్మెన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ అల్లా రెడ్డి శ్యామసుందర రెడ్డి స్వాగతం చెప్పారు. గనుల ఉన్నతాధికారులు ఈ భద్రతావారాలనుగూర్చి విజ్ఞానదాయకమైన ప్రబోధాత్మకమైన వుపన్యాసాలు గావించారు. శ్రీ కోటారెడ్డిగారు మాట్లాడుతూ గనులలో అనుభవజ్ఞులైన మేనేజర్లు వున్నారని; వారికి పెట్టనున్న పరీక్షలు కఠినంగా వుండకూడదని, అలావుంటే డిగ్రీలువున్న వారుగూడా వుత్తీర్ణులు కావడం కష్టమవుతుందని, మైనింగు ఇన్‌స్పెక్టర్లు తొందరపడి కేసులు పెట్టకుండా నిర్మాణాత్మకమైన సలహాలిస్తూ సహకరిస్తున్నారని, భవిష్యత్తులోగూడా అలాంటి సహకారాన్నే అందివ్వాలని, కోరారు. శ్రీయుతులు కె. హెచ్. ప్రసాదరావు, రామమోహనరావు, వి. రంగారెడ్డిగారలు వందన సమర్పణ గేయాన్ని శ్రావ్యంగా గానంజేసారు.

విద్యుద్దీపాలంకృతమైన వేదిక, సభాస్థలి శోభ; ఆకర్షణీయమైన మైకా, ఇతర ఖనిజాల ప్రదర్శనం; శ్రీ శ్యామసుందర రెడ్డి కార్మికులతోకలసి యిచ్చిన వైజ్ఞానిక ప్రదర్శనములు; శ్రీ అల్లారెడ్డి చంద్రమోహనరెడ్డి సంగీతం; సీతారామగని యజమానుల విందు—నాటి కార్యక్రమంలో గమనించకుండా వుండలేని విశేషాలు.

—మా. గూ. వి.

కావలి కబుర్లు

నాల్గవ తరగతి తపాలాపనివారి సమావేశం గత ఆదివారం శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జి. కృష్ణయ్య ఆహూతులకు స్వాగతమిస్తూ; తపాలాపనివారికి కావలి టౌనుకు ఆనుకొనివుండు అటవీప్రాంతంలో ఇండ్ల నివేశన స్థలాలు ఇప్పించవలసిందిగా కోరారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ వి. వెంకటరత్నం మాట్లాడుతూ కావలిలో బస్సు లాంతర్లవద్ద, విశ్వోదయ విద్యాలయాలవద్దనున్న జనతాపేటలోను సబ్ ఆఫీసులు ఏర్పాటు చేయవలసిందని, తపాలా పనివారి సంఖ్యను 20 శాతం

—కొరవ 11 వ పేజీలో

కూనిరాగాలు...

★★★ 'లోకలిస్టు'

* వి. ఆర్. కాలేజి సాంకేతిక నైపుణ్యం
* కావలి కళాశాల సాహస స్వప్నాలు

మొన్న నెల్లూరు ఇండో – అమెరికన్ స్నేహసంఘంవారు ఒకసభచేశారు. మద్రాసులోని అమెరికన్‌కాన్సల్ జనరల్ ఆల్బర్ట్ బి. ఫ్రాంక్లిన్‌గారి వుపన్యాసం ఏర్పాటుచేశారు. ఈ సభజరిగింది వి.ఆర్. కాలేజి ఆడిటోరియంలో (దీనిని మన సంస్కృత పండితులు ప్రాక్షశాలమని అంటారు).

నెల్లూర్లో చిన్నపైనాసభలేవైనాజరుగుటకు దానికి ఊహాలు బాగా వుపయోగపడుతున్నవి. ఊహాలులోసభఅంటే ఎందుకోనాకు కాస్తవెగటింపు. వర్షాకాలంవస్తే వురుస్తుంది; పోనీ ఎండాకాలమైనా బాగుంటుందా అంటే, హాలంతా దుమ్ము గొట్టుకొని విమిలో పిడగా కనపడుతుంది. గోడలకు దుమ్ము అరాచకంగాపేరుకొని, అర్థంలేని బీటలు, రంధ్రాలు విమిలో గందరగోళంగ వుంటుంది. గోడలకు అలంకరించిన పటాలు మట్టిగొట్టుకొని ఏవో పూర్వకాలపు అవశేషాల్లాగా దర్శనమిస్తుంటాయి. అనేక యుగాలు గడిచిపోయాయి. కాని ఈ హాలుమాత్రం అట్లానేవుంది. ఆకాలానిని [illegible] ఈడుగాదిలోగానైనా [illegible] నానికి కాస్త ముస్తాబు చేయిస్తారనేఆశ నాకు లేకపోలేదు.

ఇంతకూ మొన్న వుపన్యాసంతర్వాత ఫిల్ముప్రదర్శనంఅన్నారు. కాలేజిప్రాజెక్టరును తెచ్చిపెట్టారు. ఆ ప్రాజెక్టరు కాలేజి ఆపరేటరు అద్భుతమైన సాంకేతికవిజ్ఞానాన్ని ప్రదర్శించింది, సభికులసహనంతో ఫిడేలురాగాలు పాడించాడు. దాదాపు అర్ధగంటసేపు తనకలాడాడు. ప్రాజెక్టరు బాగైతేనా? తెరపై బొమ్మలుపడితేనా? సభాసదులు విసిగి వేసారి ఫిల్ముప్రదర్శన లేకుండానేలేచారు. ఫ్రాంక్లిన్‌గారు తాను తెచ్చినఫిల్మును చుట్టుకొని వెళ్లిపోయారు. ఇదీసంగతి– "ఇట్లావుంది మనకాలేజీలలో సాంకేతిక విజ్ఞానం" అని ఒకాయనఅంటే, ఇంకొకాయన "అ! అదికాదులేవయ్యా, అమెరికావాళ్లు ఇట్లనైనా సాంకేతికసహాయమేదైనా కాలేజికిచేస్తారని ఆ ఆపరేటరు అట్లానటించాడు" అని అన్నారు. ఇంతకూ ఈ ఇండో–అమెరికన్‌మిత్రమండలిద్వారానైనా మనకాలేజికి ఆ సహాయం లభిస్తే ఆనందించేవాళ్ళలో నేనొకణ్ణి.

కావలి కాలేజివాళ్ళకు క్రొత్త క్రొత్త ఐడియాలొస్తుంటాయి. కాలేజితరఫున త్వరలోనే ఒక ప్రచురణశాలను ప్రారంభించనున్నారట. ఇటీవలనే వాళ్ళ మాటి ప్రిన్స్

—కొరవ 8-వ పేజీలో



శ్రీ వేణుంబాక గోపాలకృష్ణారెడ్డి

ఆరు సంవత్సరాలక్రితం రిసర్చికై అమెరికాకు పోయిన శ్రీ వేణుంబాక గోపాలకృష్ణారెడ్డి (శ్రీ వేణుంబాక శంకర రెడ్డిగారి కుమారుడు) 13 వతేది స్వస్థానమైన గూడూరుకు విచ్చేశారు.

శ్రీ గోపాలకృష్ణారెడ్డి గిండీ ఇంజనీరింగుకళాశాలలో మెకానికల్ఇంజనీరింగులో ప్రథమతరగతిలో వుత్తీర్ణులై; ప్రభుత్వ స్కాలర్‌షిప్పుపొంది ఖరగ్‌పూరులో ఎం. టెక్. డిగ్రీని సంపాదించుకొని, రిసర్చి కొరకు అమెరికాలో స్టాన్‌ఫోర్డు యూనివర్సిటీకిపోయి, పిహెచ్. డి. పొంది, అచ్చటనే ప్రొఫెసర్లు తయారుచేయు ఒక

—కొరవ 8-వ పేజీలో

కాళహస్తి

* మునిసిపల్ పాలన: ప్రభుత్వ సూచనలు
* జయరామారావు స్మారకసంఘం స్థాపిత
* సత్యవేడు సమితి

మా విలేఖరి

1962–63 సంవత్సరంలో కాళహస్తి మున్సిపల్ పాలనకు సంబంధించి ప్రభుత్వం ఈక్రిందిసూచనలుచేసింది:- (1) కౌన్సిల్ మీటింగులకు సభ్యులహాజరుతగ్గిపోతున్నది. దానిఅభివృద్ధిఅవసరం (2) యాత్రాకేంద్రం కాబట్టి తగినన్ని మరుగుదొడ్లు, మూత్ర విసర్జన వసతులు కల్గించాలి. (3) మంచి నీటి, మురుగునీటి పథకాల అమలుపట్ల కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధవహించవలెను. (4) ప్రతియింటా పాకీదొడ్లు వుండేట్లు చూడాలి; లేకుంటే చర్యతీసుకోవాలి. (5) ప్రాథమిక పాఠశాలలకు స్వంతభవనాలకై ప్రయత్నించవలెను. (6) మట్టి రోడ్లపై గులకవేయుట; గులకరోడ్లను

—కొరవ 11-వ పేజీలో



నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

గోపాలరెడ్డి, ఏ. సి.

రాష్ట్రసాహిత్య అకాడమి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై; పౌర సన్మానాలు, కావ్యస్వీకరణలు పొంది డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 21 తేది నెల్లూరు విచ్చేసి, కందుకూరు, ఉదయగిరి తాలూకాలలో సంచారం చేస్తున్నారు. అరోజు స్టేషనులో వారికి జిల్లాకాంగ్రెస్–జిల్లాపరిషత్తు అధిపతులు, తదితర అభిమాన అనుచరులు స్వాగతమిచ్చారు.

పి. డబ్ల్యు. డి. శాఖామాత్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు 23 తేది పుదయం జి. టి. లో హైదరాబాదునుండి నెల్లూరు వచ్చారు. స్టేషనులో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, కలెక్టరు తదితర అధికారులు వారిని 'రిసీవ్'చేశారు. పట్టణ ప్రథమ పౌరుడుగా తన అభిమాన మంత్రికి స్వాగతమిచ్చే తొలి అవకాశ సంతోష కారణంగా గాబోలు నెల్లూరు మునిసిపాలిటీ ఛెయిర్మెన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి మంత్రిగారి మెడను నిలువెత్తు పన్నీరుపూల మాలతో అలంకరించారు.

శ్రీ సుబ్బారెడ్డిగారు నిన్న ఆరోజు ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాల శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొని; ఆరోజు రాత్రికి నెల్లూరుచేరి; రేపు పుదయం తిరుపతి కొండకు పోయెదరు.

చంద్రమౌళి గారి కారు ప్రమాదం

మాజీమంత్రి, తిరుపతి దేవస్థానసంఘ అధ్యక్షులు అయిన శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు 22 తేది తిరుపతి నుండి వస్తూ కాళహస్తి రోడ్డులో నాయుడుపేటకు నాలుగు మైళ్ల దూరంలో కారు ప్రమాదానికి గురియై, నిరపాయంగా తప్పించుకొని, వెనుకనేవచ్చిన విజయవాడ బస్సులో ప్రయాణం కొనసాగించారని తెలుస్తున్నది.

వారు ప్రయాణిస్తుండిన కారు వెనుక చక్రంపంచరై, కారుపడిపోయి తల్లక్రిందు లైనదని; కారులో శ్రీ చంద్రమౌళి, ఒక జవాను, డ్రైవరుమాత్రం వుండినారని; వారు చితికిపోయినా వెంకటేశ్వరుని కృపవల్ల ఎవ్వరికీ చిన్న దెబ్బగూడా తగుల లేదని తెలుస్తున్నది.

బియ్యం సేకరణ

ప్రభుత్వానికి ఇవ్వవలసిన 20 శాతం బియ్యం కొరకుగా నెల్లూరులోని మిల్లుల గోడవున్లన్నీ వరుసపెట్టి సీల్చువేయ బడిన వట. ఒక్కొక్క మిల్లరు సీలు తీయించి, ధాన్యం మిల్లు వేయించి, ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యం దామాషా యిస్తున్నాడట. ప్రభుత్వానికి యివ్వవలసిన బియ్యం ఇచ్చుటకు మేము సిద్ధంగా వుండగా ఈ సీల్ల హడావిడి ఎందుకంటాడు ఒక మిల్లరు. పై బియ్యాన్ని తీసుకోవడంలో అధికార్ల వద్దనే ఆలస్యం జరుగుతున్నదిగాని, ఇవ్వడంలో తమలోపమేమీ లేదని గూడా అయనంటారు. దీనికిఅధికారవర్గంఏంజవాబు చెప్తుందో తెలియదు. ఏమైతేనేమి నాలుగు రోజులనుండి కొద్దికొద్దిగా బియ్యం సేకరణ ప్రారంభమైంది. మిల్లర్లవద్ద పాతధాన్యం దాదాపు 4000 పుట్ల వరకు నిల్వవున్నట్లున్నది.

రవాణానిర్బంధాన్ని రద్దుపరచి, పర్మిట్ సిస్టమ్ పద్ధతి ప్రవేశ పెట్టిన కారణంగాను; చెక్‌పోస్టులు కొంతవరకు ధర్మనిర్వహణకు పూనుకున్నందువల్లను, నెల్లూరు తదితర చోట్లనుండి మద్రాసుకు బియ్యంరవాణా పూర్తిగా తగ్గిపోయిందని, ఆ కారణంగా 63 కిలోలబస్తా ఈవారంలో రూ 60 లకు పెరిగిందని అంటున్నారు. నెల్లూరులో యిది రూ 50 లట.

. . .

18తేది రివిన్యూచెక్‌పోస్టును తప్పించుకొని పోతుండిన ఒక బియ్యం లారీని సూళ్ళూరుపేట సేల్సుటాక్సు ఆఫీసరు పట్టుకున్నాడట. ఆబియ్యం ఒక నాయుడుపేట కెట్టిగారిదట. అధికార్లమధ్య ఇలాంటి పోటీవుంటే మంచిఫలితాలే వుంటాయి.

మార్కెటింగ్ సొసైటీ బోనస్ ఇస్తుందట

నెల్లూరుజిల్లా మార్కెటింగు సొసైటీ (హోల్‌సేల్ స్టోరు) ధాన్యం వ్యాపారంలో పూర్తిగాదిగుతున్నది. 1964 మార్చి 31 తేది లోపల తమకు నేరుగా ధాన్యం అమ్మేరైతులకు న్యాయమైన ధర ఇవ్వడమే గాక, ఈ వ్యాపారంమీద వచ్చే లాభంలో ఒక్కశాతంమాత్రంతాముంచుకొని,మిగతా లాభాన్నంతా బోనస్ రూపంలో రైతులకు ముట్టజెప్తారట. ఈ విషయాన్ని మార్కెటింగు సొసైటీ అధ్యక్షుడు శ్రీ గువ్వల వెంకటసుబ్బారెడ్డిగారు వెల్లడిస్తూ; రైతులకు లాభాన్ని చేకూర్చుటకు; సహకారరంగం విస్తరించాలనే ప్రభుత్వ ధ్యేయాన్ని ఆచరించుటకు తాము క్రొత్తపద్ధతిని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. అయితే సొసైటీకి ధాన్యంఅమ్మేవారు ఆ సొసైటీలోగాని, దాని అనుబంధ సంస్థలలోగాని విధిగా సభ్యులై వుండాలట.

ఐర్సులుబోను లాభాలను మిగల్చగల్గితే,మార్కెటింగు సొసైటీతలపెట్టిన ఈ పథకం ప్రశంసనీయమైనదే, రైతులకు లాభదాయకమైనదే. సత్యాన్ని ప్రతిబంధకాన్ని తొలగించి, రైతులలో విశ్వాసాన్ని కల్గించి, గడువును పొడిగించ గలిగితే ధాన్యం వ్యాపారం మార్కెటింగ్ సొసైటీ గుత్తసొత్తు కాగలదు. అలాంటి ఆరోగ్యకరమైన, ఆశావహమైన పరిస్థితులకు మన సహకార సంస్థలు చేరుకోగలిగితే, అంతకంటే సంతోషించవలసిన విషయమేముంటుంది? నెల్లూరు మార్కెటింగు సొసైటీ నూతనపథకం పుభయతారకంగా విజయవంతం కాగలదని ఆశిస్తాము.

బి. డి. ఓ. ల బదలీలు

ఒకనాడు 'దేశభక్తుడు'గా పేర్కొనబడి, అభిమానించబడి, జరిగిన బదలీ ప్రణాలమీద నిలిపివేయించబడిన నాయుడుపేట బి.డి.ఓ. శ్రీ దరియాభాశా; ఈనాడు, ఆనాడు అభిమానించినవారి ఆగ్రహానికే గురియై, అనంతపురంజిల్లాకు మార్చబడినాడు. వారి స్థానంలో చిత్తూరుజిల్లాలో పనిచేస్తున్న నెల్లూరీయుడు శ్రీ రాధాకృష్ణమూర్తి నియమించబడినారు.

శాసనసభ్యుడు – సమితిఅధ్యక్షుని రాజకీయాలలో మొదటిపక్షంవహించి, అధ్యక్షునితో వైరం పెంచుకొన్న తోటపల్లి గూడూరు బి. డి. ఓ. శ్రీ జి. నాగేశ్వరరావు చిత్తూరుజిల్లాకు మార్చబడి, వారి స్థానంలో కడపజిల్లానుండి శ్రీ సుబ్బారావుగారు నియమించబడినారు. చివరకొచ్చేవరకు అమలుకురాని శ్రీ నాగేశ్వరరావు బదలీలలో ఇదిరెండవదో మూడవదో తెలియదు. ఈ సారిగూడా శాసనసభ్యుడు రాజధానికి ధాయబారం పోయివున్నాడట.

స్వతంత్రపార్టీ (?) సమితి అయిన ఉదయగిరి బి. డి. ఓ. శ్రీ బాపయ్య శర్ల బాడుసమితికి బదలీ గావించబడి, వారి స్థానంలో శర్లబాడునుండి శ్రీ బి. రామచంద్రయ్యగారు నియమించబడినారు.

ఈ బదలీలు అసాధారణంగా ప్రభుత్వముచేత, అంటే డాక్టరు చెన్నారెడ్డిగారి ప్రణాళికాశాఖచేత గావించబడినవి. ఈ అసాధారణచర్యకు పురికొల్పిన అసాధారణ కారణాలేవో మనకు తెలియదు.

బదలీలుచేసినవారు, చేయించినవారితో మనకు నిమిత్తంలేదు. కాని అధికారులైనవారు తమ వుద్యోగధర్మాలను అతిగమించి, పక్షాలువహించి, పెడమార్గంపట్టి ప్రత్యేక లాభాలు పొందుదామనుకుంటే, కలుగేఫలితాలు ఇవే. దరియాభాశాలోటి అధికార్లకు ఈబదలీ మంచిశాస్తి,గుణపాఠం అని చెప్పకతప్పదు. బి. డి. ఓ. అనేవాడు అధ్యక్షునితో సహకరించి పనిచేయగలిగినప్పుడే అతనికి గౌరవము, సమితికి లాభము. ఉదయగిరి విషయంలో అదొక నేరంగా పరిణమించిందిగదా అని మీరనవచ్చు. కాని వుద్యోగధర్మాలను న్యాయంగా నిర్వహించాలనుకునేవాడికి ఏ సమితియైనా ఒకటేగదా!

ఏమైనా వ్యక్తిగత రాజకీయాలతో, అనుచిత జోక్యాలతో చుక్కనైపోతున్న పంచాయతీ రాజ్యాన్ని చూస్తే విచారం కలుగుతున్నది.

రేబాల పట్టాభిరామరెడ్డి జయంతి

వర్ధమాన సమాజంవారి ఆధ్వర్యాన మొన్న ఆదివారంనాడు బొదార్యమూర్తి స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డిగారి జయంతి జరిగింది. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పట్టాభిరామరెడ్డిగారి హితుడు, సన్నిహిత మిత్రుడు అయిన శ్రీ గుర్రం వెంకటసుబ్బరామయ్యగారు తాను రచించిన 'Love's Fulfilment' అను కావ్యాన్ని పట్టాభిరామరెడ్డిగారికి అంకితం చేస్తూ చదివారు. ఒకభక్త హృదయావేశాన్ని, ఆవేదనను వెలార్చిన గేయ సంపుటి అది. శ్రీ సుబ్బరామయ్యగారు వుద్విగ్నంగా చదివారు. సజలనేత్రాలతో పట్టాభిరామరెడ్డిగారి శీలసంపదను అభివర్ణిస్తూ, ఆయన 'great artist of life' (కళాజీవి) అని కొనియాడారు. శ్రీ పట్టాభిరామరెడ్డిగారి ధర్మపత్ని, ఉత్తమ సాధ్వి శ్రీమతి సుశీలమ్మ ఈ కావ్యాన్ని ముద్రింపించగలరనిచెప్తూ, దీని మొదటి ముద్రణవల్ల వచ్చేఆదాయాన్ని వర్ధమాన సమాజానికి ఇవ్వగలనని శ్రీ సుబ్బరామయ్యగారు వాగ్దానంచేసారు.

పిదప ఒక కవిని సత్కరించుటద్వారా స్వర్గీయులైన తన గౌరవపాత్రుడు శ్రీ పట్టాభిరామరెడ్డిని సంస్మరిస్తున్న శ్రీ కె. రామయ్య (రామా ఎలక్ట్రికల్ వర్క్సు) శ్రీ సుబ్బరామయ్యగారిని నూతన వస్త్రాలతో సన్మానించారు. కార్యదర్శి శ్రీ వి. వి. రమణారెడ్డిగారు వందన సమర్పణం గావించారు.

కౌన్సిలరుకు కత్తిపోటు

నెల్లూరు మూలపేటవాసి, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ రాజసింహ ధర్మరాజస్వామి గుడినుండి తిరిగివస్తుండగా,23 తేది రాత్రి 8-30 గంటలప్పుడు, వారింటికి సమీపంలోనేఅత్తిపాటి రాఘవయ్యఅనువ్యక్తి అతనిని పిడిమీద కత్తితోపొడిచి పరారైనట్లు తెలుస్తున్నది. రాజసింహ వెంటనే పెద్దాసుపత్రిలో చేర్చబడి, మేజిస్ట్రేటుచే మరణవాఙ్మూలం తీసుకోబడి, చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలేదు.

ఈ అత్యాచారానికి కారణమేమిటో తెలియుటలేదు. నెం. 1 పోలీస్ స్టేషన్ విచారణ చేస్తున్నది.

ఒక అధికారి అక్కసు

తన బదలీని రద్దుచేయించుటకు విఫల ప్రయత్నంచేసుకొన్న ఒకతాలూకాఅధికారి బదలీచేసినవారిపై పరోక్షంగా దుమ్మెత్తి అక్కసు వెళ్ళబోశాడట.

ప్రజలను దోపిడిచేసే ఇలాంటి అధికార్లకు జరుగవలసిన సత్కారం బదలీగాదు; ఆరెస్ట్! అంతపని జరగనందుకు ఆ వుద్యోగి అసంతృప్తిచెందడంలో ఆశ్చర్యమేముంది?

కలరా

నెల్లూరు టవునులో, నెల్లూరు–కోవూరు తాలూకాలలో అక్కడక్కడ కలరా తలెత్తుతున్నది. నెల్లూరు అంటువ్యాధుల ఆస్పత్రికి జనవరిలో ఇంతవరకు 17 మంది చేర్చబడగా ఒక్కరుమాత్రం మరణించారు. అన్నిచోట్ల ఈ కేసులను పూర్తిగా కలరాక్రింద పరిగణిస్తున్నట్లులేదు.

గ్రామోద్యోగులు

23 తేది శ్రీ పెగడ్రాజు వెంకటరమణయ్య అధ్యక్షతన నెల్లూరులో జరిగిన జిల్లా గ్రామోద్యోగుల అత్యవసర సమావేశంలో; ఫిబ్రవరి 7 తేదినుండి జరుపబోవు ప్రత్యక్షచర్య విషయంలో రాష్ట్రసంఘాన్ని అనుసరించుటకు, వారి నిర్ణయాలను బలపరచుటకు అంగీకరిస్తూ తీర్మానించబడింది.

వివాహం

శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి సోదరుడు; కొత్తపాళెం హోస్టలు నిర్వాహకుడు, ఖరగ్‌పూర్‌ఇండియన్‌రైల్వే (ఢిల్లీలోని పాసిమహరాజ్‌పేట) శ్రీ నేదురుమల్లి వెంకటకృష్ణారెడ్డిగారి తనయ సౌభాగ్యవతి శ్యామలమ్మకు; నరుగొండవాసి, ట్రాంబే అణుపుత్పత్తి కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రజ్ఞుడు శ్రీ గడి రామరెడ్డి ఎం. ఎస్‌సి. కి 16 తేది, వాకాడులోని సేవాక్షేత్రంలో వివాహం జరిగింది. వాకాడన్నా, శ్రీ బాలకృష్ణారెడ్డికి సంబంధమున్నదన్నా పేర్పాట్ల విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదుగదా!

మారిపోతున్న మన కలెక్టరు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ప్రశంస

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఇలా వ్రాస్తున్నారు–

"1921 నుండి మనజిల్లాలో పనిచేసిన కలెక్టర్లు అందరితోను నాకున్న పరిచయాన్నిబట్టి, స్వరాజ్యాన్ని అనుదినము ప్రజానీకానికి జ్ఞప్తికి తేగల్గిన పుద్యోగి శ్రీ రాజగోపాలుగారేనని చెప్పగలను. ఇంతటి అభిమానాన్ని ప్రజలలో చూరగొనగల్గినది గత పలవైపిండ్లనుండి దివాణబహదూర్ శ్రీ రామచంద్రరావు, శ్రీ మలయప్పగారలుమాత్రమే. వీరు మన మండలానికిచ్చిన క్షణము మొదలుకొని జిల్లా సౌభాగ్యానికై అహర్నిశలు పాటుపడ్డారు. దనవంతునికి, నిర్ధనుడికిగల తారతమ్యాన్ని తనకు సంబంధించినంతవరకు మరచిపోయినారు. మామాటను కించిత్తైన లేకుండ, ఎవ్వరిమనస్సు నొప్పించకుండ న్యాయాన్ని పరిపాలించారు. వారినావరించిన ప్రజాదరము, ప్రేమ, అభిమానాలకు సాక్షి – వారికొరకు ఏర్పాటవుతున్న వీడ్కోలు పరంపరలే!

"అరాచకబీజాలు మొలకలెత్తి స్వరాజ్య సంపాదనకన్న వచ్చినరాజ్యాన్ని సంరక్షించుకోవడమే కష్టతరమైనదని అనిఅనుదినము రుజువుపడుతున్న ఈ దినాలలో, జిల్లా స్థాయిలో చట్టబద్ధమైన ప్రవర్తన అమలుపరచడం అందరికి అవసరం. బ్రిటిషుప్రభుత్వం ఎక్కువ సమర్థతతో వదిలిపరచి నిలిపిపోయిన ఈ చెట్టును గత 16 సంవత్సరాలలో ఓట్లకొరకు, కొలదిమంది దుండగీడుల మెప్పుకొరకు, చౌకబారు కృత్రిమప్రతిష్టకొరకు, తాత్కాలిక స్వలాభముకొరకు, మనం కృంగదీయగల్గి దీనావస్థలో మన అసమర్థతను ప్రకటించుకున్నాము. దీటికిమాటికి వున్న తోద్యోగులను కించపరచు దురలవాటు నిప్పుతో చెలగాటముకాగలదు. ఇంతటితో ఆపకుంటే ప్రమాదమగును. అరాచకదేవత తాండవించినతరువాత ముందుందేది మునళ్లపండుగే! స్వరాజ్య గర్భవేదనను అనుభవించని గొడ్రాలు చవతి తల్లులకు ఈ నగ్నసత్యము సులభముగ బోధకముకాదు."

(7వ పేజీ కొరవ)

శ్రీ రాజగోపాల్ ఆవేశంతో ఆంగ్లంలో పుపన్యసిస్తూ (బహిరంగ సభలలో కలెక్టరుగారు ఇదివరకెన్నడూ ఇంగ్లీషులో మాట్లాడలేదు.) అభివృద్ధి కార్యక్రమాలలో కలెక్టరు నిర్వహించవలసినపాత్ర తనను అత్యంతంగా ఆకర్షించినదన్నారు. అధికార పరమార్థం ఒకరికిమేలు చేయుటమేగాని, చెడు తలపెట్టడంకాదని; అధికారి పాలించవలసింది ఫైళ్లనుకాదని,ప్రజలనని, అలాంటప్పుడు ప్రజలు- ప్రజాసమస్యలతో ప్రత్యక్ష అనుభవం లేకుండా వ్యవహరించడం సాధ్యంగాదని; జిల్లాలోని ప్రతి అంగుళము, ప్రతి ఇల్లు చూడగలిగినప్పుడు, అతని ముందుకువచ్చే కాగితం కాగితంగాగాక దాని వెనుక మనిషి ప్రత్యక్షమవుతాడని, అప్పుడు దానిపై జరిగేనిర్ణయం మానవతా నిర్ణయంగా వుండకతప్పదని, తన కాలినడక పర్యటనల పరమార్థం యిదేనని వెలిబుచ్చారు. పంచాయితీరాజ్యంపట్ల తనకు ప్రగాఢ విశ్వాసంవున్నదని, తన 1½ సంవత్సర అనుభవంతర్వాత ఆ విశ్వాసం మరింత దృఢమైనదని అన్నారు. ఈ జిల్లాలో ప్రజలు మంచివారని, నాయకత్వం మంచిదని, సాధించిన ఫలితాలుగూడా ప్రశంసనీయమని శ్రీ రాజగోపాల్ వుద్ఘాటించారు. అచ్చటచ్చటా కొన్నిలోపాలుతప్ప జిల్లాలో పౌరమఖాతాలు చక్కగా పనిచేస్తున్నవన్నారు. తాను మనిషికాకుంటే తప్ప, నెల్లూరుజిల్లాను మరచిపోలేనన్నారు. రాజకీయాలలో ప్రవేశించవలసిందనే శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి సూచనను ప్రస్తావించి; ప్రజాసేవకు అధికారికి, అనధికారికి గూడా సమానావకాశాలున్నవని, తనకు అధికారిగా వుండడమే సంతోషమని, తాను అధికారిగావుండే దేశసేవచేస్తానని శ్రీ రాజగోపాల్ వుద్ఘాటించారు.

—మా. వి.

డాక్టరు మోదీ

నేత్రదాత డాక్టరు మోదీ క్యాంపు తిరుపతిలో 20 తేది ప్రారంభమైంది. వారు 6 వేలమంది రోగులను పరీక్షించారు. వెయ్యిమందికి ఆపరేషన్లు చేశారు. ఈసారి ఈ క్యాంపుకు జనం తిరుపతి బ్రహ్మోత్సవాలకు వచ్చినట్లు వచ్చారు.

డాక్టరు మోదీ తిరుపతిలో ఇంకా ఫిబ్రవరి 2 తేది వరకు వుంటవచ్చు.

జ్యోతిషం

మీ భవిష్యత్తు తెలుసుకోవాలంటే ఎ. పుల్లారెడ్డిగారితో సంప్రదించండి. 24-1-64 నుండి 10-2-64 తేది వరకు మాత్రమే.

అజంతా హోటల్

రూము నెం. 1 వ,

ట్రంకురోడ్డు—నెల్లూరు

కావలి డి॥ ము॥ కోర్టులో

Sc. No. 509 of 1963.

ఇంకొల్లు కోటేశ్వరరావు —వాది.

గుండి కొండయ్య —ప్రతివాది

పై నెంబరు వాదిపేర ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రోనోటుసుబట్టి దావా దాఖలుచేయగా ప్రతివాదికి నోటీసునిమిత్తం 4-2-1964 తేదికి వాయిదావేయబడినది. గనుక ఆక్షేపణలున్న యెడల ఆ రోజున పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను.

—కె. యస్. వి. సుబ్బారావు, అడ్వకేటు.

రివిన్యూ క్రీడోత్సవాలలో రక్షణ నిధి వివాదాంశం

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని మధ్యస్థం!

రివిన్యూ ఉద్యోగుల క్రీడా మహోత్సవాలు ఈ సంవత్సరం మునుపటికంటె చాల పెద్దఎత్తున, కడు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంలో 12 తేది సభ జరిగింది. వి. ఆర్. కాలేజి గ్రౌండ్సులో ఆకాశమంతగా నిర్మింపబడిన విశాలమైన చలువపందిరి వచ్చిన వేలాది ఆహూతులకు చాలలేదు. ఇంతటి ఘనతరమైన ఏర్పాట్లు గావించి, ఈ ఉత్సవాన్ని నిర్వహించిన ప్రాముఖ్యుడు, సజ్జనుడైన నెల్లూరు ఆర్.డి.ఓ. శ్రీ జగదీశ్, వారి సన్నిహిత అనుచరుడైన తాసిల్దారు శ్రీ అల్ పెడ్‌గారలు వచ్చినవారికి స్వాగతం పలికారు.

సభకు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టరు శ్రీ రాజగోపాల్ మాట్లాడుతూ ఎప్పుడూ పైళ్లలో మగ్గే ఉద్యోగులకు ఇలాంటి క్రీడలు చాల అవసరమని చెప్పారు. రక్షణనిధి సేకరణలో ఉద్యోగులు చూపిన శ్రద్ధాసక్తులను ప్రశంసించారు. వృద్ధావస్థ భృతి విషయంలో జిల్లాకు వచ్చిన ఘనతను పేర్కొన్నారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ముచ్చటిస్తూ, రక్షణనిధి సేకరణలో అధికారులకృషి కొనియాడతగినదిగా ఏమీలేదని, ప్రజలే దేశభక్తితో ముందుకువచ్చి యిచ్చారని, కలెక్టరుగారికి జవాబా అన్నట్లుగా చెప్పారు. జిల్లాలో పంటలు సరిగాలేవని, క్షామపరిస్థితులు కనపడుతున్నవని, రివిన్యూ అధికారులు సకాలంలో పైర్లను అజమాయిషీ చేసి, అవసరమైనచోట్ల శిస్తు రెమిషన్లకు సిఫారసు చేయవలసిందిగా కోరారు.

పిమ్మట శ్రీ సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ రక్షణ నిధి విషయంలో ప్రజలు దేశాభిమానంతో విరాళమిచ్చినమాట వాస్తవమేఅయినా, ఇందులో అధికారులకృషి శ్లాఘింపదగినదికాదన్నారు - మధ్యస్థంగా! రివిన్యూఅధికారులున్న శాఖలు సమర్థనీయంగా పనిచేస్తున్నవని వెలిబుచ్చారు. వృద్ధాప్య పెన్షనుల విషయంలో కలెక్టరు కృషి ప్రశంసనీయమైనదని; అనాథలైన వృద్ధులను ఎన్నుకొనుటలో శ్రీ రాజగోపాల్‌కు దైవదత్తమైనశక్తి ఉన్నదేమోననిపిస్తున్నదన్నారు.

కలెక్టరు సతీమణి శ్రీమతి జయలక్ష్మి రాజగోపాల్ క్రీడా విజేతలకు బహుమతులు పంచారు. శ్రీ జగదీశ్ వందన సమర్పణం గావించారు. —మా. వి.

కలెక్టరుకు సహకార సంస్థల సన్మానం

అధికారిగానే దేశసేవ జేయగలనని శ్రీ రాజగోపాల్ ఉద్ఘాటన


నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, నెల్లూరుజిల్లా మార్కెటింగ సొసైటి, టవున్ కన్జూమర్సు స్టోర్సువారు సంయుక్తంగా, బ్యాంకు భవనంలో, అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డిగారిఆధ్వర్యంలో 20 తేది కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్‌కు అపూర్వమైన వీడ్కోలు సన్మానం జరిపారు. ఈ సన్మానసభకు శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డిగారు అధ్యక్షత వహించారు. బ్రహ్మాండమైన మూడు రోజాపూల దండలను శ్రీ వెంకటరెడ్డి, శ్రీ గవ్వల వెంకటసుబ్బారెడ్డిగారలు కలెక్టరుకు వేశారు. అన్ని రంగాలకు చెందిన అధికార అనధికార ముఖ్యులతో బ్యాంకుహాలు కిటకిటలాడింది. అల్పాహారవిందుసేగాక, సభానంతరం బాణసంచాతో శ్రీ వెంకటరెడ్డి ఒకచిన్న 'దీపావళి' గూడాచేసారు. ఏర్పాట్లు, పూలదండలు, ఉపన్యాసాలు, బాణసంచా వేడుకలుచూస్తే, ఇదేదో మర్యాదకొరకు జరిపిన సన్మానంగా కనపడలేదు; హృదయగతమైనఅభిమానం ఈరూపంలో సాక్షాత్కరించి నట్లనిపించింది. బహుశా బొకడిపోల విషయంలో కలెక్టరుగారు సహకారసంస్థలను ప్రోత్సహించడం ఈ హృదయపూర్వక కార్యక్రమానికి కారణం కావచ్చు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి ఆహూతులకు స్వాగతమిచ్చారు. శ్రీ లక్ష్మినరసారెడ్డిగారు మాట్లాడుతూ సహకారసంస్థలు సన్మానించిన కలెక్టరును తానింతవరకు చూడలేదన్నారు. మానవేంద్రరాజా మొదలు 30, 40 మంది కలెక్టర్లను తాను చూడా నని, కాని శ్రీ రాజగోపాల్‌వలె జిల్లా మారుమూలలగూడా ప్రజల ప్రేమాతిశయానికి, గౌరవానికి పాత్రుడైన కలెక్టరు లేడని అన్నారు. శ్రీ రాజగోపాల్ న్యాయంగా, నిర్మొగమోటంగా, ముక్కుసూటిగా పరిపాలన సాగించారని, ప్రస్తుత రాజకీయాలలో ఇది కష్టమైనదేనని, న్యాయానికి రాజకీయాలకు సంబంధం లేదనే భావంతో శ్రీ రాజగోపాల్ నిర్మొగమోటంగా వ్యవహరించగలిగారని అన్నారు. దేశ సేవాసక్తి, ప్రజాసేవాసక్తిగల అధికారి దొరకడం కష్టమని, శ్రీ రాజగోపాల్‌ను ఇంతలోనే బదలీచేయడం జిల్లాకు నష్టమని శ్రీ లక్ష్మినరసారెడ్డి వెలిబుచ్చారు. ఈ సభలో ఇంకో సందర్భంలో మాట్లాడుతూ, శ్రీ లక్ష్మినరసారెడ్డి, డాక్టరు కె. ఎల్. రావువలె రాజకీయాలలో ప్రవేశించవలసిందిగా శ్రీ రాజగోపాల్‌ను కోరారు.

తర్వాత తెలుగు పండితుడు శ్రీ వెంకటరమణశర్మ పద్యప్రశంసలను ఉపన్యాసంతో కలిపి వినిపించారు.

చేనేత సహకారుడు శ్రీ తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, శ్రీ రాజగోపాల్‌ను ప్రజకలెక్టర్ అన్నారు. తమ సహకార సంస్థలకు సంబంధించిన కాగితాలను శ్రీ రాజగోపాల్ ఆమోదించిన దానికంటె ఎంతోముందుగానే పరిష్కరించి తమకు ఆశ్చర్యం కల్గించారన్నారు. శ్రీ రాజగోపాల్ అంటే జిల్లాలోని ప్రతిఒక్కరి హృదయంలో ఆదరణ, సదభిప్రాయం ఏర్పడిన వన్నారు. వివిధ సమస్యల విషయంలో శ్రీ రాజగోపాల్‌గారి సద్భావన, ఆలోచన అన్నిటిలో దేశశ్రేయస్సు, ప్రజాస్వామ్యదృష్టి ప్రాధాన్యం వహించాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అధికారులే కావాలన్నారు.

—6.వ పేజీలో



రివిన్యూ క్రీడోత్సవాలలో విశాలమైన చలువపందిరిక్రింద పోటీలను ఆసక్తితో తిలకిస్తున్న ఆహూతులు (ఫోటో: ఎతిరాజ్)

వినియోగదార్ల సంఘాలు

(మొదటి పేజీతరువాత)

కాని ఉద్యోగులకూ, సహకార సంఘాల మేనేజింగ్ కమిటీలకు ఎప్పుడూ వివాదమే. ఖరీదులుచేయడం, బిల్లులు చెల్లించడం ఆదిగాగల వ్యవహారాలలో ఉద్యోగులు సహకారశాఖ రిజిష్ట్రారుగారి ఆజ్ఞలకోసం నిరీక్షిస్తూ కూర్చుంటారు. మేనేజింగ్‌కమిటీ సభ్యులు తమ నిర్ణయాలను వీరు పాటించితీరాలని పట్టుబట్టుతూ ఉంటారు.

ఈ సంఘాల విక్రయశాలల్లో నియమించిన గుమాస్తాలుకూడా ప్రభుత్వోద్యోగులే. వీరికి సరిగా తూకం వేయడంకూడా రాదు సరికదా, అలా తూకం వేయడంకానీ, త్రాసులోకి ధాన్యంతెచ్చి పోయడంకాని తమ మర్యాదకు లోపమని వీరి విశ్వాసం. మామూలు దుకాణాలలో సరకులు కాగితాల్లో పొట్లాలుకట్టి ఇస్తారు. సంచులలో నింపి ఇస్తారు. ఇక్కడ ఇవన్నీ వినియోగదార్లే చేసుకోవాలి. విక్రయశాలలు తక్కువగా ఉన్నందున ప్రతిశాఖవద్ద, తెరవక ముందు గంటా రెండు గంటల ముందు నుంచి, ముఖ్యంగా నెలారంభంలో, పొడుగాటి "క్యూ"లు ఉంటాయి. గుమాస్తాలు రాగానే, కాచుకొని కూర్చున్నవారికి సరకులు ఇచ్చి త్వరగా పంపుదామనుకోరు. ఒక గంటో, అరగంటో, ముందు తమ లెక్కలు, ఎంట్రీలు చూసుకుంటూ కూర్చుంటారు. ప్రభుత్వ సెలవులన్నీ వీటికి వుంటాయి కాబట్టి సెలవురోజున స్టోరుకుపోయి అవసరమైనవి ఖరీదుచేసుకొనడానికి వీల్లేదు.

మొదటి రోజులలో గుమాస్తాలను, ప్రైవేటు వర్తకుల దుకాణాలనుండి విముక్తులనుచేసి, వారు ఈ సహకార సంఘాలలో చేరేటందుకువీలుగా, వారికి అరువుపై సరకులు యిచ్చే యేర్పాటుచేశారు. అంటే, వేతనంలో కొంత శాతం ప్రభుత్వం ఋణంగా గుమాస్తాకు ఇస్తుంది. కిస్తులవారిగా తరువాత ప్రతినెలా ఈ సొమ్మును రాబట్టుకుంటారు.

ఈ డబ్బుతో సహకార సంఘాలలో వీరు సరుకులు కొనుక్కోవాలని ప్రభుత్వ ఉద్దేశం. కాని జరిగిందేమిటంటే, ఈ సొమ్ము చేతికిరాగానే, గుమాస్తాలలో పలువురు మరొకందుకు వినియోగించుకున్నారు. నలుగురు యిస్తేకాని స్టోర్సులో సరుకు లభ్యంకాదుకాబట్టి స్టోర్సుకు వెళ్ళడమే మానుకున్నారు. ఇది గమనించి ప్రభుత్వం ఈ పథకంలో మార్పుచేసింది. ఇప్పుడు ఋణం, ఆయా గుమాస్తా పేర నేరుగా స్టోర్సుకే అందజేస్తారు. ఇక ఈ మార్పు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో చూడాలి.

ఇక గ్రేటర్ హైదరాబాదుకన్జూమర్సు సొసైటి వ్యవహారం. ఇందులో ఆదిలోనే ముసలం పుట్టింది. దీని మేనేజింగు కమిటీ అనధికార సభ్యులలో ఇద్దరు విసిగి వేసారి రాజీనామాలు ఇచ్చారు. ఈ సంఘాన్ని వ్యవస్థీకృతం చేసి, ఒక త్రోవలో పెట్టుతున్న సమయంలో, అకార్యత నిర్వహించిన డిప్యూటీ రిజిష్ట్రారును బదిలీచేసి, ఎవరో పలుకుబడిగలవారి సిఫార్సుపైన మరొకరిని, దీనికి మేనేజింగ్ డైరెక్టరుగా వేశారు. ఈయనకు సహకార ఉద్యమంలో కాని, వస్తువిక్రయశాలల నిర్వహణలోకాని నమ్మకం ఉన్నట్టు కనపడదు. తనకు ఈ కొత్తపదవిని ఇప్పించినవారి మేలుకోసం, కొన్నిఆరోపణలపై అదివరకుపనిలోనుండి తొలగింపబడిన వారిని మళ్లీ ఉద్యోగంలో వేశారు. ఉత్పత్తి కేంద్రాలనుండి సరకు ఖరీదుచేసే బదులు, నగరంలో కొందరు షావుకార్లవద్దనుంచి సరుకులు తెప్పిస్తున్నారు. పర్చేజింగు కమిటీ ఒకటి ఉన్నప్పటికీ, దాన్నిమాత్రం ఖాతరుచేయడం లేదు. దీనిఫలితంగా, ఈ సంఘస్టోర్సులో అమ్మకం ధరలు ఇతర అంగళ్లకంటే మించివుంటాయి. పైగా ఈమధ్య అసలు అవసరమున్న బియ్యం, నూనెలాంటి సరకులుకూడా లభ్యంకావడంలేదు.

సహకార మంత్రిగారు శ్రద్ధవహించకపోతే ఈ సంఘాలు విఫలంకాక తప్పదు. అది సహకార ఉద్యమానికే గొడ్డలిపెట్టు కాగలదు.

శ్రీ సంజీవయ్య

(మొదటి పేజీతరువాత)

విమ్మస్థాగంతో వున్నత శిఖరాన్నందుకున్న అదృష్ట జాతకుడు శ్రీ సంజీవయ్య. పదవితో ఎదుగుతున్నా పదినరాలను మరచిపోని నిగర్వి శ్రీ సంజీవయ్య. వయసులో చిన్నయినా పరిణతిచెందిన పరిపాలనలో చిరానుభవజ్ఞులైన శ్రీ సంజీవయ్య కేంద్రమంత్రిగా క్రొత్త బాధ్యతలను సునాయాసంగా, సమర్థవంతంగా నిర్వహించగలరు.

శ్రీ సంజీవయ్యకు 'జమీన్‌రైతు' హృదయపూర్వక అభినందనలు.

నెల్లూరులో శ్రీ ఫ్రాంక్లిన్

ఇండో-అమెరికన్ మిత్రమండలి నెల్లూరుశాఖ కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బారావుగారి ఆహ్వానంపై, మద్రాసులోని అమెరికా కాన్సల్ జనరల్ శ్రీ డాక్టరు అల్బర్టు బి. ఫ్రాంక్లిన్‌గారు 18 తేది నెల్లూరుకు విచ్చేసి వి. ఆర్. కాలేజి టౌన్‌హాలులో జరిగిన సభలో అమెరికా–భారత సంబంధాలను గూర్చి కూలంకషంగా అలోచించి అలోచించి మాట్లాడారు. హార్వర్డు విశ్వవిద్యాలయ ఆచార్యులైన శ్రీ అల్బర్టుకు వేరే ఏదైనా విషయం యిచ్చివుంటే బాగుండేదనిపించింది.

నాటకకళా సంఘ ఉపాధ్యక్షుడు, న్యాయవాది శ్రీ సి. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

అనాటి మధ్యాహ్నం శ్రీ రేబాల సుబ్బరామరెడ్డిగారు రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న నర్సరీస్కూలుకు డాక్టర్ ఫ్రాంక్లిన్‌ను ఆహ్వానించి, పిల్లలచేత ముద్దుగొలిపే కార్యక్రమాలు ఏర్పాటుచేసి, అల్పాహార విందు గావించారు. శ్రీ ఫ్రాంక్లిన్ నర్సరీ పిల్లలమధ్య సరదాగా కూర్చొని, తన కెమెరాతోనే ఫోటోతీసి వారిని సంతోషపరచారు.

ధాన్యం పుట్టి రూ. 330

రవాణామీద ఇంత నిర్బంధమున్నా ధాన్యంధరమాత్రం గత సంవత్సరంకంటే ఎక్కువగానేవున్నది. క్రొత్త మొలగొలుకులు పుట్టి రూ 330 ఉన్నది. గత సంవత్సరం ఇదేసమయంలో పుట్టి రూ 300 లు వున్నది.

పాతధాన్యం కొనుగోలులేదు. వర్తకులకు రవాణాసర్టిఫికేట్ లభిస్తేమాత్రం పుట్టి రూ 450 కు తగ్గేట్లులేదు.

చిత్తూరు సబ్‌జడ్జివారి కోర్టులో

O. E. P. No. 33 of 1963. S. C No. 83 of 1961.

వి. రంగారెడ్డి .... —డిక్రీదారుడు.

కొండారెడ్డి వగయిరాలు జెడ్జిమెంటు డెప్టర్లు.

ఇందుమూలముగా తెలియజేయుడం:- యీ క్రింద కనిన సొత్తులు 10-2-64 తేదిన పగలు 11 గంటకు బహిరంగంగా వేలంజరుపబడును. యీలంలో కోరువారు యీలం షరత్తులను పై కోర్టులో తెలుసుకోవచ్చును.

పెదక్కాలు:- చిత్తూరు రి. సబ్ డి. చిత్తూరు తా॥ వింజం గ్రామములో:-

(1) పుంజ పట్టా నెం- 253 కు, సర్వే నె. 93 కు, యు 6-62 ట్లు శిర్వ. రూ 4-6-0 లు ఇందులో వ. యు 6-03½ ట్లు

(2) డిటో సర్వే నె. 121/12 కు, యు 0-16 ట్లు శిర్వ. రూ. 0-3-0 లు ఇందులో వ. యు 0-11 ట్లు

(3) డిటో సర్వే నె. 121/11 కు, యు 0-16 ట్లు శిర్వ. రూ. 0-3-0 లు ఇందులో వ. యు 0-11 ట్లు

(4) డిటో సర్వే నె. 121/14 కు, యు 0-24 ట్లు శిర్వ. రూ. 0-8-0 లు ఇందులో వ. యు 0-16½ ట్లు

—టి. యస్. నరసింహాచారియూర్ - డిక్రీదారు అడ్వకేటు.

పెద్దా జల బాక్టరుకు స్పేరు పార్టులు - ఇతర ట్రాక్టర్లకు గూడా పార్టులు - టైర్లు - ట్యూబులు, యింకా A D V ఎక్విప్‌మెంట్లు — అన్నిటికీ

మహాలక్ష్మి ఏజన్సీస్

ట్రంకురోడ్డు—నెల్లూరు

టెలిఫోన్ : 390.

ఇండ్ల స్థలముల వేలము

* * *

కావలితాలూకా, బోగోలు గ్రామములో శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవాలయమునకు చెందిన బోగోలు గ్రామ సర్వే నెం. 196 రు లోని 6 యకరములు, 54 సెంట్లు భూమిని యిండ్లనివేశ స్థలములకుగాను 78 ప్లాట్లుగా 8-2-64 తేది పగలు 11 గంటలనుండి యీ క్రింద సంతకము చేసిన వారిచే సదరు స్థలము వద్ద నెల్లూరు హిందూమత దేవాదాయ ధర్మాదాయము ల డిపార్టుమెంటు శ్రీ అసిస్టెంటు కమీషనరువారి సమక్షములో బహిరంగముగా యాలము వేయబడును. ప్రతి పాట దారు ప్లాటు 1-కి రూ. 10—00 లు డిపాజిటుచేసి పాటలో పాల్గొనవలెను. మిగత వివరములు: మేనేజింగ్ ట్రస్టీవలన తెలుసుకొనవచ్చును.

మేనేజింగ్‌ట్రస్టీ,

చేవోలు వెంకటసుబ్బానాయుడు.

బోగోలు.

20-1-1964.

శూలహారిణి



పరిణామ శూలలు (శేం) కడుపు నొప్పులకు. వ్యాధిలక్షణము:- గర్భ కోశములో నుః పన్ను ముక యుండును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరుచుట, కడుపు ఉబ్బరము, పుల్లితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. వైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత బోధా పున్న సేవించిన్ననూ బాగుఅగును. అపశేషము అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 20/- రూ. 5/- అడ్వాన్సు పంపాలి.

పి. సుబ్రహ్మణ్యం.

అనుభవ వైద్యశాల,

ఫోన్ : 71. నెల్లూరు-2.

విటా-అశోక

స్త్రీలపాలిట వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - బహిష్టు నొప్పులు - ఋతుబద్ధము - నడుము నొప్పి - నిద్రలేకపోవుట - బలహీనత - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి బాగా శక్తిగా పనిచేయును.

6 డామ్ముల సీసా రూ. 2-50

12 „ రూ. 4-50

సి. ఆర్. గోపాల్,

ఆయుర్వేదకాళ్ళపేట-నెల్లూరు

శివారెడ్డి పద్యాలు

అవినీతి నిర్మూలన

పొలతనమ్ము పిర్చిపోరల్లు వింటుంటె,
ప్రతిది చదువుతుంటె పత్రికల్లొ
అడపదడప, మాకు అనాటి జగంబ్బు
ప్రభువు జ్ఞప్తికొచ్చు ప్రతిదినమ్ము.

నింగిపైకిబాణ సిచ్చెస్తు వేస్తుంది
యేతమెత్తుతుంది లోతుదెలిసి
సాంప్రదమునకు, కత్తిసాముగావిస్తుంది
నెహ్రు గవర్నమెంటు నేలవిడిచి!

నీవు నేను నిప్పు నీళ్ల బుట్టకముందు
అంటకంటెమొదట అదిలోనె
బ్రహ్మ సృష్టిజేసి బంపించె అవినీతి
నెవరితరము దాన్ని వెళ్లనంప!

ఇంగలాండు, రష్య, యూరప్పు దేశాల్లొ
అపర స్వర్గమైన అమెరికాలొ
అన్నిఅంతముల్లొ అవినీతిప్రాకింది
యొగబడింది దీని కొగపనేల?

ప్రభువు క్రీస్తువల్ల, ప్రత్యక్షదైవమ్ము
బుద్ధదేవువల్ల, యుద్ధచరితు
గాంధితాతవల్ల గాలేదు యవినీతి
మంటగల్ప యింక మంత్రులెంత?

కండ్లు రాలు మెదడు, గుండెకాయ శిరస్సు
కాళ్లు చేతు లెన్నొ కాయమునకు
అలొచించిచూస్తె అవినీతి దేహంలొ
భాగమేదవుల్ల జాడలేదు!

పగలు రాత్రి, మిణ్ణు మన్నమ్ము, అవినీతి
నీతి, కలిమి లేమి, భూతలమ్ము -
యూది రాదరమ్మి యూసృష్టి ద్వంద మ్ము
వొకటినొకటి బాసి వుండలేవు.

ఊతవెరిశెయుంది పున్నపుడొగ్గాన్ని
పట్టి పురిదియుంది ప్రభువులార!
అమరజీవి నేను అవినీతి నాపేరు
నన్ను రూపుమాపె నరుడుబుట్ట!

రైతుకూలీ గలాట

కూలిరైతుమధ్య కొట్లాటపోట్లాట
యేడజూడబోయిన యేగులాట
కుమ్ములాటుమ్మ, కంకికొడవళ్ల పుచ్చార
ఎత్తుకెండపోత ఎప్పుడింతె!

రైతుకూలి సామరస్యమ్ము చెడగొట్టి
రెచ్చగొట్టియింట్లొ చిచ్చుపెట్టి
చాటుమాటుజేరి చప్పట్లుచరుతుంది
దీనిఎత్తువరుగు సిగ్గుకమత!

రైతులేకపోతె రామరాజ్యములేదు
కూలిలేకపోతె కొంతచెప్ప
పుడమిలేక మైతె పునరక్షేత్రాలు
పాడుబడ్డబీళ్ల పసిడిబండు.

పట్టిగడ్డి (ఇనుమడుగు)

అడిగి పట్టిగడ్డి అపుడొకసీజన్లొ
ముగమువిద్దెగించి మొట్టమొదట
మనసుమార్చుకొని మంజారుచేశాడు
తిరిగి, పుత్తడుగ్గ తెచ్చుకొన్న!

రామన్నపాలెం

ఇల్లులేకయుండు యిబ్బందివచ్చేను
కలతబొందనేల కలపకొంటు
ఆశయుండుబోయి అభ్యంతరములేదు
దుప్పుడు గోతులయ్యె దొర్లరాక!

పోస్టాఫీసు

మాదిపల్లెటూరు మా పూళ్లొ బోస్తుంది
జాబురాసైపోరు జవాబ్ రాదు
ముద్దపర్తి ఐన్ను మాటెయ్యాలాపట్టి
షిక్షప్పైను దాని తీపుజరుము!

లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

కాడుకుని వున్నాడు. కాని, -ఈలోగా ఒక ప్రత్యేయం అట్టి తరుణం ఇజ్రాయిల్ కే లభించింది. ఫ్రాన్సు, బ్రిటన్ రాజ్యాలతో కలిసి సూయజ్ పైబడి, ఇజ్రాయిల్ తన పగ సాధించి, అశోకాన్ని వెళ్ళగక్కెసింది. అందువలనకూడా, నాజర్ మరింత రెచ్చిపోయి వున్నాడు. ఈ తరుణాన్ని ఆయన విడువడు.

ఇటువంటి విషమ పరిస్థితిలో, ఇజ్రాయిల్ రాజ్యాన్ని నిస్సహాయంగా వదలిన అమెరికన్ ప్రభుత్వం ఒక్కక్షణం నిల్వలేదని నమ్మండి. యూదుల ప్రభావం అక్కడ మిక్కుటం. ఇజ్రాయిల్ సమస్య అమెరికన్లకు 'దేశీయ' సమస్య, విదేశాంగ నీతిలో భాగంకాదు!

ఆ రబ్బులను అదరించక విడిచితే రష్యాను ఆక్షేపించడానికి ఎర్రదైనా సిద్ధంగా కూర్చున్నది. రష్యాలో యూదుల మీద కొంతదూరకు సూక్ష్మంగా కలిగినట్లు వినికిడిగా వున్నప్పటికీ, ఇజ్రాయిల్ సోషలిజాన్ని, మళ్ళీ మాట్లాడితే ఒక రకమైన కమ్యూనిజాన్ని అద్భుతంగా సాధించిన సీమగనక, దానిమీద రష్యన్లకేమీ ద్వేషంలేదు. ఎర్రబడివారిని నిర్దాక్షిణ్యంగా అణిచే అరబ్బీ రాజ్యాధినేతలమీద క్రోధం వున్నా, అంతర్జాతీయ రాజకీయాలకోసం, ఆ క్రోధాన్ని దిగమ్రింగి, రష్యన్లు అరబ్బీలను బలపరుస్తున్నారు!

ఇటువంటప్పుడు, మేమింతకుముందు సూచించినట్లుగానే, పెద్దలు బుద్ధిమంతులై సంధరించకపోతే, ఈ ప్రాంతానికి శాంతి స్వప్నమే అవుతుంది. అందుచేత మనం ప్రార్థనచేస్తాం: 'యహోవా-అల్లా తేరే నామ్! సబ్‌కో సన్మతి దే భగవాన్!'

• • •

ఇక పనామాకాల్వకు పోదాంపదండి. క్యూబా సమీపానవున్నదీ పనామా. ఇటు పసిఫిక్ మహాసముద్రాన్ని అటు కారిబ్బియన్ సముద్రాన్ని ఇది కల్పుతున్నది. కారిబ్బియన్ సముద్రంలో వున్నది క్యూబా. ఆ సముద్రంలో శేదిన మంటలను బుద్ధిమంతులైన పెద్దలు ఆర్పుకుని, ప్రపంచానికి శాంతి భిక్షము పెట్టినారు. అందుకు వారిని ప్రేరేపించిన లోకమాన్య బెర్ట్రాండ్ రస్సెల్ మహనీయునికి మనం 'అంజలిఘటించక' తప్పదు. ఇదంతా పాఠకులెరిగియేవున్నారు.

ఇప్పుడాకస్మికంగా పనామా కాల్వ 'మండింది'. దీని చరిత్ర తెలియనివారికి ఇది ఆకస్మికమైన సంఘటన. తెలిసినవారు దీనికి ఆశ్చర్యపడడంలేదు. అమెరికాలో పలుకుబడిగలవారు వెలిగించగల ప్రజాభిప్రాయం అబ్రహాం లింకన్, రూజ్‌వెల్ట్, కెన్నడీ, జాన్సన్‌వంటి అధ్యక్ష మహోదయులకు కలిసిరానందున, ఎప్పటికప్పుడు ఇటువంటి చిక్కులేర్పడుతున్నవి. ముందుగా చెబితే వినరు, హెచ్చరికలు పెడచెవిని బడతవి – కొంప అంటుకున్నప్పుడు పైర్‌బ్రిగేడ్‌ను పిలుస్తారు. ఆ బ్రిగేడ్లకు కెప్టెన్లుగా అమెరికా అధ్యక్షులు సంచరించవలెను. అమెరికన్ రాజ్యాంగంలో విప్లవకరమైన మార్పు తెచ్చి, అధ్యక్షమండలికి అడ్డంకులు తొలగిస్తేగాని, అమెరికా ప్రతిష్ఠ లోకంలో ప్రకాశమానం కాదని ప్రాజ్ఞులిప్పుడే గ్రహిస్తున్నారు. పనామా సంఘటన అందుకు విశేషంగా ఉపకరిస్తుంది.

కొలంబియా రాజ్యంక్రింద సామంత స్థాయిలో వుండిన పనామా స్వతంత్రం కావడానికి అమెరికా సాయం లభించింది. అందువలన, అడిగీ అడగకమునుపే, కారిబ్బియన్ - పసిఫిక్ సముద్రాలను కల్పడానికి ఒక 10 మైళ్ళ వైశాల్యంగల ప్రాంతాన్ని పనామావారు అమెరికన్లకు కాల్వ త్రవ్వడానికిచ్చారు. 1903 లో ఆ అగ్రిమెంటు జరిగింది. దాని ప్రకారం 'తన స్వంత ప్రాంతమైనట్లుగా, శాశ్వతంగా, అమెరికా ఆ ప్రాంతంలో అన్ని హక్కులను, అధికారాలను కలిగివుంటుంది.' దరిమిలాన, ఈ 30 ఏండ్లుగా, పనామావారు ఆ అగ్రిమెంటును మార్పుచేయవలెనని కోరుతునేవున్నారు. దానికి ఫలితంగా జరిగిందేమంటే 1955 లో సంవత్సరానికిచ్చే కవులుమొత్తం (రాయల్టీ మొత్తరు అనుకోండి) లక్షడిల్లర డాలర్ల మొదలుకొని రెండులక్షలడిల్లర డాలర్లవరకు పెరిగింది. 1960 లో, ఐసెన్‌హోవర్ హయాంలో అమెరికన్ పతాకలో కలిపి పనామాపతాక ఆ ప్రాంతంలో ఎగరవచ్చుననే ఉత్తరువు పుట్టింది.

ఇప్పుడు పనామావారు కాల్వను జాతీయం లేక అంతర్జాతీయం చేయమంటున్నారు. కాని, అమెరికన్లు సరసంగా వర్తించి, రాయల్టీ అధికం చేస్తే, అమెరికా వాత్సల్యాన్ని పనామావారు విడనాడరు.

పతాకలెగరవేసేటప్పుడు ఇటీవల ఆ కాల్వప్రాంతంలో అమెరికన్, పనామా విద్యార్థులకు మధ్య పెద్ద జగడం వచ్చింది. దానితో, లోగడ ఒకరిమీద ఒకరికి బాధియంగా వుంటూవచ్చిన అక్కసులన్నీ పైకి ఉబికి వచ్చినవి. ఒక చిన్న స్థానికమైన 'పిల్లవాండ్ల జగడం' అంతర్జాతీయ కలహమైపోయింది.

1903 అగ్రిమెంటు రద్దయిపోయి, క్రొత్త అగ్రిమెంటును, అఖండ అమెరికా రాజ్యాల సంస్థ సాయంతో, వ్రాసుకుంటే, సరిపోతుంది.

పనామా గొడవలో క్యూబా నియంతయైన ఫిడెల్ కాస్ట్రో కలిగించుకుని, తనవారిని, పనామాలో రెచ్చగొట్టడానికి వినియోగిందాడని అమెరికన్లు ఆరోపించారు. పనామా అధికార్లూ, కాస్ట్రోబృందం కొంతకొంత కృషిచేస్తూవున్నట్లు, తామనుమానించినట్లే అంగీకరించారు. కాస్ట్రో 'అపరాధి' అనప్పటికీ, ఓంతవ్యంకాని అపరాధం మాత్రం కాదు. అమెరికన్లు ఔదార్యంతో కాస్ట్రో పట్ల ప్రవర్తించనపుడు, కాస్ట్రో చేతికి సమయం దొరికినపుడు విడుస్తాడా? పెద్దలవద్దనే గదా ఇటువంటి పాఠాలు కాస్ట్రోగానీ మరొకరుగానీ నేర్చుకునేది?

• • •

ఇక, సముద్రాంతరమందు, ఖండాంతరమందు ఆ మూలగల జాంజిబారుకు పదండి. ఇదీ, ప్రక్కనున్న పెంబా కలిసి బ్రిటిష్‌వారి పెత్తనంనుండి 1963 డిసెంబర్ మాసంలో విముక్తిని పొందినది. హిందూ మహాసముద్రంలో ఇది అనువైన ప్రదేశం.

ఈ సీమలో అరబ్బులకు, ఆఫ్రికన్లకు పడిరాదు. అరబ్బీపార్టీకి స్వరాజ్యాధికారం అందినది. ఆఫ్రికన్లు తిరగబడి తమ పార్టీని నెగ్గించినారు. మొన్న జరిగిన విప్లవ సారాంశమది.

ఈ విప్లవకారులపార్టీ క్యూబావారికీ, ఎర్రచైనావారికీ, అదివరకు రష్యావారికీ సన్నిహితంగా వుంటున్నదని వినికిడి. అందువలన మొన్నటి విప్లవంలో ఈ శక్తులన్నీ యెంతోకొంత తోడ్పడినవని ఆరోపించేవారు లేకపోలేదు.

ఈ సీమ తూర్పు ఆఫ్రికాలో వున్నది. దీనిప్రక్కనున్న కీన్యా, యుగాండా సీమలు ఈ విప్లవకారులు స్థాపించిన రాజ్యాన్ని గుర్తించినారు. గద్దెదిగిపోయిన సుల్తాన్, బ్రిటనీ మొదలైనవారికి ఆశ్రయం ఆ సీమలలో లభ్యంకాలేదు. టాంగన్యికా సీమలో ఆశ్రయం సుల్తాన్ వగైరాలకు లభించినది. దీని పరిణామమెట్లుండునో చూడవలసియున్నది.

ఎప్పటికైనా కీన్యా, యుగాండా, టాంగన్యికా, జాంజిబార్ సీమలుకలసి ఉమ్మడి విషయములను సాధించుటకై ఒక సమాఖ్యను సాధించుకొనుటకు ప్రయత్నించడం మంచిదనే అభిప్రాయం ప్రబలివుండిన పరిస్థితిలో, జాంజిబార్‌లో జరిగిన నూత్న విప్లవ ప్రభావ మెట్లుండునో గమనించవలసియున్నది.

అల్పసంఖ్యాకులైన అరబ్బులను తలదన్ని ఎగబ్రాకిన అధికసంఖ్యాక ఆఫ్రికన్ల దర్పమునుగూర్చి అరబ్బీమైన ఆఫ్రికా సీమ ఈజిప్టులో ఎట్టి అభిప్రాయం కలిగిందో? నాజర్ ఈ విషయంలో అధికంగా మాట్లాడితే ఆఫ్రికాలో తన పలుకుబడి వ్యాపించవలెననే పథకానికి దెబ్బతగులుతుంది. ఆఫ్రికన్లకు ప్రయుక్తవ మతంకంటె ఇస్లాం అనేకవిధాల శ్రేష్ఠమైనదని రుజువుచేసే ప్రచారాలు ఆఫ్రికాలో అనేకచోట్ల లోగడ అరంభమైన సంగతి పాఠకులెరుగుదురు గదా?

ఎట్లయితే నేమి, ఈ జాంజిబార్ విప్లవం ఆఫ్రికాలో మళ్ళీ ఒక పెద్దకదలికను తెచ్చింది.

కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

పాల్ శ్రీ బోంపే వ్రాసిన "The Problem of good" అనే పుస్తకాన్ని ప్రకటించారు. అయితే ఆ పుస్తకంస్థాయి అక్కడివాళ్ళకే అర్థమయ్యేటోరటిలో లేనందువల్ల విదేశపత్రికలకే సమీక్షార్థం పంపారుకానీ, మనపత్రికలవాళ్ళకు ఇంకా పంపలేదు. ఈ ప్రచురణశాఖను విస్తరింపచేయడానికని శ్రీయుతులు కె. వి. రమణారెడ్డి, మాధవరావు, పట్టాభిరామరెడ్డిగారలతో ఒక కమిటీనికూడా వేశారు. ప్రతి సంవత్సరం ఎవరినోఒకరిని ఒక ప్రముఖ విద్యావేత్తను కావలికిరావించి, ఉపన్యాసాలిప్పించి, వాటిని పుస్తకరూపంలో వెలువరించాలనే పథకం తయారుచేస్తున్నారట. అబ్బా! ఇవన్నీ జరిగే కలలేనా? ఏ విశ్వవిద్యాలయ స్థాయిలోనో జరుగవలసిన పనులు ఇవన్నీ: ఒక కళాశాల ఈ కలలు గనడం సాహసమే! కేంద్రప్రభుత్వము వారుకూడా ప్రాంతీయభాషలలో పాఠ్యగ్రంథాలు వందలు వచ్చేందుకు తగు ప్రోత్సాహమివ్వాలనుకుంటున్న ఈ తరుణంలో కావలికాలేజీప్రయత్నం శ్లాఘనీయమైంది. విశ్వోదయమో కాదోగాని, విద్యోదయమాత్రంగానైనా కావలికాలేజి వృద్ధిజెందితేచాలు.

వేణుగోపాలరెడ్డి

(5వ పేజీతరువాయి)

ప్రయివేటు కంపెనీలో నెలకు రు. 6,000 (1116 డాలర్లు) వేతనంమీద పనిచేస్తూ, మూడునెలల శెలవుపై స్వస్థానంవచ్చారు. వారు తిరుగా అమెరికా పోగలరట.

—మా. గూ. వి.

పంచాంగం

విరామం

1964 జూలై నెల 6 తేది వరకు కాలసర్పదోష కాలము. ఇట్టి దేశములు ధీరాదులకు హేతువు.

ముహూర్తములు

జనవరి 29, 30, 31 తేదీలు వైవాహిక ముహూర్తములు.

జనవరి తిథులు

25 శని	ఏకాదశి	మ. 12-38 గ.వ.
26 ఆది	ద్వాదశి	ఉ. 10-11 గ.వ.
27 సోమ	త్రయోదశి	ఉ. 7-55 గ.వ.
	చతుర్దశి	తె. 5-49 గ.వ.
28 మంగళ	పూర్ణిమ	రా. 4-13 గ.వ.
29 బుధ	బహుళ పాడ్యమి	రా. 3-03 గ.వ.
30 గురు	విదియ	రా. 2-22 గ.వ.
31 శుక్ర	తదియ	రా. 2-11 గ.వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

చిత్రజగత్

మా మద్రాసు సినీవిలేఖరి 'శారద'

★ రఘురామయ్యకు తెనాలి సన్మానం
★ ఫిలిం జర్నలిస్టులు: రఘురామయ్య
★ సెన్సార్ 'ఆత్మబలాన్ని' చూచిందా?

రఘురామయ్యకు సన్మానం

ఈలపాట రఘురామయ్యకు తెనాలిలో మునిసిపల్ శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన ఈనెల 3 తేదీన ఘనంగా సన్మానం జరిగింది. రెండోతేది సాయంకాలమే తనతోపాటు శ్రీ రఘురామయ్య మద్రాసు పత్రికా ప్రతినిధులనుకూడా తోడ్కొనివెళ్ళారు. తెనాలి స్టేషన్‌లో మెయిలు ఆగగానే పురప్రముఖులు రఘురామయ్యగారిని పుష్పమాలాలంకృతులనుచేసి విడిదికి తీసుకువెళ్ళారు.

ఆనాటి ఉదయం స్థానిక 'నాట్యాలయ' వారు శ్రీ ఆలపాటి అధ్యక్షతన రఘురామయ్యను సన్మానించారు.

ఆ మధ్యాహ్నం రెండు గంటలకు అందంగా పూలతో అలంకరించబడిన కారుపై శ్రీ రఘురామయ్యను పురవీధుల వెంట ఊరేగించి, అయిదు గంటలకు నాగకళామందిర్‌కు చేరారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ తవ్వా శ్రీరాములు కార్యక్రమాన్ని నడిపారు. అనేక నాటకసంస్థలవారు రఘురామయ్యకు సన్మాన పత్రములు సమర్పించారు. ఆయనను తొలిసారిగా రంగస్థల మెక్కించిన శ్రీ యడవల్లి సూర్యనారాయణగారి కుమారుడుకూడా రఘురామయ్యను పుష్పమాలాలంకృతులను చేశారు.

తనకు చదువునందు శ్రద్ధలేక సుద్దపల్లి గ్రామంలో తిరుగుతుండగా, కృష్ణయ్యగారు (వీరుకూడా వేదికపై ఆసీనులైనారు) కీ. శే. యడవల్లి సూర్యనారాయణగారికి పరిచయంచేశారని, వారు 'రామదాసు'లో రఘురాముడు పాత్రను తనకిచ్చి అభినయింపజేశారని, ఆ నాటకం మద్రాసులో వేసినప్పుడు కీ. శే. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు చూచి, నిజంగా రఘురాముడుగానే ఉన్నాడని, తన పేరును రఘురామయ్యగా మార్చారని, తన అసలు పేరు వెంకటసుబ్బయ్య అని చిన్ననాటి ముచ్చట్లు చెప్పారు. మద్రాసు పత్రికాప్రతినిధుల తరఫున శ్రీ వి. ఎ. కె. రంగారావు ప్రసంగించారు.

'ఆఫ్ట' విందు:

తెలుగు ఫిలిం జర్నలిజంలో ఒక అపూర్వ సంఘటనను సృష్టించారు రఘురామయ్య. మన ప్రాంతాల్లో నటీనటులకు ఏ సన్మానాలు జరిగినా, విశేషాలు జరిగినా అక్కడనుంచి వార్తవచ్చేవరకూ, ఇక్కడి పత్రికల వారెవ్వరికీ తెలియదు. రఘురామయ్య క్రొత్త సాంప్రదాయాన్ని సృష్టించారు-తమవెంట పత్రికా ప్రతినిధులను ఆహ్వానించటంలో! దానికి అభినందనపూర్వంగా ఆయన గౌరవార్థం ఆంధ్ర ఫిలిం జర్నలిస్ట్స్ ఎసోసియేషన్ వారు ఈనెల 21 తేది సాయంకాలం న్యూవుడ్‌లాండ్స్ హోటల్లో టీపార్టీ చేశారు.

సెన్సార్‌కు నిబంధనలున్నాయా?

ఫిలిం సెన్సారింగ్ విధానం ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి పొంతనే లేకుండా ఉంది. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఉంటున్నదని కేంద్ర ప్రభుత్వంవారు సెంట్రల్ సెన్సార్‌బోర్డును స్థాపించారు. కాబట్టి అన్ని కేంద్రాలలోనూ నిబంధనలు ఒకటిగానే ఉండాలి. కాని బొంబాయి చిత్రాలలోని విధానాలను, మద్రాసు చిత్రాలలోని విధానాలను చూస్తుంటే సెంట్రల్ సెన్సార్ బోర్డుకు అర్థం వున్నదా అనిపిస్తుంది.

తెలుగు చిత్రాల్లో వెకిలికౌగిలింతలైనా, పాటల్లో ద్వంద్వార్థంవచ్చే పదం ఒక్కటివున్నా కటిచేసే మద్రాసు సెన్సారువారు ఇటీవల విడుదలైన 'ఆత్మబలం' చిత్రాన్ని చూచే సర్టిఫికేట్ ఇచ్చారా అనిపించింది. ఆ చిత్రంలోని నాగేశ్వరరావు, సరోజాదేవిల కౌగలింతలు చూస్తున్న ప్రేక్షకులు థియేటర్లో ఈలలువేసి గోలకూడాచేస్తున్నారు. ఈ చిత్రం హైదరాబాద్‌లో ఆంధ్ర మంత్రివర్యులకుకూడా ప్రదర్శించబడిందని తెలిసింది. వారిలో ఏ భావనలుకలిగినవో మరి!

ఇదంతా చూస్తుంటే సెన్సారు నిబంధనలను సడలించవలసిన అవసరం ఉందేమోననిపిస్తుంది!

ప్రశ్నోత్తరావళి

యల్. వెంకటరావు, నెల్లూరు.

ప్ర: మణి (సీతారామ కళ్యాణం), స్వర్ణ (అనుబంధాలు), గీతాంజలి (కలవారి కోడలు) ఈ ముగ్గురూ ఒకరేనా లేక వేరు వేరా? వేరైతే వీరు అక్కచెల్లెండ్రా?

జ: మణి పేరునే గీతాంజలిగా మార్చుకుంది. మణి, స్వర్ణ అక్కచెల్లెళ్లు.

పద్మనాభం, ఇనమడుగు.

ప్ర: 'తోబుట్టువులు'లో "శ్రీమతి సావిత్రి దేవిగారికి నా కృతజ్ఞత" అని వర్ణకులచెప్పారే, ప్రత్యేకంగా ఆమెకు చెప్పవలసినకారణం?

జ: అవిడ పూర్తి సహకారమున్నదికాబట్టే పూర్తిచేయగలిగానాయన. కనీసం కృతజ్ఞతఅయినా తెలియచేయవద్దూ!

కె. ప్రమీల, వరకవిపూడి.

ప్ర: కలరుఫిల్ములను ప్రెస్‌తో టచ్‌చేస్తారా లేక ఫొటోగ్రఫీద్వారా?

జ: సెట్లో షూట్ చేసేటప్పుడే కలరు ఫిలింతో తీస్తారు. బ్రష్‌తో టచ్‌చేసే పద్ధతి పురాతనకాలంనాటి విషయం. ఇప్పుడాపద్ధతినెవరూ అవలంబించరు.

ఎ. శ్రీనివాసబాబురావు.

ప్ర: 'తోబుట్టువులు'చిత్రంలో చూపేది, తిరుపతి పార్వతమ్మఆస్తి తీసుకున్నతర్వాత వాళ్ళు బ్రతికివున్నారా? లేక మరణించారా? వాళ్ళపరిస్థితి ఏమిటి?

జ: అచిత్రాన్ని ఇటీవలనేచూశాను. తెలుగు చిత్రాలకు ఎంతటిదుస్థితి ప్రాప్తించిందా అనిపించింది. మీరు అడిగినట్లు గానే నేనూ నా మనస్సును ప్రశ్నించుకొని, డైరెక్టరుగారి 'ప్రతిభ'కు అబ్బెరుపొందాను.

పి. వరదరాజు, వెంకటగిరి.

ప్ర: అందరుతారలవలె కృష్ణకుమారి అభ్యర్థయిజామెంట్లకు, క్యాలండరులకు తన ఫొటోలు యివ్వనట్లులేదు. కారణం?

జ: అకంపెనీలవాళ్ళకు కృష్ణకుమారిపైన గ్లామర్ లేదేమో!

యం.డి.కె. ఆనంద్, గూడూరు.

ప్ర: నటి జమునకు వివాహమైనదా?

జ: ఏం! కాకపోతే మీకువచ్చిన నష్టమేమిటి?

యం. ఏ. బషీర్, ఆత్మకూరు.

ప్ర: జగపతివారి 'ఆత్మబలం'చిత్రంపై మీ అభిప్రాయం తెలుపండి.

జ: 'ఆత్మబలం'చిత్రాన్ని ఆత్మబలంతో, ఆత్మనిగ్రహంతో చూడాలి! ఆ చిత్రం చూచినతర్వాత నాకు కలిగిన అభిప్రాయం యిదే!

యస్. కరీం, సూళ్లూరుపేట.

ప్ర: సినిమాలలో చేరాలంటే కులగోత్రాలు అవసరమా? అనవసరమా?

జ: అదృష్టం అవసరం.

యం. వై. రావు, జన్నవాడ.

ప్ర: విజయావారి 'మాయాబజారు' లో చిన్నశశిరేఖగా నటించినామె, 'పెంచిన ప్రేమ'లో హరనాథ్‌ప్రక్కన నటించిన సరస్వతియేనా?

జ: 'మాయాబజారు'లో సరస్వతి వేరు.

> **ప్రశ్నలను**
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
> "శారద"
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
> మద్రాసు-33.

టి. సురేష్, నెల్లూరు.

ప్ర: రేలంగి వెంకట్రామయ్య, ఏ. నాగేశ్వరరావుగార్లలో వయస్సులో ఎవరు పెద్దవారు?

జ: రేలంగి.

షేక్ ఖాదర్ బాష, గూడూరు.

ప్ర: 'నర్తనశాల'చిత్రంలో కీచకునికి, భీమునికి మల్లయుద్ధంజరుగుతున్నట్లు దూరముగా చూపినపుడు వేరేవారిని, దగ్గరగాచూపినపుడు రంగారావు, రాజగోపాల్ లనుచూపారు. వీరికి మల్లయుద్ధంరాదా?

జ: అసలు వారిద్దరూ మల్లయుద్ధంచేస్తే మరునాటి కాల్‌షీట్‌కు హాజరయ్యేవారెవరు?

జి. ఏ. రాఘవులు, సిద్ధిపురం.

ప్ర: శుభోదయావారి 'వారసత్వం' విడుదల ఎప్పుడు?

జ: 'వారసత్వం' డిస్ట్రిబ్యూషన్ పేచీలో పడింది. ఎప్పటికి ముక్తికలుగుతుందో చెప్పలేనిపరిస్థితి.

పి. అంజనేయప్రభు, నెల్లూరు.

ప్ర: పౌరాణిక, సాంఘికచిత్రాలలో నటించుటలో రామారావు, నాగేశ్వరరావు లలో ఎవరు ప్రముఖులుగానున్నారు?

జ: పౌరాణికచిత్రాలలో రామారావుదే పైచేయిగా వుంటోంది.

యద్దనపూడి సురేష్, నెల్లూరు.

ప్ర: బాక్సాఫీస్‌హిట్ నటులుండి, ఉత్తమ టెక్నీషియన్స్ చే నిర్మించబడిన ఒక చిత్రం బాగలేకపోయినా దానిని కళాఖండమని, క్లాస్ పిక్చర్ అని అంటున్నారు. అసలు క్లాస్‌పిక్చర్ ఖండవలసిన లక్షణాలేవి?

జ: మీరెవరినిదృష్టిలోపెట్టుకొని ఈప్రశ్న అడుగుతున్నారో నాకుతెలుసు. తెలుగులో 'కళాఖండం' అనదగ్గచిత్రాలను వేళ్ళపైనే లెక్కించవచ్చు. కొంతమంది కళాఖండములనే నిర్మిస్తారని పేరు వస్తుంది. వారుఏదితీసినా కళాఖండమనటం జనానికి కూడా పరిపాటి అయింది. 'క్లాస్'పిక్చరుకు నిర్వచనం చెప్పాలంటే 'మాస్'పిక్చర్ కానిదిఅనే చెప్పుకోవాలి.

టి. సుందరంనాయుడు, నెల్లూరు.

ప్ర: గౌరీప్రొడక్షన్స్‌వారు 'బంగారు తిమ్మరాజు' అనుచిత్రాన్ని నిర్మిస్తున్నారని విన్నాము. కాని ఈమధ్య ఒకపత్రికలో గౌరీప్రొడక్షన్స్‌వారు 'వెంకటేశ్వర పూజామహిమ' అనేచిత్రాన్ని నిర్మిస్తున్నట్లుచదివాము. పై రెండుచిత్రాలను ఒకేసంస్థ నిర్మిస్తున్నదా?

జ: లేదు. రెండూ ఒకటే. 'బంగారు తిమ్మరాజు' అను 'శ్రీ వెంకటేశ్వర పూజా మహిమ'.

నీలకంఠం శేఖర్, కవిగిరి.

ప్ర: రఘురామయ్య ఏ కేష్టు? అతనునటించిన తొలిచిత్రమేది?

జ: రఘురామయ్య యాదవకులస్థులు. తొలిచిత్రం 'గొల్లభామ' అనుకుంటాను.

పి. అమరేంద్ర, గూడూరు.

ప్ర: లలితాశివజ్యోతివారి 'శకుంతల' చిత్రంలో హీరో రామారావా, నాగేశ్వరరావా?

జ: ఇంకా నిర్ణయంకాలేదు. రామారావు దుష్యంతుడుగా రాజ్యంపిక్చర్స్‌వారి చిత్రంలో నటించబోతున్నారు. లలిత శివజ్యోతిలోకూడా ఆయనే వుండటం అసంభవం.

వి.వి. చలమయ్య, ముత్తుకూరు.

ప్ర: వసుమతీపిక్చర్స్ అను సంస్థ ఒక తెలుగుచిత్రాన్ని విడుదలచేయుచున్నారట నిజమేనా? అచిత్రంలో హీరో హీరోయిన్లెవరు?

జ: జగ్గయ్య, జమున హీరోహీరోయిన్లుగా, టి. ఎస్. రామారావు దర్శకత్వాన అచిత్రం దాదాపు రెండురీళ్ళపైగా షూటింగ్‌జరిగింది.

పి. రవిశంకర్, నెల్లూరు.

ప్ర: 'పూజాఫలము'లో అతవాళ్ళనుచూచి భయపడే నాగేశ్వరరావు ముగ్గురు అమ్మాయిలను ఎలాప్రేమించగలిగాడు?

జ: అది ఆయన పూజాఫలం.

యస్. రాజారామరెడ్డి, మెట్టు.

ప్ర: ఎన్. టి. రామారావు, శ్రీమతి సావిత్రి గార్ల అడ్రసులు తెలిపెదరా?

జ: అడ్రసు ఇవ్వగలనుగాని, ఆ తర్వాత మీరు వారికి ఉత్తరాలు వ్రాయటం, వారు సమాధానాలు వ్రాయలేకపోవటము, ఎందుకు వ్రాయలేదు? వారికి గర్వమా? అని మీరు మళ్ళీ నాకు వ్రాయటం...ఇదంతా ఒక విషవలయము! కాబట్టి...

డి.వి. సుబ్బారావు, ముత్తుకూరు.

ప్ర: రూప్నివారి 'జన్మహక్కు'కు యింకా విడుదలయ్యేహక్కు రాలేదాంటే?

జ: అచిత్రాన్నిగురించి నేను విచారించిందిదా ఆ చిత్రంతాలూకు వ్యక్తులు సవ్యంగా అర్థంకాకపోలేక, నామీద అభాండాలు వేస్తున్నారు. కాబట్టి ఆ విషయం మనం మరచిపోవటం మంచిది.

యస్. అజీజ్, ముత్తుకూరు.

ప్ర: రాజ్యలక్ష్మివారి 'అభిజ్ఞానశాకుంతలం', లలితాశివజ్యోతివారి 'రహస్యం', అరుణాచలంస్టుడియోస్‌వారి 'స్త్రీ' చిత్రాలకు మాటలకవి ఒకరేనా?

జ: అరుణాచలంవారు తీయబోయేది సాంఘికచిత్రం. మిగతారెండింటికి ఒకరే.

వి.పి. రామిరెడ్డి, గనుపాడు.

ప్ర: 'నర్తనశాల'లో కౌరవసేనసుచూచి ఉత్తరకుమారుడు రథమునుదిగి చెట్టు దిరిగి పరుగెత్తినట్లు 'లాంగ్‌షాట్'లో చూపారు. నిజంగా రేలంగి పరుగెత్తగలిగాడా?

జ: అవన్నీ వ్యాపారరహస్యాలు. రేలంగి పరుగెత్తగలడో లేదో మీకు తెలియదూ!

"ఆంధ్రనాడు"

త్వరలో 'ఆంధ్రనాడు' మాసపత్రిక సాంస్కృతిక, సాంఘిక, మహిళ, పిల్లల ఎరిగినవి - జరిగినవి, కర్మచక్రప్రవర్తనము శీర్షికలతో ప్రచురణ ప్రారంభమగును. రచయితలు రచనలు పంపండి.

సాలుచందా రూ 4-0-0 లు.

అరంబాకం ఎల్లయ్య.

ఎడిటర్: 'ఆంధ్రనాడు'

రేణిగుంట, చిత్తూరుజిల్లా (ఆం. ప్ర.)

ప్రకటన

★ ★ ★ ★

నెల్లూరుజిల్లా, కోవూరు తా॥ పడ్వేరు గ్రామ కాపురస్తురాలు లేటు కోటంరెడ్డి శంకరరెడ్డి భార్య క్రిష్ణవేణమ్మ అయిన నేను సదరు తా॥ పడమటిపాళెం గ్రామ కాపురస్తులు కోటంరెడ్డి శేషాద్రిరెడ్డి కొమారుడు వెంకటసుబ్బారెడ్డిగారి పేరటికి 6-12-61 తేదిన జనరల్ పవరు ఆఫ్ అటార్ని వ్రాసియిచ్చి 7-12-61 తేదిన బుచ్చిరెడ్డిపాళెం రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు చేయబడియున్నది. సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నిని రద్దుచేస్తూ నేను 2-1-1964 తేదిన రద్దు పత్రము వ్రాసి 3-1-64 తేదిన రిజిష్టరు చేసియున్నాను. కాన యికమీదట సదరు కోటంరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారికి నా తరఫున వ్యవహరించుటకు ఏలాటి హక్కుగాని, అధికారంగాని లేదు. అట్లు వ్యవహరించిన చెల్లనేరదు. నా వ్యవహారము లన్నియు నేను స్వయముగా చూచుకొనుచున్నాను.

కోటంరెడ్డి క్రిష్ణవేణమ్మ,
పడ్వేరుగ్రామం.

రేడియో జబ్బులు బాగుచేస్తాను

మీరు రేడియోను యెత్తుకొని నా వద్దకురానక్కరలేదు. మీ అడ్రసు, మీ రేడియో రిపేరుచేయించు తేది తెలుపుతూ ఒక కార్డువ్రాయండి. ఆతేదిన నేనువచ్చి మీ రేడియో రిపేరుచేసి యిచ్చివస్తాను. తేదిని మరువకండి.

—పెరుగుపల్లి సీతారామయ్య.
వైష్ణాఫెస్ యెదురుగా,
అచారివీధి - నెల్లూరు.



పసిరికలు - కామెర్లు

భయపడవసిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు.

సంచిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

నెర్వొటాల్
నరముల బలహీనత -
- రక్తపుపోటుకు
బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, రక్తాని దేహదారుఢ్య మొసగును. నిస్త్రాణ, నివృత్తిన, మలబద్ధకము, కాళ్లతీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మెరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీనికి మించిన ఔషధము మరొకటి లేదు.
8 ఔ॥ సీసా 6-75 న. పై.
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ
బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

Kanigiri O.S. No 17 of 1951.
E. P. No. 22 of 1963.

గుర్రం వెంకటసుబ్బయ్య —వాది.
మాదినేని శేషయ్య (మైనరు అయినందున) గార్డియన్ తల్లి 3-వ ప్రతివాది బుచ్చమ్మ ... —ప్రతివాదులు.

ప్రతివాదుల తా॥ యిందుక్రింద వివరించిన స్థిరాస్తిని 10-2-64 తేదిన పై కోర్టు వారియెదుట యాలము వేయబడును.

షెడ్యూలు:- కందుకూరు తా॥ బ్రాహ్మణపల్లె గ్రామములో లేటు మాదినేని కొండయ్య తా॥ ప్రతివాదుల స్వాధీనములోని నెం. 121 రు పట్టా దాఖలా సర్వే నెం. 150/1 రు. యె 4.46 ట్లకు హద్దులు:- [తూ] బోంపల్లి పెద పెంచలయ్య భూమి [ద] తోంట [ప] సోంపల్లి దేవయ్యభూమి [ఉ] మాదినేని అదెయ్యభూమి. యీలోని మెట్టభూమి యె 4.46 సెంట్లు

—క్రయం రూ. 800/- లు.
—పసని సుభాకరరావు,
వాదితర్ఫు ప్లీడరు - కందుకూరు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

O.S. 33 of 63. E.P. 286 of 63.

మాలం చిన్నయెల్లసుబ్బారెడ్డి - పాకీజా - నంద్యాల. } —వాది.
మైనేని పూర్ణచంద్రరావు - పాకీజా - రైతు నగరం - నంద్యాల —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదిపైన పై డిక్రీని వాదిఅమలుజరిపి ప్రతివాదిని వారంటుపైన పట్టుకొని జేయింపమని కోరగా ప్రతివాదికి నోటీసు పుత్తర్వుకాబడినది. అందుపైన ప్రతివాది నోటీసు తీసుకోనక తప్పించుకొనుచున్నందున పైకోర్టువారు తిరిగి S.S. by Tom Tom and పత్రికలో 14-2-1964 తేదికి వాయిదా నిర్ణయించినారుగాన, ఆ తేదిన వున్నయెడల సదరు తేది పగలు 10 గంటకు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయునని తెల్పడమైనది.

—విద్వాన్ డి. సుబ్బరాయుడు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

మలినరేఖ

కథ
*
శ్రీ గిద్దలూరు
గోపాలరావు

అలాగే...అలాగేవుండు. కదలకు. నువ్వు కదిలితే ఆ అపురూప భంగిమలోని అందం చెదరిపోతుంది. నీ శరీరపు వంపులలోని వయ్యారం జారిపోతుంది.

రజని, నగ్నరూపంలో, శరీరాన్ని విల్లులావంచి అత్యంత ఆకర్షణీయమైన భంగిమలో, శయనించివుంది. ఆమెకు కొంతదూరాన మధు కూర్చొనివున్నాడు. అప్పుడప్పుడు అతని చూపులు నగ్నశరీరపు వంపులలోని సొంపులను చూస్తూవున్నాయి. అతనిచేతిలోని కుంచె చలాకీగా కదులుతూ, రకరకాల రంగులుమార్చుకుంటూ ఆ నగ్నశరీరాన్ని చిత్రిస్తూవుంది.

మధు ఆ వ్యక్తికి రెండురోజులనుంచి రజని నగ్నరూపాన్ని 'మాడల్'గా వుంచుకొని చిత్రం గీస్తున్నాడు. చాలావరకు పూర్తయింది. మధు మంచి చిత్రకారుడు. బాల్యంనుంచి తదేకదీక్షతో చిత్రలేఖనం అభ్యసించాడు. అతని చిత్రాలు అంతర్జాతీయఖ్యాతిని పొందాలని అతని ఆశ, అందుకే ఆ తపన్న.

మధు, ఎంతోమంది అందమైన యువతుల నగ్నరూపాలను 'మాడల్సు' గా వుంచుకొని, చిత్రించాడు. కాని ఏనగ్నరూపాన్ని చూచికూడా అతను చలించలేదు. కళాత్మకంగానే వాటిని చూచేవాడు. కళాదృష్టితోనే ఆ సుందర సృష్టికి ప్రతిరూపకల్పన చేసేవాడు. తమ నగ్న శరీరసౌందర్యంతో ఆ కళాకారుని ఆకర్షించి అతని ప్రేమానురాగాలను పొందాలని, ఎంతోమంది అందమైన స్త్రీలు 'మాడల్సు'గా వుండేందుకు ఆ కళామందిరంలోకి వచ్చేవారు. తమ నగ్న సౌందర్యాన్ని ప్రదర్శించేవారు. కాని అతను ఆ కాంతల శరీరసౌందర్యాన్ని కళాత్మకంగానే చూచేవాడు. అతని ఆలోచనల్లో కళారూపంతప్ప యితర ఏ ఆకారమూ కనిపించేదికాదు. ఆ సుందర శరీరపమాధిలో పడి మైకం పొందాలనే ఆలోచనే అతనికి కలిగేదికాదు. ఆ కళాకారుని వాంఛించిన యువతుల ఆశలు, ప్రేమలో తీసంకాలేక జీవనస్వప్నంలో గానమై ఆ వస్రువులు అలాపించి మూగవోయేవి.

కుంచలు మారుతున్నాయి. రంగులు దిద్దుతున్నాయి...చిత్రం పూర్తయింది. ఏ చిత్రమూ కుదరనంతగొప్పగా కుదిరిందా చిత్రం. విజయగర్వంతో చిత్రం ఎదురుగా నిల్చునిచూస్తున్నాడు. చెక్కిళ్ళమీద మరింత మెరుగుదిద్దేందుకు కుంచెతో చేయిదాడాడు. రెండు సుందరమైన అధరాలు అస్పుతగిలాయి. ఆశ్చర్యంగా ఆ అధరాలవైపుచూచాడు. రోజారంగు ఆ రెండు అధరాలు ముద్దుకోసం ముడుచుకున్నట్లు తోచాయి. మనస్సు స్థిరపరచుకొని కుంచ మార్చి, శంఖంలాంటి కంఠంనుండి వక్షస్థలంమీదికిజారిన గీరలోనివెలుగును సరిదిద్దుతున్నాడు. మధుకలశాలలాంటి చనదోయి మంతనాలుచేశాయి. బాహుబంధనంలో బిగించమన్నట్లుతోచాయి. ఆ చిత్రాన్నంతా మరలా ఒక్కసారి పరికించి చూచాడు. చీకటివెలుగులు దాగుడుమూతలాడుకునే తలవెంట్రుకలగుంపులు, విచ్చుకున్న కనురెప్పల మత్తుపిలుపులు, ఆ సుందరశరీరంలోని వంపులు, పైనవాలి పెనవేసి తనను లీనం చేసుకున్నట్లు తోచాయి. ఆ క్షణంలో అతని ఊహాసామ్రాజ్యంలో ఆ చిత్రం మహారాణి అయింది. అతనిభావాలు ఆ సౌందర్యాన్నుండి ఒలంకూర్చుకొని, మాధుర్యలఘుండి మాధుర్యాన్నిపొంది శృంగారరసంలోకి మెల్లిగా జారిపోయాయి. శృంగారంలో ఆ నిముషంలోనే అతను జన్మించాడు, జీవించాడు, మహాతపస్వి విశ్వామిత్రుడు క్షణికీవన్యాడు మధుకు.

మెల్లిగా రజనీదగ్గరకు నడచాడు. మంచంమీదవాలివున్న ఆ తెల్లని సున్నని నగ్నశరీరాన్ని పరికించిచూచాడు. రజని అతనివైపుచూచింది. అతనిచూపుల్లో యిది వరకులా చల్లదనంలేక చురుకుగా కనుపించాయి. కళాత్మకంగా కాక, కామపూర్ణంగాతోచాయి. రజని మెల్లిగాలేచింది. వయ్యారంగా వళ్ళువిరిచింది. విదిలించిన పుష్పవృక్షంనుంచి వికసించిన వేల పుష్పాలు ముగ్ధంగా నవ్వుకుంటూ తనపై రాలినట్లుగాతోచిందతనికి. ఆ వళ్ళువిరుపులో సౌందర్యరేఖ ఆమె శరీరమంతా సుళ్లుతిరిగింది. అతనిలో పుట్టిన్నమైన శృంగారరసానికి ఆమెసౌందర్యం పరిపూర్ణతకూర్చింది.

'రజనీ!'-అన్నాడు.

రజని పలకలేదు. క్రీగంట అతన్ని చూచింది, చీర సింగారించుకుంటూ.

'నువ్వు చీర చుట్టుకుంటూ వుంటే, చంద్రబింబాన్ని మేఘాలు చుట్టుకొని అందాన్ని దాచేస్తున్నట్లువ్నాయి....ఆహా! సున్నని మృదుత్వంతో కూడుకున్న గుండ్రని నీ భుజాలు, రొమ్ములభారానికి ఉయ్యాలలూగుతున్న ఆ సన్నని నడుము, దానికి ఆధారంగా ఎత్తైన బరువైన పిరుదులు...రజనీ! అలాగేవుండనీ. ఆచీర దూరంగా పారెయ్యి! తన్మయత్వంలో అన్నాడు మధు.

అతని మాటలకు తనలో తానే నవ్వుకుంటూ చీరా, రవిక ధరించింది రజని.

'చిత్రం పూర్తయింది గా, నేను 'మాడల్'గా వున్నందుకు డబ్బివ్వండి. నేను వెళ్ళాలి'-అన్నది.

'వెళ్తావా!'-

'వెళ్ళాలి.'-

'వద్దు నువ్వు యిక్కడే వుండిపో. నిన్ను నేను ప్రేమిస్తున్నాను.' - ఆత్రుతగా అన్నాడు మధు.

'మీ ప్రేమను ఎంతోమంది స్త్రీలు ఆశించారు. కాని పొందలేకపోయ్యారు. అయాచితంగా నేను పొందగలిగాను. గర్విస్తున్నాను. కాని స్త్రీ ప్రేమలోబడి మీ కళాజీవితాన్ని చింపరచకండి.'-అన్నది.

'లేదు. నువ్వు నాజీవన భాగస్వామివైతే ఆ ఉత్సాహంతో చిత్రకళారంగంలో దిగ్విజయం సాధిస్తాను. అసలు నీ సౌందర్యంలోనే కళవుట్టివుంది'-అన్నాడు.

'కావొచ్చు. కాని, యీ సౌందర్యాన్ని సృష్టించిన దైవానికి దూరదృష్టిలేదు. నన్ను భ్రష్టను చేశాడు. ...యీ నాడు యీ సౌందర్యం పచ్చిగడ్డి రెల్లుపై మెరిసే మంచుబిందువు లాంటి విషబిందువు. యిది అందమైన పుష్పమే. అనుభవించేందుకు పనికిరాదు. మారాన్నుంచి చూచి ఆనందించేందుకే పనికివస్తుంది.'- అన్నది.

'ఎందువల్ల'-అన్నాడు అమాయకంగా.

'అడిగారు కాబట్టి చెప్తున్నాను. పరిస్థితుల ప్రభావం వల్ల, యీ సుందర సౌధంలోకి స్వేచ్ఛగా ప్రవేశించి అలసట తీర్చుకునేందుకు రంగులతివాసీ పరచాను. ఆ తివాసీమీద ఎందరోనడచి యీ సుందర సౌధంలో ప్రవేశించి సౌందర్య బంధనాలను చిందుగా తరగించారు. యీ సుందర పుద్యానవనంలో ఎన్నో పశువులు కొమ్ములతోపొడిచి, డెక్కలతో కలగ్రాక్కి చిందరవందర చేశాయి....నాది కళ్ళంక జీవితం. నా శరీరం ఒక మలినరేఖ. నేడో రేపో కుళ్ళి రాలిపోయేస్థితిలో వుంది. పశువుల నడచిన బాటలో మానవులు నడవటం నాకిష్టంలేదు'-అన్నది.

నిముషం క్రితమే నూతనంగా తనలో ప్రవేశించిన శృంగారం స్వప్నంలో స్వప్నంగా తోచింది మధుకు. ఆమె సౌందర్యరాశిని పొందాలనుకున్న అతని ఆశ, బాధగామారి ప్రేమను బలికోరింది.

'మలినరేఖను మరుగుపరచి మినమినా మెరసిపోతున్న యీ సౌందర్యాన్నిగురించి మీరు తప్పించి, మీకళాశక్తిని చంపుకోకండి. మీ కళా తపస్సును సఫలంచేసుకోకండి' అని చెప్పి రజని వెళ్ళిపోయింది.

అతనిలో అలసిపోయిన ఆశ నిట్టార్చింది. ఓడిపోయిన భావం వెంటనే ఓదార్చింది.

రజని సుందరనగ్నశరీరపు చిత్రం, ఆ కళామందిరంలోనే వుండిపోయింది. ఎంతోమంది శ్రీమంతులు వేనవేలు ఆ చిత్రాన్ని కొనేందుకు ముందుకొచ్చారు. కాని మధు దాన్ని అమ్మలేదు. తనదిగానే వుంచుకున్నాడు. ఎంతోమంది సలహోయిచ్చారు, ఆ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకళాపోటీలకు పంపితే తప్పక ప్రథమబహుమతి వస్తుందని. కాని, తనజీవితంతో పోటీపడి నిలచి, గెలచిన ఆ సుందరరూపాన్ని ఏ పోటీకి పంపకూడదనుకున్నాడు.

వారం...వారం
(3వ పేజీ తరువాయి)

దానిని అమలుజరపవలసిన మహోసుభావులందర్నీ పేర్కొనేనరికి, చింతగా మా వినోదంగానూవుంటుంది.

ఈ వంకరను సవరించుకోవడం కాంగ్రెస్‌మహాసంస్థలోని జవాబ్దారీగల పెద్దలందరికర్తవ్యం. పెద్దలసంజ్ఞ లభ్యమైతే పిన్నలు ఎందుకైనా సిద్ధంగానేవున్నారు.

కలకత్తాలో మనప్రభుత్వం అవలంబించినవిధానం నిర్దుష్టమైనది. హే రామ్! అని జపించి గాంధీ తనువును చాలించిన చెందుకు- ఇందుకేగదా! గాంధీని చంపుకున్నా, గాంధీబోధను చంపుకోలేదని ప్రపంచానికి మనం రుజువుచేసుకున్నాం. సాంఘికవిషయాలలో ప్రతీకారం పనికిరాదు. అందులో ముఖ్యంగా రెండుదేశాలకు మధ్య సంఘవిద్వేషం ఒకసమస్యగా పరిణమించినపుడు అసలే పనికిరాదు.

లేకుంటే సైతానుచేతిలోపడి మనకు శాశ్వతంగా కల్లోలంతప్పదు. పాక్ ప్రభువుల దుష్టనీతితో మనకిక పొత్తుకుదరదు. కాని, మన దేశీయులను, ఇరుగు-పొరుగును మనం చంపుకుని, దోపిడీచేస్తే, అదంతా ఆ దుష్టుల విశ్వప్రచారానికి మరింత వినియోగమయ్యేదేగాని, మనకేమీ లాభంలేదు.

మనదేశంలోని అల్పసంఖ్యాకులను, నిత్యం మనలో కలిసిమెలిసివుండేజనాన్ని మనం ఏమైనాచర్రే బాధించరాదు. సంపూర్ణంగా వారికి రక్షణనియ్యవలసినబాధ్యత మనమీదవున్నది.

మనప్రభుత్వం ఈ బాధ్యతను నిర్వహించడంలో త్రికరణశుద్ధిగా కృషిచేయడము చరిత్రాత్మకమైన సంఘటన. ఇందులో సందేహంలేదు.

తూర్పుపాకిస్తానులో దుర్మార్గులు జనాన్ని రెచ్చగొట్టి అల్పసంఖ్యాకులను తరిమివేయించినారు, చిక్కినవారిని చంపించినారు, ఆస్తులను దోపిడీచేయించినారు. కాశ్మీర్‌లో పవిత్రకేశం పోయినందుకు అందరూ దుఃఖించి, వెతికి కనిపెట్టినారు. మన గూఢచారులే దానిని తిరిగి తెగల్లినారు. ఐనప్పటికీ, పాక్‌ప్రచారంలో, పవిత్రకేశం కాశ్మీర్‌లో మాయమైన వైనాన్ని విపరీతవ్యాఖ్యానయుక్తంగా వికటీకరించి, ప్రజలను ఎగద్రోలినారు. దాని పరిణామమే ఖుల్నామండలంలో జరిగిందంతా. అందుకు ప్రతీకారంగా కలకత్తాలో విజృంభించారు.

దెబ్బకుదెబ్బ సర్వసామాన్యమైనధర్మం. కాని, ఒకపెద్ద సామూహికవ్యవహారంలో అది మహాపకారంగా పరిణమిస్తుంది. హింసను హింసతో తాత్కాలికంగా జయించవచ్చును. కాని, సమస్య తెగదు. హింసను అహింసతో జయించడమే ఉత్కృష్టమైనమార్గం. శాశ్వత పరిష్కారమార్గం.

అంతర్జాతీయరంగంలో ఈ సూత్రప్రకారం నడక అతిస్వల్పంగా ఆరంభమైనది. ఇంకాచాలాదూరం పోవలసియున్నది.

కాని, ఒకదేశంలో తన అల్పసంఖ్యాకులను రక్షించడం ఆ ప్రభుత్వ స్వధర్మం. కాని, ఢిల్లీ ప్రజానాయకుడు ముస్తాక్ అహ్మద్ అన్నట్లు, పాక్‌ప్రభుత్వం తన అల్పసంఖ్యాకులను రక్షించలేకపోయిందన్న అవమానాన్ని భరించకతప్పదు. అవమానమేకాక అందులో అపరాధం యిమిడివున్నది.

మనప్రభుత్వం అట్టి అవమానంపాలుగాలేదు. స్వధర్మాన్ని సాహసోపేతంగా నెరవేర్చింది.

నెహ్రూ, మన ప్రభుత్వాధినేత, ప్రజలప్రియతమనాయకుడు, లేచితిరిగేస్థితిలో లేనప్పటికీ, సామ్యశీ గృహమంత్రిపదవిలో లేనప్పటికీ, ఆ జరుపురిభారాన్నీ తనమీద వేసుకుని, నూత్నగృహమంత్రి నందా అద్భుతంగా సమయస్ఫూర్తిని వినియోగించి, మన దేశగౌరవాన్ని కాపాడినాడు. ఆయనకు చేదోడువాదోడుగానిల్చి, ఊతనిచ్చిన కృష్ణమాచారిపాత్రకూడా ప్రశంసనీయమైనదని చెప్పవలెను.

నెహ్రూ సారథ్యం స్వయంగా లేకుండానే, ఒకపెద్ద కాంగ్రెస్‌మహాసభ నడిచిపోవడమేగాక, ఒకపెద్ద ప్రళయాన్ని జయప్రదంగా ఎదుర్కోవడమైనది. మన శిరోభూషణమునకు యింతకంటె ఆనందదాయకమైనవిషయమేముండగలదు. సంతోషం సగంబలం అన్నారు. ఈ సంతోషాన్ని ఆధారంగాసైకొని నెహ్రూ మరింత పటుత్వాన్ని పునఃసంపాదించుకుని యథాప్రకారం మానవసేవలో తన్మయుడౌగాక!

నియోగించిన భుజిపట్టి పోగొట్టుకోవడము ప్లానింగ్‌కమిషన్‌సంస్థకు నష్టం. దేశంలోని రవాణావిధానాలను పరిశీలించే సంఘానికి శానవ్యముదైవుండగా, ప్రపంచ ద్రవ్యనిధితోటాలుకుసంఘానికి వొస్తిరవాణా విషయమై పరిశీలనాధికారాన్నియివ్వడం నియోగీకిపచ్చలేదు. దీనిమీద అయనకూ, ప్రధానమంత్రికీ కొంత శేతావళ నడిచింది. చివరకు నియోగి తప్పుకున్నాడు.

పెద్దలకు కొన్ని పట్టుదలలు కలిగినపుడు, ఇటువంటి చిక్కులుతప్పవు. దేశంలోవున్న సమర్థులసంఖ్య అత్యధికంగాలేనపుడు, సాధ్యమైనంతవరకు ఇట్టి చిక్కులురాకుండాచూచుకోవడం మంచిది.

స్వర్గీయ రేబాల సరస్వతమ్మ

అందమైన రామునర్ధాంగి లక్ష్మివై
సీత రామపోశి శీలమెనగ
నలుబదేండ్లనాడు నిలుగాలుబెట్టియు
నేడు వేగిరివు చిరి గృహము.

వాసిగాంచినట్టి పట్టాభిరాముని
పనిడిగర్భమందు బలవమంది
కన్నతల్లివు కడగొట్టుపుత్రివై
చిన్నయమ్మ పేర వెలుగుచుంటి.

అట్టి నీవు నేడు నవగినిపిడియు
స్వర్గలోకమందు వాసముంటి
పెద్దదానవైతి వృద్ధజనులకును
విధికృతంపుయొక్క వింతయిదియు.

—తిక్కవరపు శ్యామలాదేవి

గూడూరులో ఆదివారపు తపాలు బట్వాడా

ప్రవేశపెట్టాలని డివిజనల్ పోస్టల్ సలహాసంఘ తీర్మానము

డివిజనల్ సలహాసంఘ ప్రథమ సమావేశం 10 తేది నెల్లూరులో పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ వి. వెంకటరత్నం గారి అధ్యక్షతన జరిగింది. ఆర్గురు శాసన సభ్యులు, ఇద్దరు శాసనమండలి సభ్యులు, ఆరుగురు వివిధసంస్థల ప్రతినిధులు హాజరైనారు. శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ తపాలా బట్వాడాలోని లోపాలను సవరించుటకు, పోస్టాఫీసు భవనాలకు స్థల సేకరణకు సహకరించవలసిందిగా సభ్యులను కోరారు. గూడూరు-తడ మధ్య బస్ తపాలా సౌకర్యం కల్గించినందుకు కలెక్టరుగారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఎక్స్‌ప్రెస్ డెలివరీ, లెటర్‌బాక్సులు ఆదివారపు బట్వాడాను గూడూరులో ప్రవేశపెట్టాలని; నెల్లూరు – కడపమధ్య ఎక్స్‌ప్రెస్ తపాలాసౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని; నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేట, కావలి, గూడూరులలో పట్టణాభివృద్ధి, జనాభా పెరుగుదలకు అనుగుణంగా డెలివరీఉద్యోగులను పెంచాలని; ఆర్. ఎం. ఎస్. లో ఆఖరు క్లియరెన్సు మునుపటివలె రాత్రి 8 గంటలకు వుండాలని తీర్మానాలు గావించబడినవి.

*** పల్లెలు ***

(5 వ పేజీ తరువాయి)

పెంచవలసిందనే విజ్ఞప్తులు వచ్చినవని, వీటిని పరిశీలించి తగుచర్య తీసుకోగలమని చెప్పారు.

సర్కిల్ కార్యదర్శి శ్రీ కె. ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి పోస్టుమ్యాన్ మద్రాసులో 300, బొంబయిలో 500 వుత్తరాలు బట్వాడా చేస్తున్నాడని, రోజుకు 14 గంటలుగూడా పనిచేయవలసివస్తున్న ఆంధ్రపోస్టుమ్యానుకుగూడా ఏదైనా పరిమితి ఏర్పరచాలనికోరారు. ప్రమోషన్లలో శాతం పెంచాలని; వస్తువుల ధరలనుబట్టి డి. ఏ. ను పెంచాలనిగూడా విజ్ఞప్తి చేసారు.

ఇండ్ల నివేశనాల విషయంలో, సులభం కాకపోయినా, తాను కృషిచేయగలనని శ్రీ సంజీవరెడ్డి వాగ్దానం చేసారు.

ఈ సంఘం కావలిశాఖకు శ్రీ ఆవం సంజీవరెడ్డిని అధ్యక్షులుగ; శ్రీ ఎం. మాధవరావు, శ్రీ బి. కృష్ణయ్య, శ్రీ ఎం. రాజగోపాల్ ఉపాధ్యక్షులుగా; శ్రీ ఎస్. గోవిందరాజులు కార్యదర్శిగా; శ్రీ వయ్యద్ జాఫర్ సహాయ కార్యదర్శిగా; శ్రీ బి. యానాదయ్య కోశాధికారిగా; శ్రీ మొహిద్దీన్‌ఖాన్ ఉపకోశాధికారిగా; శ్రీ గులాం ఖాదర్, శ్రీ షేక్ మహమ్మద్ అర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్నుకొనబడినారు.

. . .

కావలి హిందీప్రేమీమండలికి శ్రీ కాసుల రామస్వామిరావు అధ్యక్షులుగ; శ్రీ తేనరి సుందరరామశర్మ ఉపాధ్యక్షులుగ; శ్రీ నేరెళ్ళ వెంకటరమణయ్య కార్యదర్శిగ; శ్రీ పచ్చిపులుసు వెంకటేశ్వర్లు, శ్రీ ఎస్. రత్నం సంయుక్తకార్యదర్శులుగ; శ్రీమన్నేపల్లి కృష్ణమూర్తి కోశాధికారిగా; కె. మంగయ్య, డబ్ల్యు. ఇందిరమ్మ, ఎస్. మాలకొండయ్య, ఎ. వి. సుబ్రహ్మణ్యం, బి. దశరథరామయ్య, ఇ. విశ్వనాథం కార్యవర్గ సభ్యులుగ ఎన్నుకొనబడినారు.

—మా. వి.

ఉలవపాడు ఉత్సవాలు

వైజ్ఞానిక సాంస్కృతిక సమితి పంచమ వార్షికోత్సవ సందర్భంలో ఆటలపోటీలు జరిగాయి. గుడ్లూరు సమితిలోని అనేక గ్రామాలవారు ఈ పోటీలలోపాల్గొన్నారు. చెడుగుడులో లింగసముద్రం, బాడ్‌మింటన్ (ఏ) లో సింగరాయకొండ, బాడ్‌మింటన్ డబుల్సులో కరేడు, వాలీబాల్‌లో ఉలవపాడు గెలుపొందాయి.

ఈ సందర్భంలో శ్రీ ఎం. డి. ఇస్మాయిల్‌సాహెబ్ అధ్యక్షతన 12 తేది జరిగిన సభలో కార్యదర్శి శ్రీ బావనపల్లి లక్ష్మీనరసింహంశెట్టి కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు బి. నారాయణయ్య, ఎస్. కె. కాలేషా, బావనపల్లి వెంకటసుబ్బయ్య, అరేటి కోటయ్య, ప్రభృతులు వుపన్యసించారు. శ్రీ దగ్గుమాటి కృష్ణారెడ్డి బహుమతిప్రదానం గావించారు. శ్రీ పి. జె. జోసెఫ్ విచిత్రవేషధారణ సదస్యులకు విశేష వినోదాన్నికూర్చింది. శ్రీ వై. యానాదయ్య ఈ కార్యక్రమానికి సహాయపడినవారికి, ముఖ్యంగా శ్రీ వేమరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారికి, ధన్యవాదములు చెప్పారు. —ఒ. వి.

కోవూరు మరణం

కోవూరు సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ శీలం బాలయ్యగారి భార్య శ్రీమతి శేషమ్మ 1 తేది చనిపోయింది. ఆమెకు నలుగురు పిల్లలు.

పత్నీ వియోగాన్నిపొందిన శ్రీ బాలయ్యకు మా సానుభూతి. —ఒ. వి.

స్వరవాడ కృతజ్ఞత

మా గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంపాదించుటలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మాదాల తిమ్మయ్యచేసిన కృషి ప్రశంసనీయమైనది. వారికి మా కృతజ్ఞత. ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అందరూ యథాశక్తి సహాయపడాలని విజ్ఞప్తిచేస్తున్నాను. —గ్రామస్తుడు

కాకొల్లువారిపల్లె విరాళం

మహిళా సంఘానికి తన విచక్షణనిధి నుండి రూ 250 లు విరాళమిచ్చి సహాయపడినందుకు మా ధన్యవాదములు.

—అధ్యక్షి

సింగరాయకొండ వేళలు

మద్రాసు-ఢిల్లీ జనతా రైళ్ళు 1 తేది నుండి సింగరాయకొండలో ఆగుతున్నవి. కాని 160 మైళ్ళు ప్రయాణం చేయువారు రోజుకు అర్గురు లేనట్లయితే, ఏప్రెల్‌నుండి జనతాను ఆపుట మానివేయబడుతుందని తెలియుచున్నది. కావున కందుకూరు డివిజన్‌లోని దూరపు ప్రయాణీకులు సింగరాయకొండనుండే ప్రయాణం చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉత్తరంపోయే జనత సా. 7-15 కు; దక్షిణంపోయే జనతా ఉ. 8-30 కి సింగరాయకొండకు రాకపోకల వేళలని ప్రజలు గమనించగోరెదను. —ఏ. వి. నాయుడు.

సూళ్ళూరుపేట తనిఖీ

16 తేది సాయంకాలం ఇచ్చటకు విచ్చేసిన కలెక్టరు శ్రీ రాజగోపాల్; 17 తేది ఉదయం సరిగా 8 గంటలకు గూడూరు డిప్యూటీ కలెక్టరు, సూళ్ళూరుపేట తాసిల్దారుతో కలిసి మార్కెటింగు సొసైటీవారి బాలడిపోవద్దకురాగా డిపో తెరవబడలేదు గాని, పిల్లలుపెద్దలు కార్డులతో బారులుతీరి వుండినారు. బోర్డుమాత్రం డిపో ఉ. 7 గంటలకే తెరువబడునని వున్నది. కలెక్టరుగారు వచ్చిన కొంతసేపటికి ఒక కుర్రవాడువచ్చి డిపో తీశాడు; కాని బియ్యం స్టాకులేవు. కాని ఆ కుర్రవాడు బియ్యం మాటలు అచ్చటే చెప్పిందాడు. కలెక్టరు గారు త్రాసును తనిఖీచేసారు. ఒక కిలోకు గ్రీ దిబ్బ తేడావున్నట్లు బయటపడింది. తాసిల్దారుగారు అప్పటికప్పుడు రాయి ఒకటి తెచ్చి తూకాన్ని సరిచేశారు. తదనంతరం కలెక్టరుగారు ఎ. వి. రమణయ్యగారి డిపోవద్దకురాగా బియ్యపు బస్తాలు, త్రాసుమాత్రం వరండాలో ప్రత్యక్షమైనవి. కలెక్టరుగారు 10 నిమిషాలు వేచివుండి తర్వాత వెళ్లిపోయారు. కలెక్టరుగారు తర్వాత మన్నారుపోలూరు దేవాలయాన్నిచూచి, అచ్చటనుండి తిరుపతికి పోయిరి.

మార్కెటింగుసొసైటీ తూకంతేడాలలో ఇన్నిరోజులు మిగిలిన బియ్యాన్ని పేదల అన్నదానానికి వినియోగించడం బాగుంటుంది. —యాగంటి రామలింగం

నాయూరు పీడ్కోలు

గ్రామసేవకుడుగా గ్రామాభివృద్ధికై అనన్య కృషిసల్పిన శ్రీ పి. రామమూర్తి బదిలీ సందర్భంలో, పంచాయితీ అధ్యక్షుడు శ్రీ గుడె పెంచలయ్య నాయుడు అధ్యక్షతన పీడ్కోలుసన్మానం జరిగింది. శ్రీయుతులు బల్లేపాటి వెంకటయ్య, అబ్బూరి సుందరరామయ్య, సి. ఇబ్రహీంగారలు రామమూర్తి సేవలను కొనియాడుతూ మాట్లాడారు. శ్రీ మాలే పిచ్చిరెడ్డి వందన సమర్పణం గావించారు.

—కె. మస్తానయ్య

నందనవనం గ్రంథాలయం

శ్రీ వెంకటేశ్వర గ్రంథాలయ దశమ వార్షికోత్సవ సందర్భంలో విజ్ఞాన, వినోద, క్రీడా పోటీలు నిర్వహించబడినవి. 16 తేది పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొనూరు సింగయ్య అధ్యక్షతన జరిగిన సభలో బహుమతుల పంపకం జరిగింది.

గ్రంథాలయానికి శ్రీ వరేటి వెంకటసుబ్బయ్యచౌదరి అధ్యక్షుడుగా; శ్రీ కొమ్మలపాటి సుబ్బరావు ఉపాధ్యక్షుడుగ; శ్రీ స్వర్ణ రమణయ్య కార్యదర్శిగ; శ్రీ కొనూరు వెంకటసుబ్బయ్య సంయుక్త కార్యదర్శిగ; శ్రీ బండి రామస్వామిచౌదరి ట్రెజరరుగా ఎన్నుకొండినారు. —సెక్రెటరీ

రేబాల క్రీడోత్సవాలు

యువకమండలి ఆధ్వర్యంలో 14, 15 తేదులలో చెడుగుడు, బ్యాడ్‌మింటన్ పోటీలు నిర్వహింపబడినవి. 15 తేది డాక్టరు ఏ. సీతారామరావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవసభలో డాక్టరు జె. శేషారెడ్డి, బి. డి. ఓ. శ్రీమాన్ సింగుగారలు వుపన్యసించారు.

బ్యాడ్‌మింటన్‌లో రెడ్డిస్టార్స్ (బుచ్చి); చెడుగుడులో యువజనసంఘం (బుచ్చి) విజేతలుగా బహుమతులు స్వీకరించినవి.

—గ్రామసేవకుడు

వాసిలి ఎన్నిక

11 తేది జరిగిన వాసిలి కేంద్రోపాధ్యాయ సంఘ సమావేశంలో సంఘ కార్యదర్శి ఎన్నికకు సంబంధించి బయట ఒత్తిడులకు లొంగకుండ అనుభవజ్ఞుడు, ఉపాధ్యాయ సంఘ నిర్మాతయైన శ్రీ సి. వి. రంగయ్యనే ఎన్నుకొని తమబాధ్యతను, స్వేచ్ఛను ప్రకటించుకున్న ఉపాధ్యాయులు ప్రశంసార్హులు. టీచర్లు వ్యక్తిత్వాన్ని అమ్ముకొనేవారు కాదని మిత్రులు గమనింతురుగాక! —ఒక పరిశీలకుడు.

వేగుంటపాడు సమ్మె

పరిసరాలలో మనిషికి రోజుకు కనీస కూలి రెండు రూపాయలుండాలని వ్యవసాయకూలీలు 11, 12 తేదులలో సమ్మె చేసినట్లు; కొందరు రైతులు ప్రక్కగ్రామాల నుండి తక్కువకూలికి కూలీలను తెచ్చుకొనుటకు ప్రయత్నించి విఫలులైనారని; 2 రూపాయలు కూలి, ఒకపూట అన్నం షరతుతో రైతులు కూలీలను పిల్చుకొని 13 తేది నుండి కోతలు జరుపుకుంటున్నారని కామ్రేడు జి. రామచంద్రయ్యగారు వ్రాస్తున్నారు.

కమ్యూనిస్టుల ప్రవేశం లేకుండానే వ్యవసాయకూలీలు కొన్నిచోట్ల రెండు రూపాయలకంటే ఎక్కువ కూలీ పొందగలుగుతున్నారు అలాంటప్పుడు ఈ పెద్ద మనుషుల ప్రవేశం ఎందుకు? రైతులు వివేకంతో మెలగడం ఇప్పుడు ఎంతైనా అవసరం.

పాలమాను సామరస్యం

పాలమాను మైకాగని యజమానులు–కార్మికులమధ్య వుత్పన్నమైన ఏడు వివాదాలు, కస్బీయేషన్ ఆఫీసరు శ్రీ శంకరప్పగారి కృషితో సామరస్యంగా పరిష్కారమైనవి. ఇటీవల లక్ష్మీనరసింహ మైకామైనులోగూడా భారతీయ మైకా మజ్దూర్ సంఘంవారి సంప్రదింపులతో రెండు వివాదాలు శాంతియుతంగా పరిష్కారమైనవి.

కార్మిక సంఘాలు, కార్మికోద్యోగులు సంఘర్షణలకు కాకుండా సామరస్య కృషికి దోహదమీయడం అభినందనీయం.

మడపల్లె కార్యక్రమాలు

చేజర్ల సమితిలోని మడపల్లెకు సంక్రాంతిరోజు విచ్చేసిన కలెక్టరు శ్రీ రాజగోపాల్‌కు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారికి గ్రామస్తులు మంగళ వాద్యాలతో ఘనమైన స్వాగతమిచ్చారు. కలెక్టరుగారు చేజర్ల – తూర్పు కంభంపాడు రోడ్డుపనికి ప్రారంభోత్సవం జరిపారు. మడపల్లె స్కూలు భవనానికి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేసారు. తర్వాత జరిగినసభలో ఇరువురూ వుపన్యసించారు. బి. డి. ఓ. శ్రీ టి. వి. కామేశ్వరరావు సమితి కార్యకలాపాలను సమీక్షించారు. చేజర్ల, పొదలకూరు సమితి అధ్యక్షులుగూడా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. —ఒ. వి.

కాళహస్తి

(5 వ పేజీ తరువాయి)

దమ్ముచేసికోర్టుగా చేయవలెను. (7) టౌన్‌హాల్‌దిపాల్ఠానే విద్యుచ్ఛక్తి దీపాలు వేయవలెను.

. . .

కాళహస్తిలో నిర్మింపదలచిన జయరామరావు స్మారకభవనమునకు విరాళాలు కొంతవరకుసేకరించబడి ఇప్పుడు స్తంభించిపోయినది. కమిటీ మందకొడిగా పనిచేయుచున్నది. ఆరంభశూరత్వం కాకుండా, ప్రారంభించిన కార్యాన్ని చురుగ్గా కొనసాగించి పూర్తిచేయవలసిందిగా కమిటీని కోరుచున్నాము.

. . .

ఇటీవల జరిగిన పట్టణపు పంచాయితీ సమితి సమావేశంలో బడ్జెటును ఆమోదించారు. 1964–65 సంవత్సరం మూలధనం, సాధారణ రాబడి మొత్తం రూ12,46,151. ఖర్చుపద్దుల క్రింద ముఖ్యమైనవి– ఛిన్నభిన్నపరుల మరమ్మత్తుకు రు 1,00,000; ప్రాథమిక విద్యకు రు 2,90,630; రవాణా సౌకర్యాలకు రు 58,636; తక్కాపీటులాలకై 42,000; మధ్యాహ్నభోజనం, పాల సరఫరాకై రు 900; ఇంకా అనేక ఖర్చులకుపోను సంవత్సరం ఆఖరు మిగులు రు 2,45,071 చూపించారు.

కోర్టు ప్రకటన : సవరణ

3-1-64 తేది జమీన్‌రైతు పత్రిక 11వ పేజీలోని కావలి సబ్‌కోర్టు వారి E P. 60/57, N O S. 40/37 ప్రకటనలో షెడ్యూలునందు 7 to 18 అయిటములు 'పొరంబోకు' అని ప్రకటించబడినది. అది పొరపాటు. 'పొరంబోకు'కు బదులుగా 'పశువులబీడు' అని చదువుకోవలెను. —మేనేజరు జ. రై.

కాళహస్తి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

E. P. No. 131 of 1963. O. S. No. 50 of 1962.

పుణ్య మునిరెడ్డి ... —వాది - డిక్రీహోల్డరు.

గుంటక్రిందపల్లి వెంకటరెడ్డి ... —ప్రతివాది - జడ్జిమెంటు డెట్టరు.

ప్రతివాదికి బాధ్యపడిన క్రింది షెడ్యూలు దాఖలా భూములను పై కోర్టు ఆవరణములో 3-2-64 తేదిన యాలము వేయబడును.

ఈ ఆస్తిమీద యెటువంటి పరాధీనములు లేవు.

షెడ్యూలు:- చిత్తూరుజిల్లా, కాళహస్తి తాలూకా, గుంటక్రిందపల్లి గ్రామం పట్టా నెం. 196 రు ప్రతివాది భూముల వివరం:-

సర్వే నెంబరు	సంఖ శిస్తు	హద్దులు	విస్తీర్ణం
(1) 79/7	సంఖ	[తూ] తూరికాల్వ [ద] మ. మునిరెడ్డినేల [ప] వ. చినమునిరెడ్డినేల [ఉ] మ. పెదమునిరెడ్డి నేల.	1—77
(2) 72/1	సంఖ	[తూ] మ. రోశిరెడ్డి [ద] మ. మునిరెడ్డి, నారాయణరెడ్డి నేల [ప] బా. వెంకటరెడ్డి [ఉ] మ. పెదమునిరెడ్డినేల.	0—44
(3) 72/6	సంఖ	[తూ] మ. రోశిరెడ్డినేల [ద] వ. మునిరెడ్డినేల [ప] మ. రోశిరెడ్డినేల [ఉ] డిటో.	0—18
(4) 29/16	సంఖ	[తూ] బా. పిరాస్వామిరెడ్డినేల [ద] వెట్టిమాన్యం [ప] వ. బత్తిరెడ్డి నారాయణరెడ్డి నేలలు [ఉ] వంకకాల్వ.	0—09
(5) 29/28	సంఖ	[తూ] మె. పెదవెంగయ్యనేల [ద] గుం. చినమునిరెడ్డి నేల [ప] బా. పిరాస్వామిరెడ్డి నేల [ఉ] వంకకాల్వ.	0—07
		—మొత్తం:-	య 2—55

కోర్టువారి మతింపు:- (1) రూ. 3540-00 లు (2) రూ. 880-00 లు. (3) రూ. 320-00 లు (4) రూ. 180-00 లు. (5) రూ. 140-00 లు.

—పాగాల భద్రారెడ్డి,
వాది అడ్వకేటు, కాళహస్తి.

ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖ

(2 పేజీ తరువాత)

రెవిన్యూ శాఖాశాఖలలో సమానవరిస్తే సమితిసిబ్బందికి రెవిన్యూ అధికారులకు మధ్య జరిగే కార్యక్రమ క్రోడీకరణ సహకారమూ సాధ్యం అవుతుంది. వి. డి. ఓ. లాసిస్టెన్సమధ్య రైతాంగ ప్రయోజనా లకు సంబంధించిన వివిధ కార్యకలాపా లనుగురించి పరస్పరం తమలో సంప్ర దించుకొని పనులు నిర్వహించడానికి అవ కాశాలు అధికం అవుతాయి. ఉన్నతాధి కారుల సంఖ్యను తగ్గించడంవల్ల లాభించే వ్యయకర్తవ్యాన్ని విలేజ్ లెవల్ వర్కర్ల సంఖ్యను అధికంచేయడానికి ఉపయో గించడం ప్రయోజనకరం కాగలదు. సమి తుల పునర్నిర్మాణానికి ఇది ప్రధాన దృక్పథం కావాలి.

ఇక పోతే, సమితుల ఆధిపత్యాంతం విస్తరింపజేసే ప్రతిపాదనకు సమితులకు అధ్యక్షులుగా ఎన్నికైనవారి ఆమోదం సాధారణంగాలభించగలదు. ఎందుకంటే, వారు విస్తృతరంగంలో వ్యవహరించే వీలుంటుంది. వారి పరపతి వినియోగ ప్రదేశం మునుపటికన్న అధికంగా వుంటుంది. కాబట్టి యీవిస్తృతావకాశాలను సమితుల అధ్యక్షులు విశాల ప్రజాప్రయోజ నాలకు అనుగుణంగా వినియోగించుకొనే టట్లయితే యీ మార్పులు తప్పకుండా సమర్థనీయాలవుతాయి. ఐతే ప్రాబల్య కాంక్షకలవారు, సమితుల సంఖ్య తగ్గడ మంటే వారికెన్నికయ్యే అధ్యక్షుల సంఖ్య తగ్గడమేకాబట్టి ఆ సూచనకు కొంత విము ఖులుగావున్నా వుండవచ్చు. ఈ మార్పు వల్ల కలిగే విశాల ప్రయోజనాలదృష్ట్యా యీ విముఖతను లక్ష్యపెట్టనక్కరలేదు.

కాంగ్రెస్‌కమిటీ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం క్రిందటి వారంలో సమావేశమయినప్పుడు సమితులసంఖ్య తగ్గించాలన్న ప్రతిపాదన ఆమోదించబడింది. ఈ వర్గతులమీదనే అధికారసంఘంకూడా పునర్నిర్మాణాన్ని సిఫారసు చేస్తుందని భావించవచ్చు. విలేజ్ లెవల్ వర్కర్లు, విస్తరణ అధికారులక్ళవి సామర్థ్యాన్ని, అభివృద్ధి పరచడం ఎలా, వారికి అప్పగించదగిన అధిక బాధ్యతలు ఎట్టివి-అనే అంశాల్ని అధికారులసంఘం లోగ్రత్తగా పరిశీలించాల్సి వుంటుంది. రైతాంగం అధునాతన వ్యవసాయపద్ధతు లను అవగాహనచేసుకొని అనుసరించ డానికి అనువైన విజ్ఞానాన్ని అందజేయ డానికి వారికి పరపతి సౌకర్యాలు, ఇతర ప్రయోజనాలు సమకూర్చిపెట్టడానికి విస్త రణ కార్యక్రమం అత్యంత ప్రధానమని యీనాడు గుర్తించబడింది. కాబట్టి సమితి లోని ఈ విభాగపు సిబ్బంది సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి పరచవచ్చు.

విలేజ్‌లెవల్ వర్కర్లకు కూడా తమ వుద్యోగ ప్రయోజనాలను, పరిస్థితులను అభివృద్ధి చేసుకొనే అవకాశాలు కూడా కల్పించాలి. ఒకసారి వి. ఎల్. డబ్ల్యుగా నియమింపబడిన వ్యక్తి ఎల్లకాలమూ వి. ఎల్. డబ్ల్యు గానే వుండిపోవాల్సివస్తే వారిలో కొన్నాళ్లకు సామర్థ్యమూ చెల్ల కుంటుంది; ఉత్సాహమూ చచ్చిపోతుంది. మరి వారు పైపదవులకు వెళ్లే అవకాశాలేమి ఉన్నాయి? విలేజ్‌వర్కర్లుగా ఒకటోఫిక అర్హ తలు, విద్యాతలవారిని నియమించితే వారిని లోయర్ డివిజన్ గుమస్తాలుగా, విస్తరణాధి కారులుగా కొన్నేళ్లసర్వీసు అనుభవం తర్వాత ప్రమోట్ చేయవచ్చు.

అధ్యక్షుల ఎన్నిక

సమితి అధ్యక్షుల్ని, సమితి ప్రాంతం లోని పంచాయితీ సభ్యులందరూ నేరుగా ఎన్నుకోవాలని ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో సూచించబడింది. గ్రామ పంచాయితుల, సమితుల అధ్యక్షుల ఎన్నిక ఒకేరోజున ఒకేసారిగా జరగాలనికూడా సూచవచేశారు. ఈ సూచనవల్ల సమితి అధ్యక్షపదవికి ప్రతిఓటరూ నిలువగలిగే విశాల ప్రాతిపదిక ఏర్పడుతుంది. కాబట్టి సిద్ధాంతరీత్యా యీ సూచన చాలా ముఖ్య మైనది. సమితి అధ్యక్ష ఎన్నికకు పాల్పడే అవినీతివిధానాలకు అవకాశాలు చాలా వరకూ తగ్గిపోతాయికూడా. కాని యీ సూచన అమల్లోకి రావాలంటే పంచాయితీ రాజ్ చట్టం సవరించబడాలి. క్రిందటేడు జిల్లా పరిషత్తుల-పంచాయితీ సమితుల చట్టం సవరించబడినప్పుడు నిజానికి ఇటు వంటి సూచన వచ్చినప్పటికీ పంచాయత్ రాజ్ మంత్రి వ్యతిరేకించారు. కాని ఇప్పు డిక ఆయన తప్పించుకోలేరు.

(కాపీరైట్ :- ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్స్)

నెల్లూరు మునిసిపాలిటీ

(4-వ పేజీ తరువాత)

పంచాయితీ మెంబరుదాకా విద్యార్థులలో క్రమశిక్షణ కొత్తగా లేకుండా ఉత్త అల్లరి మూకగా తయారైనారని పువన్యసిస్తారు గాని, క్రమశిక్షణ ఎలా అలవడుతుందో ఒక్కరూ చెప్పరు. బాలిబాలత పారుకైన పిల్లలను కేవలం మాటలలోనే కాకుండా చేతలలో చక్కదిద్దుటకు ప్రయత్నించిన నాడే వారి మాటలకు విలువ వుంటుంది.

ఇందుకొరకు గవర్నమెంటువారు కనీసం పట్టణములోనైనా చిన్నపిల్లలకు అనగా 4, 5, 6 సంవత్సరముల వయసు గలవారికి నర్సరీస్కూలు విరివిగా ఏర్పాటు చేసిన బాగుండును. అది ఇంతలో సాధ్యం గానియెడల, మున్సిపాలిటీలోకాని, గ్రాంటు స్కూల్సులోగాని, నర్సరీట్రయినిఙ్ టీచ ర్లను యేర్పాటుచేయుటకు పర్మిషను ఇచ్చిన యెడల, క్రమశిక్షణగల వుత్తమ విద్యార్థులు తయారుగాగలరు. పసితన ములో పునాదులువడ్డ యీ క్రమశిక్షణ భవిష్యత్తులో వారి జీవితానికే అమూల్య మైన వరము కాగలుగుతుంది. నేడు నిర్బంధ విద్యావిధానములలో వున్నను, కొంతమంది తలితండ్రులు తమ బిడ్డలను 3,4 తరగతులు స్కూలులో చదువుకొను నప్పుడే ప్రయివేటు టీచర్ల సహాయంతో వస్తుఫారంలో పరీక్షకు కూర్చొనపెట్టి, దొడ్డిదారిన చేర్పడం జరుగుతున్నది. ఈ విధంగా చేర్చినందున ప్రాథ మిక పాఠశాలల్లో 4, 5, తరగతుల పిల్లల సంఖ్య తగ్గుటయేగాక అటువంటి విద్యా ర్థుల విద్యాస్థాయి తగ్గి, వుపాధ్యాయుడు చెప్పినదర్థముచేసుకోలేక, చదువంటేనే భయం, విరక్తిగలిగి, అటువృత్తికి, యీ విద్యకు రెంటికిచెడి జీవితమే వ్యర్థం చేయడమౌతుంది. కాబట్టి గవర్నమెంటు వారు 5వ క్లాసు ప్యాసైనట్లు స్కూలు సర్టిఫికేటులేనిదే 6వ క్లాసులోగాని, వస్తు ఫారంలోగాని చేర్చుకోరాదను వుత్తరువు చేసినప్పుడే అసలు లక్ష్యము నెరవేరును.

1962 నవంబరులో కొత్తగా మూడవ క్లాసులో ఇంగ్లీషు ప్రవేశ పెట్టినారు. దానికి కావలసిన సిలబసుకూడా గవర్నమెంటు వారే వ్రాయించి పంపారు. హఠాత్తుగా పెట్టినందువల్ల అన్నిస్కూల్సు వెంటవెంటనే ప్రారంభించలేకపోయినవి. 1964 సంవ త్సరం వచ్చినా 4వ క్లాసుకు సిలబసు పంపించలేదు. యేంచేయాలనేది తోచక 3వ క్లాసు సిలబసునే నాలుగవ క్లాసుకు గూడా చెపుతూవున్నారు.

మన నెల్లూరుమున్సిపాల్టీలో 43 ప్రాథ మికపాఠశాలలు, 14 గ్రాంటు స్కూళ్లు వున్నవి. మున్సిపాలిటీ పాఠశాలలకన్నా ప్రయివేటుపాఠశాలల నిర్వహణ సంతృప్తి కరంగానున్నట్లు, టీచర్లు, విద్యార్థులు క్రమంగా హాజరౌతారని, బోధనాపద్ధతి వుత్తమంగానున్నదని సాధారణంగా వ్రాయడం జరుగుతున్నది.

గ్రాంటుపాఠశాలల్లో డిప్యూటీ ఇన్స్పె క్టరుగారు ఆకస్మిక తనిఖీలు విరివిగా వుండడం ఈఅభివృద్ధికికారణంగావచ్చును; ఆ తనిఖీలలో యే సెక్షనులోనైనా పిల్లలు తక్కువగానున్నయెడల, ఆ స్కూల్లోనున్న ఆఖరు జూనియరు టీచరుకు వుద్యోగం వూడిపోయే అపాయముంది. కాని ఇతర పాఠశాలలలో యీ బాధ్యత, యీ బాధ కూడాలేదు. ఒకవేళ పిల్లలు సరిగా బడికి రానియెడల, ఆ టీచర్లే పిల్లల యిళ్లకు పోయి, తల్లి దండ్రులకు నచ్చచెప్పి, పిల్ల లకు విద్యాసక్తి గలిగించి, బడికి పిలుచు కొనిపచ్చు బాధ్యత వుంటుంది. ముఖ్యంగా పేదలవాడల్లో (Slum areas) ప్రైవేటు స్కూళ్లే చాలా వుపకరించును. దినకూలి మీద జీవించే అడవి ప్రజలు ఊహతెలిసిన పెద్దబిడ్డలను యింటిదగ్గరనున్న పసిబిడ్డ లకు తోడుగావుంచిపోవుదురు. ప్రయివేటు స్కూలుటీచరువెళ్ళి వారికి గవర్నమెంటు శాసనము, వారి బిడ్డల భవిష్యత్తును చెప్పి ఒప్పించి వారి బిడ్డలను బడికి పంపుటకు ఆసక్తి కలిగించడం జరుగుతుంది.

ఇప్పుడున్న నెల్లూరు మున్సిపల్ కమీ షనరుగారు ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను శ్రద్ధగా గమనించి మునిసిపల్ స్కూళ్లలోని లోటుపాట్లను చక్కదిద్దుటకు, ప్రతివార ములో మూడురోజులు స్కూలు సూపర్వ యిజరునుకొని ఆకస్మిక తనిఖీ చేస్తు న్నారు. ఈ కారణంగా పరిస్థితి కొంత చక్కబడినది." ఫీజు ప్రారంభవిద్యపైన అమితశ్రద్ధ చూపిస్తూ, మున్సిపాలిటీ స్కూళ్ళకు సొంతభవనాలుండడం అత్యా వసరమన్న నిర్ణయానికివచ్చి, అప్పటి కప్పుడే రెండుమూడు ప్రపోజల్సు పెట్టి, కౌన్సిలు పర్మిషను పొందగలిగారు. అత్యా వసరములైన పనులెన్నో ఇంకా కొరత గానేవున్నవి. నెలనెలా హెడ్మాస్టర్ల మీటింగు యేర్పాటుచేసి, వారి కనీసపు అవసరాలను తెలుసుకుని వెంటనే తీర్చ గలిగినయెడల మున్సిపాల్టీ స్కూళ్ళన్ని కట్టుదిట్టంగా నడువగలవు.

ఇటీవల మున్సిపాలిటీ స్కూళ్ళలో పిల్లలను బడికి పిలుచుకొనివచ్చు నౌకర్లను 6 మందిని తీసివేశారు. అందువల్ల దాదాపు 5, 6 స్కూళ్ళలో చిమ్ముటకుసైతం ఎవ్వరు లేరు. గనుక పొత్తుగా శక్తిలేనివారిని నిలిపి, పనిచేయగలవారిని పనిలో నియ మించడం అవసరము.

1963 సంవత్సరమునుండి 18 మునిసి పల్ స్కూళ్ళలో అమెరికావారిచ్చే పాల పొడిద్వారా మధ్యాహ్నపుటార పథకము ప్రవేశ పెట్టినారు. అందుకుగాను జిల్లాపరి షత్తునుండి దాదాపు 100 కేసులు పాల పొడివచ్చింది. వారు దానిని వెంటనే పిల్లల కుపయోగపెట్టక నాలుగైదు మాసములు గోడౌనులోపెట్టి తర్వాత పొట్లాలుకట్టి పిల్లలకు పంచారు. అవి గాలితగిలితేనే గట్టిగట్టి పాలపొడి పొట్లాలు పిల్లలకు ఆహారంగా వుపయోగపడకుండా అధికా రుల అలసత్వంవల్ల ఎరువుగా మారింది.

తిరుగా అమెరికా కేర్‌సంస్థ అధికారులు షుమారు నూరుపెట్టెల పాలపొడి యిచ్చి నారు. దానిని వినియోగపెట్టుటకు అవ సరమైన పాత్రసామాను, చక్కెర వగై రాలకు తమ్ముకూడా కొన్ని లు కొంకనె చేసింది. అయినా యింతవరకు యే స్కూల్లోను పాలుపోసినట్లు తెలియుట లేదు. అది గడ్డకట్టి ఎరువుగాకముందే ప్రారంభించగలరని ఆశిస్తాము.

ఈవారం విశేషాలు

(2వ పేజీ తరువాత)

బాగోమాన్ని కప్పిపుచ్చుకోవాలని ఆయాట్ ఆరాటం. తమప్రచారంయెట్లున్నా, నిజా నిజాలు ఆయాదేశాలు తమ రాయబారుల ద్వారా తెలుసుకుంటవిగదా!

* * *

మైసూరుహైకోర్టు మాజీప్రధానన్యాయ మూర్తి శ్రీ నిట్టూరు శ్రీనివాసరావుని కేంద్ర అవినీతి దర్యాప్తుసంఘం అధ్యక్ష డుగా భారతప్రభుత్వం నియమించింది. వీరు నెలరోజులలోగానే దార్జితీసుకుంటారని శ్రీ నందా ప్రకటించారు. అన్ని మంత్రిత్వ శాఖలనుండి, ప్రభుత్వసంస్థలనుండివచ్చే లంచగొండితనపు ఆరోపణలు దర్యాప్తు చేసేఅధికారం వీరికివుంటుంది. రెండు సం వత్సరాలలోపలే లంచగొండితనాన్ని నిర్మూలిస్తానని, లేకుంటే రాజీనామా యిస్తానని ప్రకటించారు శ్రీ నందా. దానికి నాందీప్రస్తావనే ఈ నియామకం.

* * *

మహామేధావిఅయినా 'ప్రఖ్యాతసివిల్ వుద్యోగి'గానే వుండిపోయిన శ్రీ కొంతి రామమూర్తి 19 తేదిన హైదరాబాద్‌లో నిర్యాణంచెందారు. అనేకజిల్లాలలో కలె క్టరుగా, వ్యవసాయశాఖ సెక్రటరుగా, ఉమ్మడి మద్రాసురాష్ట్రం ప్రధాన కార్య దర్శిగా, బొంబాయిరాష్ట్ర తాత్కాలికగవ ర్నరుగా అనేకహోదాలలో వారు గొప్ప పరిపాలనాదక్షత సంపించుకున్నారు. తుంగ భద్ర, రామపాదసాగరప్రాజెక్టులకు రూప కల్పనచేసిన ప్రజ్ఞాశాలి. శ్రీ పుల్లారెడ్డిగారు పేర్కొన్నట్లు స్వాతంత్ర్యానంతరం రామ మూర్తిగారి ప్రజ్ఞాగరిమను మనప్రభుత్వం సరిగా వినియోగించుకోలేకపోవడం ఒక రకంగా బాధాకరమైనది.

* * *

మద్యపాననిషేధ విషయమై రాజకీయ నాయకుల వూకదంపుడు వుపన్యాసాలు ఇన్నాళ్లూవిన్నాం, వింటున్నాం. అయితే ఇటీవల మద్రాసు రాష్ట్రంలో ఒక పోలీసు ఉద్యోగి తెగించి ఒక ప్రకటన చేశారు, కరపత్రాలు పంచిపెట్టారు; మద్యంమిథ్య, నిషేధంమిథ్య' అని ఆయన నినాదం. మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధం పూర్తిగావిఫలమైనదని ఆరోపిస్తూ, విచ్చల విడిగా తాగే ధనవంతులజోలికి పోకుండా, పోలీసులు, స్వల్పమైన ప్రొహిబిషన్ నేరా లకు పేదవారిని జైళ్ళకు పంపుతున్నారని, పోలీసు సిబ్బందిలోనే మూడువంతులకు పైగా త్రాగుడుకు అలవాటు పడ్డారని— కోయంబత్తూరుజిల్లా అంతటా ఈ యన ఈ కరపత్రాలు పంచాడు. మంత్రులకు సైతం పంపాడు. ఆ ఉద్యోగిపేరు శ్రీ అర్జునన్.

ROOMS
AVAILABLE
FOR RENT AT
Y.M.C.A.
NELLORE.
Apply to:
Secretary.

నేషనల్ లాడ్జి

కాఫీ & భోజన హోటల్
ట్రంకురోడ్డు ఫోను : 3. నెల్లూరు

ఇంతవరకు నేషనల్‌లాడ్జి భోజనహోటలుగా వుంటూ మీ అందరి అభిమానమును పొందినది.

31-1-64 తేది నుండి

కాఫీసెక్షన్ ప్రారంభం కానున్నదని తెలుపుటకు సంతసిస్తున్నాము.

—ప్రొప్రయిటరు : కె. పి. నరసింహారెడ్డి

నూతన సంవత్సర అదృష్టవంతులు ఎవరో? చక్కని అవకాశము!

మొదటిప్రైజు రూ. 1,10,000/- లు మొ॥ కనీసము రూ. 22/- ల వరకు మొత్తము రూ. 3,21,002/- లలో — 1012 బహుమతులున్నవి.

'బారాబతిరాఫిల్' 7-వ డ్రా తేది 1-3-64 (పొడిగించబడినది)

అనివార్యకారణములవల్ల కార్యక్రమము మార్చబడినది

టిక్కెట్లు రూ. 1/-; 18 టిక్కెట్లు రూ. 12/-; 72 టిక్కెట్లు రూ. 40/-
ఫ్రీ రెయిడ్ టిక్కెట్లు ఫారములు పొందుటకు అనుమతించిన ఆఖరుతేది 14-2-64 తేది వరకు మా ద్వారా పొందవచ్చును.

రెండు మొదటి బహుమతులు ఒక్కొక్కటి రూ. 55,000/- మొ॥ కనీసము రూ. 10/- ల వరకు షుమారు 1000 బహుమతుల అవకాశములున్నవి.

'మన్సాన్ రాఫిల్' డ్రా తేది : 20-2-64
పొడిగించబడిన ముగింపు తేది 12-2-64.
టిక్కెట్లు రూ. 1/-; 18 టిక్కెట్లు రూ. 12/-; 72 టిక్కెట్లు రూ. 40/-

—— అధరైజ్డ - డిస్ట్రిబ్యూటర్సు ——

N. V. ఆచారి. "శ్రీనివాస్‌ట్రస్ట్"

ట్రంకురోడ్డు (టౌనుహాలు ఎదురు) నెల్లూరు (ఆం.ప్ర.)

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P)